విజయ్ రాజ్ కుమార్

పూరి

ది పవర్ హౌస్

PURI -THE POWER HOUSE

SHOUT
SHARE
IT

పూరి ద పవర్ హౌస్

విజయ్ రాజ్ కుమార్

ప్రచురణ :

ఝూన్సీ పబ్లికేషన్స్

గొల్లగూడ, నల్గొండ - 508001

PURI – THE POWER HOUSE

– VIJAY RAJKUMAR

Published in paper back in India in 2023 by
Jhansi publications LLP
The moral right of author has been asserted

No part of this publication may be reproduced stored in a retrieval system, or transmitted, in any form or by any means, without the prior permission in writing of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which is published and without a similar condition including this condition being imposed on the subsequent purchaser

ISBN – 978-93-5906-023-1

Cover page
MAYIN STUDIOS
7893389010

Editing
MAHAA

Published by :
Jhansi Publications LLP
Gollaguda,
Nalgonda - 508001

Printed at:
Anupama Printers,
Green view, 126 Shantinagar, Hyderabad - 28
Ph : 23391364, 23304194
Email: anupamaprinters1978@gmail.com

విషయ సూచిక

పరిచయం 5

అసలు మాట 7

బద్రి 9

ఇడియట్ 17

అమ్మ నాన్న ఓ తమిళమ్మాయి 25

శివమణి (9848022338) 31

పోకిరి 37

దేశముదురు 43

చిరుత 49

బుజ్జిగాడు మేడ్ ఇన్ చెన్నై 55

నేనింతే 61

ఏక్ నిరంజన్ 69

గోలీమార్ 75

నేను నా రాక్షసి 81

బుడ్డా హోగా తేరాబాప్ 85

బిజినెస్‌మాన్ 91

కెమెరా మాన్ గంగతో రాంబాబు 101

హార్ట్ ఎటాక్ 109

టెంపర్ 115

ఇస్మార్ట్ శంకర్ 123

పూరి-లైగర్-నీ యబ్బ 129

పూరి - లావణ్య ఓ ప్రేమ కథ 137

పూరి - అలీ అమ్మవారు 143

పూరి - ఛక్రి కృష్ణానగర్ 147

పూరి భాస్కరభట్ల పవిత్రబంధం 151

పూరి ద పాటగాడు 155

పూరి - పిచ్చి(పచ్చ) బొట్లు 159

పూరి - చిరంజీ"వి" చిత్రం 165

పూరి - RGV పండంటి కాపురం 171

పూరి - రమాప్రభ - ఐదో తారిఖు 177

పూరి - ప్రకాష్ రాజ్ - ఒకే గూటి పక్షులు 183

పూరి - పవిత్రాకాశం 187

పూరి - రవితేజ ముస్తఫా ముస్తఫా 191

WHO IS PURI? 197

పరిచయం

పుస్తక పఠనం పతనం అవుతున్న తరుణం లో పుడుతుంది ఝూన్సీ పబ్లిషర్స్. సామాజిక జంతువుని నిఖార్పైన మనిషిగా మలచడంలో పుస్తకం పాత్ర బలంగా ఉంటుంది అని నమ్మడమే ఝూన్సీ పబ్లిషర్స్ నాందికి కారణం. మమ్మల్ని ఎంతోకొంత తీర్చిదిద్దిన పుస్తకాన్ని తీర్చిదిద్దే అవకాశం రావడం బాధ్యతగా భావిస్తున్నాం. పుస్తకం ఒక మిత్రుడు. తర్వాత తరానికి ఎంతో మంది బలమైన మిత్రులను, ఉన్నతమైన మిత్రులను, జీవితసారాన్ని నింపుకున్న మిత్రులను, ఉద్వేగానికి గురి చేసే మిత్రులను, ఉత్సాహం నింపే మిత్రులను, కమ్మని కథలు చెప్పే మిత్రులను ఝూన్సీ పబ్లిషర్స్ ఇక ముందు మీకు అందిస్తుంది.

ఇప్పుడు ఆన్లైన్లో పుస్తకం చదవడం, వినడం ఎక్కువగా అలవాటు అవుతున్నా సరే చేతిలో పుస్తకం పట్టుకొని కాగితాన్ని తిప్పే భావోద్వేగానికి ఏది సాటి రాదు. అందువల్ల మా ప్రధమ ఉద్దేశ్యం పుస్తకం అచ్చేయడమే. కవర్ పేజీ అందంగా తీర్చిదిద్ది లోన చెత్త చేర్చే జిమ్మిక్కులు ఝూన్సీ పబ్లిషర్స్ చేయదు. మా ఈ మొదటి పుస్తకం అచ్చేయడానికి సినిమాల్లో చిన్నా, చితకా పనులు చేసి సంపాదించిందే మొదటి పెట్టుబడి.. అందుకే మొదటి పుస్తకం సినిమా మీదే.. ఈ రంగం గురించి ఏమీ తెలియకున్నా ముందు ముందు ఎన్నో సవాళ్ళు వస్తాయని తెలిసినా ఇక్కడివరకు వచ్చామంటే కారణం ' ధైర్యసాహసే పుస్తకం ' అని అనుకోవడమే ..

TRAIL -- ERROR - TRY ప్రస్తుతానికి ఝూన్సీ పబ్లిషర్స్ అవలంబిస్తున్న మార్గం. ఝూన్సీ పబ్లిషర్స్ నుంచి వచ్చే ఏ రంగానికి, ఏ శైలికి, ఏ అంశానికి చెందిన పుస్తకమైనా సరే పాఠకుడికి ఉత్సాహాన్ని, జ్ఞానాన్ని, ఆనందాన్ని, ఆత్మసంతృప్తిని కలిగిస్తుంది అని బలంగా నమ్ముతూ..

భరత్ మిత్ర
(సంపాదకులు)
(సినీ దర్శకులు)

అసలు మాట

తెలుగు సినీ ఇండస్ట్రీ మనకి కొన్ని వందల మంది దర్శకులను ఇచ్చింది. అప్పుడెప్పుడో వచ్చిన మాయాబజార్ కె.వి రెడ్డి గారి నుంచి మొన్న వచ్చిన సందీప్ రెడ్డి వంగ వరకు చాలా మంది ఇండస్ట్రీ మీద తమ మార్క్ చూపించారు. ఇండస్ట్రీలో ఎంతో మంది దర్శకులు ఉన్నా కూడా పూరి మార్క్ వేరు. తెలుగు హీరోకి పూరి ఇచ్చిన టచ్ వేరు. కొన్ని రాయాలన్నా పూరి నే. తీయాలన్నా పూరి నే. ఇండస్ట్రీ కి దొరికిన "ఐటమ్" కూడ పూరి నే!

పూరి అంటే నచ్చని సినిమా వాడు ఉండడేమో! నాక్కూడా కొంచెం చాలానే నచ్చుతాడు. తను రాసే ప్రతి సినిమాలో మెయిన్ లీడ్ కి ఒక నిర్దిష్టమైన ఫిలాసఫీ ఉంటుంది. అలా తను రాసిన కథల్లో, తీసిన సినిమాల్లో కొన్ని ఎంపిక చేసుకొని వాటి గురించి నా పాయింట్ అఫ్ వ్యూలో విశ్లేషించడమే ఈ పుస్తకం.

నా వరకు రచయితకీ, దర్శకుడికీ క్వాలిఫికేషన్ అవసరం లేదు. అందుకే మొదటిసారి ఈ పుస్తకం రాయడానికి పూనుకున్నాను. ఈ పుస్తకం మీకు Adrenaline Rush ని కలిగించక పోయినా పర్వాలేదు కానీ మీ Diabetic Rush ని మాత్రం నా మీద ప్రదర్శించవద్దని ప్రార్థన.

"ఏదో ఒక కాగితం,ఏదో ఒక పాతకలం చేత పట్టుకొని కూర్చో, ఏదన్నా కథ వచ్చిందా రాయి. రాలేదా కాగితం చించేసి రాజకీయ నాయకుడివయ్యే ప్రయత్నం చేసుకో. కథ వచ్చిందా కాపీలు తీసి పత్రికలకు పంపు. వాళ్లు అచ్చు వేయలేదా వాటినో కవర్లో పెట్టి ముందు తరాల వారి కోసం దాచేయి." అంటూ ఓ మహానుభావుడు చెప్పిన మాట నేను సీరియస్‌గా తీసుకున్నాను. అచ్చు వేయడానికి డబ్బులు ఉన్నాయి కాబట్టి పుస్తకం ప్రింట్ చేయించి జనం మీదకి వదులుతున్నాను.

బద్రి

రాంగోపాల్ వర్మ, కృష్ణవంశీల దగ్గర అసిస్టెంట్‌గా వర్క్ చేసిన తర్వాత దర్శకత్వ ప్రయత్నాలు మొదలు పెట్టాడు పూరి. చాలామంది హీరోలకి కథలు చెప్పడం స్టార్ట్ చేశాడు. అలా కథలు చెప్తూ సుమన్ దగ్గరికి వెళ్లి పాండు అనే ఒక కథ చెప్పాడు. సుమన్ కి కథ నచ్చింది. ఇక షూటింగ్ ఏ తరువాయి అనుకున్న తరుణంలో ఆ ప్రాజెక్ట్ ఆగిపోయింది. మళ్లీ పూరి ప్రయత్నాలు మొదలుపెట్టాడు. కొన్నాళ్ళకి ఇంకో ప్రాజెక్ట్ ఓకే అయింది. ఈసారి ఓకే అన్న హీరో సూపర్ స్టార్ కృష్ణ. థిల్లానా అనే ఒక కథ చెప్పడం అది ఆయనకి నచ్చడం ప్రాజెక్ట్ స్టార్ట్ అయిపోవడం వెంటవెంటనే జరిగిపోయాయి. ఓ రోజు షూటింగ్ కూడా జరిగింది.కానీ ఏం లాభం! ఆ సినిమా కూడా ఆగిపోయింది. వేరే వాళ్ళు అయితే నిరుత్సాహపడేవాళ్లేమో! డిసప్పాయింట్ అయ్యి వెనక్కి వెళ్ళిపోయే వాళ్లేమో. కానీ పూరి డిసప్పాయింట్ అవ్వలేదు. రీఛార్జ్ అయ్యాడు. మళ్లీ దర్శకుడు అవ్వడానికి ప్రయత్నాలు మొదలుపెట్టాడు.

ఆ టైంలో ఇండస్ట్రీ అంతా పవన్ కళ్యాణ్ హవా నడుస్తుంది యూత్ ఆయనంటే పడి చచ్చిపోతుండేవారు. పైగా ఆయన కొత్త దర్శకులకు ఛాన్స్ ఇస్తాడు అనే పేరు కూడా. ఎలాగైనా తనకి కథ చెప్పి ఒప్పించాలి అనుకున్నాడు పూరి. విశ్వ ప్రయత్నాలు చేశాడు కూడా. కానీ కళ్యాణ్‌ని రీచ్ అవ్వలేకపోయాడు. ఇక ఇలా అయితే కష్టం అనుకొని అంతకుముందే పరిచయం ఉన్న చోటా కె నాయుడు ద్వారా పవన్ కళ్యాణ్‌తో టచ్‌లోకి వెళ్ళాలి అనుకున్నాడు. ఆ టైంలో చోటా కె నాయుడు పవన్ కళ్యాణ్ క్లోజ్ గా ఉండేవారు.ఎంతగా అంటే రోజుకు కనీసం ఒక పది గంటలు కలిసి

ఉండేంతగా. చోటా తో పూరికి పరిచయం ఉండేది. అప్పట్లో బతకడానికి ఏదో ఒకటి చేయాలి కాబట్టి ఘోస్ట్ డైరెక్షన్లు , సీరియల్ డైరెక్షన్లు చేసేవాడు పూరి. అలా చోటా పూరికి ఒకసారి సీరియల్ డైరెక్షన్ ఆఫర్ చేసి చెక్ ఇవ్వగా ఆ అవకాశాన్ని సవినయంగా తోసిపుచ్చాడు పూరి.

అప్పటినుండి పూరీకి ఛోటాకి చిన్న డిస్టెన్స్ ఏర్పడింది. ఇప్పుడు చోటాకి కథ చెప్పి చోటా ద్వారా పవన్ కళ్యాణ్‌కి టచ్ లోకి వెళ్ళాలి అనేది పూరి ప్లాన్. ఓ రోజు ఉదయాన్నే వెళ్లి చోటా కి నెరేషన్ ఇచ్చాడు. ఉదయం పూట అవ్వడంతో ఛోటా ఆవలించడం వల్ల ఆ కథ చోటా కి నచ్చలేదేమో అని పూరి ఫీలయ్యి చోటా తమ్ముడు దగ్గరికి వెళ్లి " మీ అన్నయ్యకి నేను చెప్పిన కథ నచ్చలేదేమో నేను కథ చెప్తుండగా ఆవలించాడు. నాకు ఇంకొక్క ఛాన్స్ ఇవ్వమంటావా నేను ఈసారి మంచి కథ చెప్తాను" అని అన్నాడు పూరి. అది తెలుసుకున్న చోటా పూరిని పిలిపించుకొని ఇంకో కథ విన్నాడు. ఆ కథ విపరీతంగా నచ్చేసింది చోటా కె నాయుడు కి.

ఇక్కడ చిన్న గమ్మత్ ఏమిటంటే సీరియల్ ఆఫర్ తోసి పుచ్చడం వల్ల పూరి అంటే తన వైఫ్ కి కోపం ఉందేమో అని చోటా అనుకున్నాడు కానీ పూరి నెరేషన్ కి వచ్చినప్పుడు తన వైఫ్ స్వయంగా కాఫీ పంపడంతో తన వైఫ్‌కి పూరి మీద కోపం లేదు అనే క్లారిటీ ఛోటా కి వచ్చింది.అందుకే మొదటిసారి నెరేషన్ విన్నప్పుడు తన ఇంటి మెట్ల మీద కూర్చొని విన్న ఛోటాౌండోసారి కథ విన్నప్పుడు మాత్రం లోపలికి తీసుకెళ్లి కూర్చోబెట్టి మరీ విన్నాడు. ఏదైతేనేం ఛోటాకి కథ విపరీతంగా నచ్చడంతో అర్జెంటుగా కథ వినమని పవన్ కళ్యాణ్‌కి సిఫారసు చేశాడు. అప్పటికే పూరి గురించి కళ్యాణ్ పలుమార్లు విన్నాడు కూడా ఎందుకంటే పవన్ కళ్యాణ్ ని కలవడానికి పూరి శతవిధాలా ప్రయత్నించాడు.

అయితే పూరి పవన్ కళ్యాణ్ కి చెప్పాలనుకున్న కథ 'బద్రి' కానీ చోటా కె నాయుడుకి చెప్పింది మాత్రం "ఇట్లు శ్రావణి సుబ్రహ్మణ్యం". ఇక పవన్ కళ్యాణ్ దగ్గరికి వెళ్లి నేరేషన్ ఇచ్చిన తర్వాత కళ్యాణ్ "ఏదో సూసైడ్ బ్యాక్ డ్రాప్ లో కథ ఉందని చెప్పాడే ఛోటా" అని అడిగాడు. అప్పుడు పూరి "మీ దగ్గరికి రావడానికి అలా చెప్పాను సార్ మీకు చెబుదామనుకున్న కథ మాత్రం ఇదే. ఛోటా అభిరుచిని బట్టి అది ఆయనకి చెప్పాను ఆయన ఓకే అంటే నేను మీ దగ్గరికి రావచ్చు . అందుకే ఆయనకి ఆ కథ చెప్పాను క్షమించండి" అన్నాడు. పవన్ కళ్యాణ్ గట్టిగా నవ్వేసి ఊరుకొని, "సరే కథ నాకు చాలా బాగా నచ్చింది మనం చేద్దాం కానీ క్లైమాక్స్ మాత్రం చేంజ్ చేయాలి." అన్నాడు.

చేసేదేం లేక సరే అని వెనక్కి వచ్చేశాడు పూరి. పవన్ కళ్యాణ్‌ని డైరెక్ట్ చేసే గోల్డెన్ ఛాన్స్. ఈ చాన్స్ వదులుకోకూడదు. పోనీ క్లైమాక్స్ మారుద్దామా అంటే ఇదే బాగుంది అని మనస్సాక్షి చెబుతుంది. అయినా సరే ఏదో ట్రై చేద్దాం అనుకొని రకరకాల క్లైమాక్స్ రాసి ఏది నచ్చక చింపి అవతల పడేసాడు పూరి. కళ్యాణ్ ని కలిసే టైం అయింది. కళ్యాణ్ ని కలిసి మళ్లీ అదే పాత క్లైమాక్స్ ఇంకా డీటెయిల్ గా చెప్పడం మొదలుపెట్టాడు పూరి. అప్పుడు కళ్యాణ్ మధ్యలో కలగజేసుకొని "ఇది నువ్వు చెప్పిన పాత క్లైమాక్స్ ఏ కదా మళ్లీ ఇదే చెప్తున్నావేంటి?" అని అడిగాడు. అప్పుడు పూరి "నాకెందుకో ఈ క్లైమాక్స్ అయితేనే చాలా బాగుంటుంది అనిపించింది అందుకే దీంతోనే మిమ్మల్ని కన్విన్స్ చేద్దామని అనుకుంటున్నాను." అన్నాడు. పవన్ కళ్యాణ్ నవ్వేసి "నాక్కూడా ఈ క్లైమాక్స్ ఏ నచ్చింది కానీ నేను అలా అంటే నువ్వేం చేస్తావు ? నువ్వు ఎంతవరకు దీన్ని నమ్ముతున్నావని పరీక్షించడానికి అలా అన్నాను "అన్నాడు.

అలా బద్రి షూటింగ్ మొదలైంది. అనుకున్న టైం ప్రకారం షూటింగ్ ఫినిష్ చేసి సినిమాని రిలీజ్ చేశాడు పూరి. రిలీజ్ రోజే డివైడ్ టాక్. ఏమీ అర్థం కాలేదు పూరికి.

చోటా కె నాయుడుకి అబద్దపు కథ చెప్పి మరీ ఛాన్స్ సంపాదించి తీసిన సినిమా పోయిందన్న బాధలో సింగర్ అవ్వాలనుకుంటున్న తన ఫ్రెండ్ తో, గడ్డిలోఆలోచిస్తూ కూర్చున్నాడు పూరి. "సినిమాకి ఫస్ట్ రోజే ఫ్లాప్ టాక్. నెక్స్ట్ ఏం చేస్తావ్ మరి?" అని అడిగాడు ఫ్రెండ్. "ఏముంది ఇంకో కథ రాసుకోవడమే!" అని బదులిచ్చాడు పూరి.

పూరి ముఖంలో బాధ లేదు అని కాదు, ఉంది. కష్టపడి తీసిన సినిమా ఫ్లాప్ అయిందన్న బాధ ముఖంలో కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. కానీ బాధపడుతూ కూర్చునేవాడు పూరి ఎలా అవుతాడు. కష్టపడి తీసిన సినిమా రిలీజ్ రోజు ఫ్లాప్ టాక్ తెచ్చుకొని ఫస్ట్ షో పడే టైం కి నెక్స్ట్ ఏం రాయాలని ఆలోచిస్తూ కూర్చున్నాడు. పూరిలోని ఈ క్వాలిటీ తనని మెస్మరైజ్ చేసిందని ఆ సింగర్ ఒకానొక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు.

బద్రి సినిమా మొదటిరోజు షూట్ తర్వాత నిర్మాత త్రివిక్రమరావు పూరీని పిలిచి, భుజం తట్టి, నువ్వు ఈజీగా ముప్పై సినిమాలు తీస్తావయ్య అని అన్నారట. మొదటినుండీ పూరీకి స్పీడ్ ఎక్కువ. రిలీజ్ అయిన మొదటి రోజు టాక్ చూసి త్రివిక్రమరావు గారు కంగారుపడ్డాడో లేదో తెలీదుగానీ, క్రమేపీ సినిమా బ్లాక్ బస్టర్ అవడం చూసి పండగ చేసుకుని ఉంటాడు. అవును. డివైడ్ టాక్‌తో మొదలైన బద్రి మెల్లగా బ్లాక్‌బస్టర్ అయి కూర్చుంది.

ప్రేమ అపూర్వం,ప్రేమ అనంతం,ప్రేమ అద్భుతం. ఒకసారి నిజంగా ప్రేమ పుడితే చచ్చేవరకు పోదు. ఇలాంటి రెగ్యులర్ తెలుగు సినిమా ప్రేమ

సోదిని మొదటి సినిమాతోనే పటాపంచలు చేశాడు పూరి. అప్పటికే ప్రేమలో ఉన్న హీరోకి రెండోసారి ప్రేమ పుడుతుంది. ఇద్దరూ కావాలనిపిస్తుంది తెలుగు సినిమాలో హీరోతో, నాకు ఇద్దరూ కావాలి అని హానెస్ట్‌గా చెప్పించడం బహుశా అదే మొదటిసారేమో. అందుకేనేమో ఒకింత కన్ఫ్యూజన్, కొంచెం కొత్తదనం కలగలిసి మొదటి రోజే flop టాక్ తెచ్చుకుంది.

పదిమందిని మోసం చేస్తే ఎంతో కొంత బాగుపడతావు. నిన్ను నువ్వే మోసం చేసుకుంటే సంక నాకిపోతావు. పూరి ఒక సినిమాలో రాసుకున్న డైలాగ్ ఇది. నిజమే! పూరి తనని తాను మోసం చేసుకోలేదు. పని అవ్వడానికి అబద్ధపు కథ చెప్పాడు అంతే. అందుకేనేమో క్రమేపీ టాక్ బలపడి బద్రి బ్లాక్ బస్టర్ అయింది. పవన్ కళ్యాణ్ కి అప్పటికే యూత్లోఉన్న ఫాలోయింగ్,రమణ గోగుల సాంగ్స్, పూరి మార్క్ హీరోఇజం, ఇవన్నీ బద్రి సక్సెస్ కి దోహదపడ్డాయి. దెబ్బకి పూరి దశ తిరిగింది.

ఇక బద్రి కథ విషయానికొస్తే.... నా వరకు అదొక మోడ్రన్ ప్రేమాభిషేకం. నా కంపారిజన్ కొందరికి కోపం తెప్పించొచ్చుగాక ! కానీ నాకు అలా ఎందుకు అనిపించిందో మీకు ఇప్పుడు చెప్తాను. ప్రేమాభిషేకంలో క్యాన్సర్ ఉన్న ఏ.ఎన్.ఆర్, శ్రీదేవి జీవితం బాగుండాలని తనని తాను ఒక తాగుబోతుగా శ్రీదేవి ముందు ప్రొజెక్ట్ చేసుకొని జయసుధ సాయంతో శ్రీదేవి, మురళీమోహన్ ని పెళ్లి చేసుకునేలా చేస్తాడు. ఇక మన బద్రి విషయానికొస్తే తనకి పిల్లలు పుట్టరని తెలిసిన రేణు దేశాయ్, పవన్ కళ్యాణ్ కుటుంబ వారసత్వం కొనసాగాలని పందెం పేరుతో అమీషా పటేల్‌ని ట్రాక్ లోకి తీసుకొచ్చి వాళ్ళిద్దరూ ఒకటయ్యేలా చేస్తుంది! అక్కినేని నాగేశ్వరరావు గారి క్యారెక్టర్ని, లేడీ క్యారెక్టర్ గా చేసి ఈ కథని డిజైన్ చేసుకున్నాడేమో పూరి అని నాకు అనిపించింది.

బద్రి సినిమా గురించి మాట్లాడి ప్రకాష్ రాజ్ గురించి మాట్లాడకపోతే పాపమే అవుతుంది. నందా అనే క్యారెక్టర్ లో ప్రకాష్ రాజ్ చెల్లి కోసం అహర్నిశలు తాపత్రయపడే ఒక అన్నగా నటించిన తీరు అద్భుతం. బద్రి సినిమాలో విచిత్రం ఏంటంటే కథానాయకుడైన పవన్ కళ్యాణ్ పాత్రకి నెగిటివ్ ఇంటెన్షన్స్ ఉంటాయి. ఒక మగాడు ఇద్దరు ఆడవాళ్ళని కోరుకోవడం సొసైటీ పరంగా నెగెటివ్ కదా. ప్రతినాయకుడైన ప్రకాష్ రాజ్ క్యారెక్టర్ కి పాజిటివ్ టచ్ ఉంటుంది. చెల్లి మీద ప్రేమ తప్ప ఆ క్యారెక్టర్ కి ఇంకో ఉద్దేశం,పని ఉండదు. మామూలుగా పూరి ప్రతి సినిమాలో ఆడవాళ్ళని అది, ఇది అనే క్యారెక్టర్స్ ఉంటాయి. కానీ బద్రి సినిమాలో ప్రకాష్ రాజ్ తో మాత్రం చెల్లెలిని అలా అనిపించలేదుపూరి. అంటే పూరీ ఆ క్యారెక్టర్ ని ఎంత ప్రేమగా రాసుకున్నాడు అనేది ఇక్కడే అర్థమవుతుంది.

ఏదైతేనేం పూరి సూపర్ హిట్ కొట్టాడు. సింగర్ని చేస్తానని మాట ఇచ్చిన ఫ్రెండ్ ని తన రెండో సినిమాలో సింగర్ గా పరిచయం చేశాడు.అలా బద్రి తో తెలుగు సినీ చరిత్రలో పూరి శకం,కాదు కాదు "పూరి ఇజం" మొదలైంది.ఇండస్ట్రీలో తన ఇజాన్ని బ్లాక్ బస్టర్ విజయంతో మొదలుపెట్టాడు.

ఇడియట్

తేరగాదీక్ష

ఆగస్టు 22. తెలుగు చలనచిత్ర పరిశ్రమను శాసిస్తున్న మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు. ఆగస్టు 22 2002 షూటింగ్ లంచ్ బ్రేక్ లో భోజనం చేయడానికి ఇంటికి వెళ్తున్న రవితేజ కార్ ని జనాలు చుట్టుముట్టారు. రోడ్డు బ్లాక్ అయిపోయింది. చిరంజీవి పుట్టినరోజున రవితేజని చుట్టుముట్టడమేంటి అనుకుంటున్నారా? ఆ రోజే ఇడియట్ రిలీజ్ అయింది మరి.

మీరు స్టార్ అయిపోయారు అని మీకు ఎప్పుడైనా అనిపించిందా? అని రవితేజని ఓ ఇంటర్వ్యూలో అడగగా 'స్టార్ అయిపోయానని ఎప్పుడూ అనిపించలేదు కానీ, ఇడియట్ రిలీజ్ రోజు జనాలు తనని చుట్టుముట్టినపుడు అది చూసి తనకు భయంకరమైన హ్యాపీనెస్ వచ్చింది' అని తన లైఫ్ లో మోస్ట్ థ్రిల్లింగ్ మూమెంట్ అదే అని రవితేజ చెప్పుకొచ్చారు.

మన జీవితం మనం అనుకున్నట్టు సాగని పరిస్థితుల్లో అంతా మన మంచికే అని మనకు మనం సర్ది చెప్పుకుంటాం. జగపతిబాబు హీరోగా పూరి తీసిన రెండో సినిమా బాచి డిజాస్టర్ అయింది. కానీ కన్నడలో మాత్రం పూరి జగన్నాథ్ కు మంచి అటెన్షన్ తీసుకొచ్చింది. సుప్రసిద్ధ కన్నడ నటులు రాజ్ కుమార్ గారికి పూరి జగన్నాథ్‌కి మధ్య ఒక అనుబంధం ఏర్పడడానికి బాచి కారణమైంది. అంతా పూరి మంచికే!

తెలుగులో సూపర్ హిట్ అయిన తమ్ముడు సినిమాని కన్నడలో రాజ్ కుమార్ పెద్ద కొడుకు అయిన శివరాజ్ కుమార్ తో రీమేక్ చేశారు. మంచి హిట్! రాజ్ కుమార్ గారికి పూరి మీద ప్రేమ పెరిగిపోయి తన చిన్న కొడుకు అయిన అప్పు అలియాస్ పునీత్ రాజ్ కుమార్ ను పూరి

చేతుల్లో పెట్టాడు. అలా అప్పు చిత్రం మొదలైంది. రిజల్ట్ బ్లాక్ బస్టర్! ఇప్పుడు అర్జెంటుగా ఆ సినిమా తెలుగులో తీయాలి. పవన్ కళ్యాణ్,మహేష్ బాబు లాంటి వాళ్ళు ఇంట్రెస్ట్ చూపించలేదు. సో వాట్? పూరి దగ్గర ఒక వెపన్ ఉంది. ఆల్రెడీ ఆ వెపన్ తో హిట్టు కొట్టాడు. ఆడే రవితేజ. ఇంకేముంది వైష్ణో అకాడమీ అని బ్యానర్ స్థాపించి పూరి పని మొదలు పెట్టాడు.

తెలుగు సినీ చరిత్రలో చంటిగాడు ది మోస్ట్ యునీక్ క్యారక్టరైజేషన్. ప్రేమించిన అమ్మాయి అడిగితే మేడ మీద నుండి కాదు, మేడ మీద ఉన్న ట్యాంక్ మీద నుండి దూకే రకం. అలా దూకాక మధ్యలో ట్రావెలింగ్ లో డౌట్ వచ్చింది అంటూ పైకొచ్చి, ఆ డౌట్ అడిగే రకం. ఆ సీన్ కి ఆడియన్స్ పిచ్చెక్కి పోయారు. ఎందుకంటే అలాంటి క్యారక్టరైజేషన్ తెలుగు సినీ ప్రేక్షకులు అంతకుముందు ఎప్పుడూ చూడలేదు. సూసైడ్ అటెంప్ట్ చేసిన హీరోయిన్ దగ్గరికి వచ్చి ఓదార్చే హీరోనే చూశారు అప్పటివరకు. కానీ చంటిగాడు అలా కాదు. లాగిపెట్టి ఒక్కటి ఇస్తాడు. నువ్వు పోతే నేనేం అయిపోవాలి? అని అడుగుతాడు.

ఇడియట్ అనే టైటిల్ అనౌన్స్ చేయగానే ఒక తిట్టు టైటిల్ గా పెట్టడం ఏంటి అని అప్పట్లో చాలా దుమారం రేగింది. హీరోయిన్ ఇంటికి హీరో కత్తి తీసుకొని వెళ్లడం కూడా అప్పట్లో పెద్ద చర్చకు దారి తీసింది. కానీ ఇవేవీ ఇడియట్ సక్సెస్‌ని ఆపలేకపోయాయి. చక్రి అందించిన సాంగ్స్ యూత్ ని ఒక ఊపు ఊపాయి. 'చూపులతో గుచ్చి గుచ్చి' అనే పాట బిగ్గెస్ట్ హిట్స్ లో ఒకటి. ఇలా చెప్పుకుంటూ పోతే ఇడియట్ చేసిన రచ్చ అంతా కాదు. రెండు కోట్ల రెండు లక్షలతో తీసిన సినిమా 20 కోట్లు వసూలు చేసింది. రవితేజని స్టార్ని చేసింది. పూరీని స్టార్ డైరెక్టర్‌ను చేసింది. ఇడియట్ అనే సినిమాతో ఇండస్ట్రీలో ఇద్దరూ జెండా పాతేశారు.

ఇడియట్ సినిమాలో పూరి రైటింగ్ భలేగా ఉంటుంది. హీరో తన ఫ్రెండ్స్‌తో క్యారం బోర్డ్ ఆడుకునే సీన్లో ఫ్రెండ్స్ అందరూ ఇళ్లల్లో తమ పేరెంట్స్ తమని తిడుతున్నారని బాధపడుతూ ఉంటారు . అప్పుడు రవితేజ " తిడతారా అమ్మానాన్న అన్నాక తిడతారు. అంత రోషం ఉన్నోడివి తొందరగా ఇంటికి వెళ్ళిపోవచ్చు కదా నైట్ ఒంటి గంట వరకు వరకు ఇక్కడేం పని" అని అడుగుతాడు

ఇదే సినిమాలో పేరెంట్స్ పాయింట్ ఆఫ్ వ్యూ ఎలా ఉంటుందో కోటా శ్రీనివాసరావు గారి క్యారెక్టర్ ద్వారా పూరి మనకు చాలా చక్కగా చెబుతాడు. కన్నకొడుకు పోలీస్ స్టేషన్ కి వెళ్లి వస్తే ఒక మిడిల్ క్లాస్ తండ్రి ఎలా రియాక్ట్ అవుతాడో రియాల్టీకి దగ్గరగా పూరి కోట శ్రీనివాసరావు క్యారెక్టర్ డిజైన్ చేసిన విధానం చాలా బాగుంటుంది. "అణా సంపాదించాలంటే 60 మార్గాలు ఉన్నాయి కానీ గుణం సంపాదించాలంటే ఒకటే మార్గం. మంచి మార్గం."అని కోటా శ్రీనివాసరావు రవితేజకి క్లాస్ పీకే సీన్, అలా అన్న వెంటనే "మెక్కుదాం పదండి" అని కోట అరవడం ప్యూర్ పూరి మార్క్!

ఫ్రెండ్స్ పోలీసులకి దొరికిపోయే సీన్ పిచ్చ హీలేరియస్‌గా ఉంటుంది. పోలీస్‌స్టేషన్ సీన్లో శ్రీనివాసరెడ్డి కామెడీ టైమింగ్ అల్టిమేట్. ఎప్పైగా ఉన్న గిరిబాబు నాకు టీ చెప్పరా అంటే శ్రీనివాసరెడ్డి నాకు బూస్ట్ అని చెప్పే సీన్ చూస్తే ఇప్పటికీ నవ్వాగదు.

లవ్ ట్రాక్ విషయానికొస్తే చంటి అనే క్యారెక్టర్ సుచి అనే అమ్మాయిని చూడకుండానే ప్రేమిస్తాడు దానికి ఒకే ఒక కారణం ఆపదలో ఉన్న తనని ఆదుకొని తనకి రక్తం ఇవ్వడం. ఆ కారణాన్ని వాళ్ళ అమ్మ అడిగినప్పుడు వాళ్ళ అమ్మకి వివరిస్తాడు. "ఏమే రాజ్యలక్ష్మి! నువ్వు రోడ్డు మీద

వెళ్తున్నప్పుడు ఒకడు దెబ్బలతో కింద పడిపోయి ఉంటే వారిని కాపాడి హాస్పిటల్కి తీసుకొని వెళ్లి బోనస్గా రక్తం కూడా ఇస్తావా ?"అని వాళ్ళ అమ్మని అడిగితే వాళ్ళ అమ్మ ఆలోచించి "నేనైతే ఇవ్వనురా అంటుంది " అప్పుడు హీరో "మరి ఆ అమ్మాయి ఎంత మంచిదై ఉంటుంది?" అంటాడు.ఇక్కడ హీరో హీరోయిన్ మీద పెంచుకుంటున్న పిచ్చి ప్రేమని లాజికల్ గా మనకి explain చేశాడు పూరి.

ఇక లాకప్ లో రవితేజ – ప్రకాష్ రాజ్ సీన్ హైలైట్. కుర్రాలకి గంజాయి ఎందుకు అమ్ముతున్నావని వేరే ఏదో రీజన్ చూపించి ప్రకాష్ రాజ్ కొడుతుండగా "నా కూతురిని ఎందుకు ఏడిపిస్తున్నావురా అని కొట్టు. చంటిగాడు ఏమనుకోడు అబద్దాలు చెప్పకు. చంటిగాడికి నచ్చదు" అని రవితేజ అనడం ప్రకాష్ రాజ్ షాక్ అవడం అదే సీన్లో "పైకి మంచోడిలా కనిపిస్తాడు కానీ ఒసామా బిన్ లాడెన్ వీడు" అని రవితేజ అనడం అలా ఆ సీన్ పూరి మార్క్ హీరో క్యారెక్టరైజేషన్తో సాగిపోతుంది.

ఇడియట్ సినిమాలో హీరో క్యారెక్టరైజేషన్ ఎంత బాగుంటుందో కామెడీ కూడా అంతే బాగుంటుంది. బీదర్కి ఇసుక పట్టుకెళ్లే వాడిలా అలీ కామెడీ, తన తండ్రితో మర్యాద హీనంగా వ్యవహరిస్తున్న జీవా ని రవితేజ తనకి తెలియకుండా కొట్టడం ఇవే కాకుండా, కాలేజీ లెక్చరర్గా ఎమ్మెస్ నారాయణ కామెడీ అదిరిపోతుంది. ఒకానొక ఫైట్ సీన్లో ఇక మీదట గొడవలకు వెళ్ళను సార్ మీ మీద ఒట్టు అంటూ ఎమ్మెస్ నారాయణ మీద ఒట్టు వేసి రవితేజ ఇంకొకతన్ని కొట్టడానికి వెళ్లడం ఆ పర్టికులర్ సీన్లో ఎమ్మెస్ నారాయణ ఎక్స్ప్రెషన్ హిలేరియస్ గా ఉంటాయి.

ఇడియట్ సినిమాకి ఆయువు పట్టు లాంటిది క్లైమాక్స్. తాను కమిషనర్ కూతుర్ని పెళ్లి చేసుకోబోతున్నాను అని పాంప్లెట్లు పంచడం,

అడ్డుకోవడానికి వచ్చిన రౌడీలతో ఫైట్ చేస్తూ హీరో డిజిపి ఆఫీస్ కి వెళ్లడం, అక్కడ కానిస్టేబుల్ అయిన తన తండ్రి, విలన్ అయిన కమిషనర్, డిజిపి ముందే హీరోయిన్ కి తాళి కట్టడం. బ్యాక్ గ్రౌండ్ లో "చరితలు తెలిపిన సత్యమేదే అంతిమ విజయం ప్రేమలదే " అంటూ సాగే పాట క్లైమాక్స్ ఆద్యంతం అద్భుతంగా ఉంటుంది. చక్రీ మ్యూజిక్ ఈ సినిమాకి ఆరో ప్రాణం అనే చెప్పాలి

ఇడియట్ సినిమా రిలీజ్ కి ముందు ప్రసాద్ ల్యాబ్స్ లో పూరి రవితేజ షో చూసి బయటికి వచ్చారు. అప్పుడు రవితేజ పూరితో " ఇదిగో జగను.. హీరో కొంచెం అతి చేస్తున్నట్టు లేదు" అని అంటే అప్పుడు పూరి " నీకు అర్థం కావట్లేదు. ఈ సినిమా రిలీజ్ అయ్యాక నీ సంక నువ్వు నాక్కోవాలి" అన్నాడట. చంటిగాడు అంతలా మ్యాజిక్ చేస్తాడు అని పూరికి అంత కాన్ఫిడెన్సు!

సిటీకి ఎంతోమంది కమిషనర్లు వస్తుంటారు, పోతుంటారు కానీ చంటిగాడు లోకల్! అలాగే ఇండస్ట్రీలో ఎన్నో సినిమాలు రిలీజ్ అవుతుంటాయి, పోతుంటాయి కానీ ఇడియట్ ఎటర్నల్!

అమ్మ నాన్న ఓ తమిళమ్మాయి

బద్రి.... ట్రయాంగిల్ లవ్ స్టోరీ.

ఇట్లు.. శ్రావణి సుబ్రహ్మణ్యం.. వెరైటీ లవ్ స్టోరీ

ఇడియట్.. ఒక ఇంటెన్స్ లవ్ స్టోరీ.

లవ్ స్టోరీస్ తీసి తీసి మొహం మొత్తిందేమో పూరికి.. మంచి ఫ్యామిలీ సినిమా తీద్దామనుకున్నాడు. అందరిలాగే కుటుంబం అంటే కలిసి ఉండడం, సంసారం ఒక చదరంగం, కలిసి ఉంటే కలదు సుఖం లాంటి రెగ్యులర్ కుటుంబ కథా చిత్రం తీస్తే వాడు పూరి ఎందుకు అవుతాడు? తన మార్క్ ఎమోషన్స్ ఉన్న ఒక ఫ్యామిలీ స్టోరీ ని డెవలప్ చేశాడు. అనుకున్నదే తడవుగా పవన్ కళ్యాణ్ ని కలిసి కథ వినిపించాడు. కళ్యాణ్ కథ బావుంది అన్నాడు కానీ, వెంటనే చేయడానికి ఉత్సాహం చూపలేదు ఎందుకో!

కానీ పూరి అలా కాదు. తీయాలనుకుంది వెంటనే తీసేయాలి. ఎవరికోసం ఆగే రకం కాదు పూరి. ఇంకేముంది మళ్లీ తన వెపన్ ని బయటకు తీశాడు. 2001 ఇట్లు శ్రావణి సుబ్రహ్మణ్యం, 2002 ఇడియట్ తరువాత రవితేజ తో కలిసి 2003లో అమ్మ నాన్న ఓ తమిళమ్మాయి తో హ్యాట్రిక్ కి శ్రీకారం చుట్టారు.

రెగ్యులర్ ఫ్యామిలీ సినిమాల్లో లాగా అమ్మ నాన్న ఓ తమిళమ్మాయి ఒకే ఇంట్లో జరిగే కథ కాదు. భర్త లక్ష్యాన్ని గౌరవించి కొడుకుతో కలిసి భర్తకు దూరంగా వెళ్లిపోయిన భార్య, తండ్రి మీద ద్వేషం పెంచుకున్న కొడుకు, హఠాత్తుగా తల్లి మరణించడంతో తన తల్లి చివరి కోరిక మేరకు తను ద్వేషించే తండ్రి దగ్గరికి వెళ్లిన కొడుకు, అక్కడి పర్యవసానాలు,

బాక్సింగ్ బ్యాక్ డ్రాప్. ఇలా కథ మరీ కొత్తగా లేకపోయినా పూరి కథనం, డైలాగ్స్ ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నాయి. వీటికి తోడు చక్రి ఇచ్చిన సూపర్ హిట్ సాంగ్స్, ధర్మవరపు కామెడీ ట్రాక్, అద్భుతమైన ఎమోషన్స్ అన్నీ కలగలిపి అమ్మానాన్న ఓ తమిళమ్మాయిని బ్లాక్ బస్టర్ గా నిలబెట్టాయి.

ముఖ్యంగా జయసుధ డెత్ సీన్ లో, చనిపోయిన తల్లిని పట్టుకొని 'అమ్మా చంపేస్తానమ్మా... లేమ్మా.... అమ్మా చంపేస్తానమ్మా!' అంటూ రవితేజ చేసిన నటన అప్పట్లో ఎన్నో హృదయాలను ద్రవింప చేసింది. నా కూతుర్ని కొట్టే అధికారం నీకు ఎవడు ఇచ్చాడు? అని ప్రకాష్ రాజు అడిగినప్పుడు ఆవిడ నా పిన్ని, అది నా చెల్లి, నువ్వు నా తండ్రీ, దిస్ ఇస్ మై ఫ్యామిలీ లాంటి డైలాగ్స్ బాగా పేలాయి. సాధారణమైన సంభాషణలతో పూరి పండించిన ఎమోషన్స్ వన్ ఆఫ్ ద మేజర్ హైలైట్‌గా చెప్పుకోవచ్చు.

ఇక ఈ సినిమాలో రవితేజ, ప్రకాష్ రాజ్ ని వీల్ చైర్ లో తీసుకెళ్లే సీన్ పూరి మార్క్ హీరోయిజానికి మచ్చుతునక. ఆ సీన్ లో జరిగే ఫైట్ తర్వాత రవితేజ ప్రకాష్ రాజు ని చూపిస్తూ 'వీడు నా తండ్రి! నన్ను కన్న తండ్రి వీడు! ఎవడైనా చెయ్యేస్తే..' అంటూ రవితేజ చెప్పే డైలాగ్స్ ఆ పర్టిక్యులర్ సీన్ లో ప్రకాష్ రాజ్ పర్ఫామెన్స్, వీటి గురించి ఎంత చెప్పినా తక్కువే!

ఈ సినిమాలో మదర్ సెంటిమెంట్.. అన్ని సినిమాలకు భిన్నంగా, చూడ్డానికి చాలా చక్కగా ఉంటుంది. తల్లి కొడుకులుగా రవితేజ జయసుధ పెర్ఫార్మెన్స్ వేరే లెవెల్. తల్లి కొడుకులు గొడవపడే సీన్స్ ఎమోషనల్‌గా ఉంటూనే ప్యూర్ పూరి మార్క్ తో నడుస్తుంటాయి. నీవే నీవే.. నీవే.. నేనంటా అంటూ చక్రి ఇచ్చిన పాట వాళ్ళ రిలేషన్ కి మనం ఎక్స్‌ట్రీమ్ లెవెల్‌లో కనెక్ట్ అయ్యేలా చేస్తాయి.

హీరోకి హీరోయిన్ నచ్చడం, హీరో మదర్ వెళ్లి ఆ హీరోయిన్ తో ఫ్రెండ్షిప్ చేయడం అప్పటివరకు తెలుగు సినిమాల్లో లేనిది. ఇలాంటి కొత్త రకం రైటింగ్ కి అమ్మానాన్న ఓ తమిళమ్మాయి సినిమాతో పూరి తెర లేపాడనుకోవచ్చు.

ఇక ఇడియట్ తర్వాత రవితేజ- ప్రకాష్ రాజ్ కాంబినేషన్ లో మళ్ళీ అంతకు అంత అంచనాలు ఏమాత్రం తగ్గకుండా సీన్స్ రాయగలిగాడు పూరి. మదర్ క్యారెక్టర్ చనిపోయిన తర్వాత మిగతా సినిమా కోర్ పాయింట్ అంతా రవితేజ ప్రకాష్ రాజుల మధ్య నడవడం, వాళ్లు మాట్లాడుకోవడం కంటే గొడవ పడడమే ఎక్కువగా ఉండడం, గొడవ పడ్డ తర్వాత కూడా మళ్లీ ఏం కానట్టు ఒకరితో ఇంకొకరు మాట్లాడుకోవడం ఇద్దరి క్యారెక్టర్స్ పూరి డిజైన్ చేసుకున్న స్టైల్ ఇప్పటికీ మనకు ఒక ఫ్రెష్ ఫీల్ ని ఇస్తుంది.

హీరో ఇంట్రో సీన్లో జయసుధ నడుము చూసి ఎవరో కామెంట్ చేస్తుంటే జయసుధ నేరుగా వాడి దగ్గరికి వెళ్లి తన నడుమును వాడికి చూపిస్తూ ఈ నడుము గురించేనా నువ్వు నన్ను కామెంట్ చేసింది అని అడగడం, వాడిని నాలుగు పీకడం తెలుగు సినిమా హీరో మదర్ కి పూరి ఇచ్చిన హీరోయిక్ టచ్. తెలుగు సినిమా హీరో మదర్ మీద అలాంటి సీన్ రాసే ధైర్యం అప్పటి వరకు ఆ తర్వాత కూడా ఎవరూ చేయలేదు. ఇలాంటి విషయాల్లో పూరి రూటే సపరేటు.

హీరో హీరోయిన్ల మధ్య లవ్ ట్రాక్ చాలా కొత్తగా ఉంటుంది. హీరోయిన్ తమిళమ్మాయి అవ్వడం, హీరో ఆ అమ్మాయితో తెలుగులో మాట్లాడుతూ ఉండడం,ఆ అమ్మాయిని చెన్నై అంటూ పిలవడం అప్పటి ఆడియన్స్ కి ఇదంతా ఒక కొత్త ఫీల్ ని క్రియేట్ చేశాయి.

కెరియర్ బిగినింగ్లో పూరి రాసిన కామెడీ ట్రాక్స్ వేటికవే స్పెషల్. అమ్మ నాన్న ఓ తమిళమ్మాయిలు కూడా అలీ ఎం ఎస్ నారాయణ కామెడీ

ట్రాక్, సుబ్రహ్మణ్యం తమిళ వాటం కామెడీ ట్రాక్ హిలేరియస్‌గా ఉంటాయి. షాపింగ్ మాల్ లో అలా వచ్చి వెళ్ళిపోయే బండ్ల గణేష్ క్యారెక్టర్ సొసైటీలో ఆడవాళ్ళని ఉద్ధరించడానికి పుట్టినట్టుగా బిహేవ్ చేసే మగమేధావులని రిప్రజెంట్ చేస్తుంది.

ఇక పూరి స్టైల్ లో ఉండే ఫైట్స్ ఈ సినిమాలో రెండు ఉంటాయి. ఒకటి పేకాట ఫైట్. రెండోది హాస్పిటల్ బెడ్ మీద ఉన్న తండ్రి వీల్ చైర్ లో కూర్చోబెట్టుకొని విలన్స్ దగ్గరికి వెళ్లి కొట్టే ఫైట్. అలా పచ్చి ఫ్యామిలీ సినిమాలో కూడా పూరి తన మార్క్ జొప్పించాడు.

లవ్ స్టోరీలే కాదు. ఫ్యామిలీ సినిమా తీసి కూడా హిట్ కొట్టగలనని పూరి నిరూపించాడు. అలా డైరెక్టర్ గా పూరీని ఇంకొక మెట్టు ఎక్కించిన సినిమా అమ్మ నాన్న ఓ తమిళమ్మాయి. మళ్లీ పూరి నుంచి ఈ రేంజ్ ఫ్యామిలీ బొమ్మ పడలేదని చెప్పాలి. లోఫర్ ,లైగర్ అంటూ ఏవో ట్రై చేసినా ఇలాంటి ఫ్యామిలీ బొమ్మ కుదరలేదు.

శివమణి

బీచ్ అంటే పూరీకి రోకు,మోజు. అది కూడా బ్యాంకాక్ లోని 'పటాయా' అంటే చెప్పలేనంత ఇష్టం. ఇడియట్ తర్వాత నుండి పూరి రాసిన ప్రతి కథ అక్కడ బీచ్ లో ఇసుకలో కూర్చొని రాసిందే, ఒక్క ఇస్మార్ట్ శంకర్ తప్ప! ఇక శివమణి విషయానికొస్తే సముద్రపు అలలకు ఒక గాజు బాటిల్ తీరానికి కొట్టుకొస్తుంది. దినపత్రిక నడిపే రక్షిత అక్కడ జాగింగ్ చేస్తుండగా, ఆ బాటిల్ ఆవిడకి తారసపడుతుంది.అందులో ఓ లెటర్ దొరుకుతుంది. ఒక సినిమాకి ఇలాంటి ఓపెనింగ్ రాయడానికి పూరీకి బహుశా బీచ్ మీద ఉన్న ప్రేమే కారణమై ఉండొచ్చు.

మామూలుగానే పూరీ హీరోకి కొంచెం మెంటల్. అలాంటిది పూరీ హీరో పోలీస్ ఐతే? శివమణిలో నాగార్జున క్యారెక్టర్ కూడా అంతే. తన పేరు చెప్పిన ప్రతిసారి నా పేరు శివమణి, నాకు కొంచెం మెంటల్ అంటుంటాడు. శివమణి చిత్రం పూరీ ఇతర చిత్రాల రేంజ్ లో ఇంపాక్ట్ చూపించకపోయినా పర్సనల్ గా నాకు శివమణిలోని నాగార్జున గారి క్యారెక్టర్ అంటే చాలా ఇష్టం. ఏంది? అంటూ రుబాబుగా నాగార్జున పలికే విధానం, ప్రకాష్ రాజ్‌తో కన్ఫరెంటేషన్ సీన్స్ నాకు చాలా నచ్చుతాయి.

ఇక టైటిల్ విషయానికొస్తే, టైటిల్ లో ఫోన్ నెంబర్ తో పాటువచ్చిన సినిమా బహుశా ఇదే మొదటిది. అప్పుడప్పుడే స్టార్ట్ అవుతున్న సెల్ ఫోన్ ట్రెండ్ ని ఒడిసి పట్టుకున్న పూరీ టైటిల్ కింద ఫోన్ నెంబర్ పెట్టేసాడు. టైటిల్ తో పాటు ఫోన్ నెంబర్ కూడా చాలామంది ప్రేక్షకులకు కంటస్థం వచ్చేలా చేశాడు. 'శివమణి 9848022338'. ఇంతకుముందు చెప్పినట్టు పూరీ రేంజ్ ఇంపాక్ట్ లేకపోయినా బాక్సాఫీస్ వద్ద ఈ చిత్రం పర్లేదు అనిపించుకుంది.

ఒక పోలీస్ ఆఫీసర్ కి ట్రాన్స్ఫర్లు మామూలే. దాదాపు అన్ని పోలీసు సినిమాలలోహీరోలని ట్రాన్స్ఫర్ పేరుతోనే విలన్లు భయపెడుతుంటారు. శివమణిలో కూడా హీరో ట్రాన్స్ఫర్ సీన్ ఉంటుంది. పోలీస్ సినిమాల్లో ట్రాన్స్ఫర్ తర్వాత హీరోకీ, విలన్ కీ మధ్య వాదసంవాదాలు ఉంటాయి. కానీ ఇతడు పూరీ హీరో కదా! ట్రాన్స్ఫర్ ఆర్డర్ తీసుకెళ్లి విలన్ కి పాయింట్ బ్లాక్ లో గన్ పెట్టి, ట్రాన్స్ఫర్ ఆర్డర్ క్యాన్సిల్ చేయిస్తాడు శివమణి. దటీజ్ శివమణి!

ఇక డైలాగ్స్ పరంగా కూడా పూరి తన మార్క్ చూపించాడు. "నేను నాలుగేళ్లుగా డ్యూటీలో ఉన్నాను 8 పోలీస్ స్టేషన్లో మారాను. నేను పని చేసిన ఏ స్టేషన్ కైనా వెళ్లి శివమణిగాడు ఆపేయమన్నాడు పెట్టుకోవచ్చా అని అడుగు. పెట్టుకోవచ్చు అంటే నీ జోలికి కూడా రాను" అంటూ నాగార్జున చెప్పిన డైలాగ్ ఆడియన్స్‌తో విజిల్స్ వేయించింది. ఇక నాగార్జున ప్రకాష్ రాజ్‌కి ఫస్ట్ టైం ఎదురుపడే సీన్లో ప్రకాష్ రాజ్ "ఏ.సి.పి తెలుసా నీకు? అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ప్రతి శనివారం నా దగ్గరికి వచ్చి మందు తాగి వెళ్తాడు. డి.జి.పి కృష్ణారావు తెలుసా?" అని అడిగినప్పుడు నాగ్ ఒక అడుగు ముందుకేసి ప్యాంట్ బెల్ట్ లూస్ చేసి " బెల్ట్ విప్పా! షర్ట్ విప్పుతా, ఇప్పటికిప్పుడు పోలీసు ఉద్యోగం మానేస్తా, నేను పోలిసోన్నే కాదు.నిన్ను రెండు పీకి వెళ్తా.ఇప్పుడు చెప్పు కృష్ణారావు ఎవడు? అప్పారావు ఎవడు? ఏంది?" అని నాగ్ అనడం శివమణి క్యారెక్టర్ కి ఉన్న తిక్కకి పరాకాష్ట.

శివమణి తన పై ఆఫీసర్ తో మాట్లాడే సీన్ కూడా పూరి మార్క్‌తో ఉంటుంది. విలన్ ని వెనకేసుకొస్తున్న పై ఆఫీసర్ తో శివమణి " సిగ్గు లేదు సార్ మీకు.. డిగ్రీ చేసినోడిని నాకే ఇంత సిన్సియారిటీ ఉంటే, ఐపీఎస్ మీకెంత ఉండాలి? " అంటాడు. శివమణి తన మదర్ తో గుడికి వెళ్ళినప్పుడు, ఎదిగిన కొడుక్కి పెళ్లి చేయాలని ఒక తల్లి ఎంత

తహతహలాడుతుందో, ఆ పెళ్లి నుంచి తప్పించుకోవాలని కొడుకు ఎంత తపిస్తాడో ఒకే సీన్లో మనకు చూపించేస్తాడు పూరి. రేయ్ నా కోరిక ఏంటో తెలుసా అని మదర్ అడిగినప్పుడు, ఎందుకు తెలియదు నేను పెళ్లి చేసుకొని సర్వనాశనం అయిపోతే అది చూసి ఆనందిద్దామని అంటాడు శివమణి.

ఇక నాగార్జునతో తన వర్కింగ్ ఎక్స్పీరియన్స్ గురించి పూరి ఒక సందర్భంలో చెప్తూ " నాగార్జున గారు ఫిట్నెస్ కి విపరీతమైన ప్రాధాన్యత నిస్తారు. శివమణి టైంలో ఆయనతో ట్రావెల్ అవుతున్నప్పుడు రోజు పొద్దున్నే నన్ను జాగింగ్ కి రమ్మనే వారు. ఆయన పిలిస్తే వెళ్లకుంటే బాగోదు అని నేను వెళ్తుండేవాడిని. కొన్ని రోజులకి ఆ విషయం నాగార్జున గారికి అర్థమైంది. ఆయన నాతో, చూడు పూరి. నువ్వు తిన్నావా అని అందరూ అడుగుతారు ఎలా ఉన్నావ్ అని అందరూ అడుగుతారు కానీ ఎక్సర్సైజ్ చేసావా లేదా అని ఎవడు అడగడు మనమే చేసుకోవాలి అది మన బాధ్యత అని చెప్పారు. ఆయన ఫిట్నెస్ కి అంత ఇంపార్టెన్స్ ఇస్తాడు. " అని చెప్పుకొచ్చాడు పూరి.

యాక్షన్ ఫార్మేట్ లో ఉంటూనే సెన్సిటివ్ లవ్ స్టోరీ ఉంటుంది శివమణిలో. ఇలాంటి సినిమాలకి మ్యూజిక్ చాలా ఇంపార్టెంట్. చక్రి ఆ విషయంలో ఎక్కడా తేడా రానీలేదు. "రామా రామా నీలి మేఘశ్యామ" అంటూ గుడిలో డివోషనల్గా మొదలయ్యే పాటని "మోనా మోనా మోనా నీలా కనుల సోనా" అంటూ లవ్ సాంగ్ గా మలిచాడు చక్రి. ఏనాటికి మనం ఒకటేనని అనే హైలీ ఎమోషనల్ సాంగ్ ఇస్తూనే సుం సుం సుందరి, గోల్డ్ రంగు పెదవులులాంటి peppy నెంబర్స్ కూడా ఇచ్చాడు చక్రి. పూరి రాసిన మొదటి పోలీస్ హీరోగా శివమణి అలా చరిత్రలో నిలిచిపోతాడు.

పోకిరి

కెరియర్లో మొదటిసారి వరస ఫ్లాపులు ఎదుర్కున్నాడు పూరి. సింహాద్రితో ఇండస్ట్రీ రికార్డులు తిరగ రాసినంత పని చేసిన జూనియర్ ఎన్టీఆర్ తో తీసిన ఆంధ్రావాలా డిజాస్టర్ అయింది.

హిందీలో 'షర్త్ ద ఛాలెంజ్' గారి రీమేక్ చేసిన బద్రి పెద్దగా ఇంపాక్ట్ చూపించలేదు. ఇక ఇవన్నీ కాదనుకుని తమ్ముడు సాయిరాం శంకర్ ను హీరోగా లాంచ్ చేసిన 143 యావరేజ్ గా నిలిచింది.

ఇప్పుడు పూరీకి అర్జెంటుగా ఒక హిట్ కావాలి. అది అలాంటి ఇలాంటి హిట్ కాదు. పూరి కొడితే బాక్సాఫీస్ దిమ్మ తిరిగి మైండ్ బ్లాక్ అయిపోవాలి. అప్పుడు గుర్తొచ్చింది తను రాసుకున్న ఉద్ధం సింగ్ సన్నాఫ్ సూర్యనారాయణ కథ. అనుకున్నదే తడవుగా సోను సూద్ తో ఈ సినిమా తీద్దాం అనుకున్నాడు. బడ్జెట్ వర్కౌట్ అవ్వదనిపించింది. పవన్ కళ్యాణ్ ని కలిసి కథ చెప్పాడు. సేమ్ రియాక్షన్. బావుంది అన్నాడు కానీ, వెంటనే స్టార్ట్ చేయడానికి ఉత్సాహం చూపించలేదు ఎందుకో! పూరి ఆలోచనలో పడ్డాడు. మహేష్ బాబుకైతే ఈ కథ ఎలా ఉంటుంది? అని. మహేష్ బాబుని కలిసి ఐదు నిమిషాలు ఐడియా చెప్పాడు. ఫెంటాస్టిక్ సార్ చేసేద్దాం. కానీ వన్ ఇయర్ వరకు ఖాళీగా లేను అన్నాడు మహేష్. ఏం పర్లేదు ఈలోపు నాగార్జున గారితో సినిమా చేసి వస్తాను అన్నాడు పూరి. అలా మొదలైన సినిమా 'సూపర్'. ఆడియో సూపర్ హిట్! సినిమా తేడా కొట్టేసింది.

వరుస ఫ్లాపుల్లో ఉన్న పూరీకి ఇంకో ఫ్లాప్. అటు మహేష్ బాబుకి బ్లాక్ బస్టర్ ఒక్కడు తర్వాత నిజం,నాని ఫ్లాప్అయ్యి అతడు కాస్ట్ ఫెయిల్యూర్ గా మిగిలింది.(అతడు తెలుగు సినిమాకి ఓవర్సీస్ లో మార్కెట్ కి తలుపులు తెరిచింది)

ఇలా ఫ్లాపుల్లో ఉన్న హీరో,దర్శకుడు జతకట్టారు. అసలు ఈ కాంబినేషన్ మీద ఇండస్ట్రీలో అటెన్షన్ లేదు. జోగి జోగి రాసుకుంటే ఏమవుతుంది? బూడిద రాలుతుంది అనుకున్నారంతా! ఈలోపు మహేష్ బాబు నుండి చిన్న రిక్వెస్ట్. హీరో క్యారెక్టర్ కి సిక్కుల బ్యాక్ డ్రాప్ తీసేయాలని. ఓకే అన్నాడు పూరి. ఇప్పుడు పూరీ నుండి మహేష్ బాబుకి ఒక రిక్వెస్ట్. ఈ క్యారెక్టర్ కోసం జుట్టు పెంచాలని(పూరి హీరోల మేకోవర్‌కి మేకోవర్ మొదలైందిసూపర్ సినిమాతో అయినా ఆ మేకోవర్ హిట్ అయింది మాత్రం ఇక్కడే). ఓకే! మరి టైటిల్ ఏంటి? అన్నాడు మహేష్. 'పోకిరి' అన్నాడు పూరి. RTC క్రాస్ రోడ్స్ దగ్గర సుదర్శన్ థియేటర్ పైన ఆకాశంలో ఒక ఉరుము ఉరిమింది.

పూరి జగన్నాథ్ – మంజుల ఘట్టమనేని సంయుక్తంగా నిర్మాణ బాధ్యతలు తీసుకున్నారు. సూపర్ కి కొత్తగా సందీప్ చౌతా ని మ్యూజిక్ డైరెక్టర్ గా ట్రై చేశాడు పూరి. పోకిరికి కూడా తను అప్పటివరకు పని చేయని ఒక కొత్త మ్యూజిక్ డైరెక్టర్ తో వెళ్దాం అనుకున్నాడు. మణిశర్మని సజెస్ట్ చేశాడు మహేష్. పూరికి ఓకే! షూట్ స్టార్ట్ అయింది. మొదట్లో పూరీ స్పీడ్ అర్థం కాలేదు మహేష్ కి! ప్రతి సారి ఫస్ట్ షాట్‌కే, షాట్ ఓకే అనేస్తున్నాడు పూరి. కనీసం మానిటర్ చూసే గ్యాప్ కూడా ఇవ్వలేదు మహేష్‌కి. ఈ సినిమా షూటింగ్ జరుగుతున్నప్పుడు ఏదో సీరియల్ లా తీసేస్తున్నారంట కదా అనే టాక్ ఇండస్ట్రీలో నడిచింది. మెల్లిగా రెండు మూడు రోజులకి మహేష్ కీ, పూరీకి ఉన్న క్లారిటీ అర్థమైంది. ఇంకేముంది అగ్నికి ఆజ్యం తోడైంది. షూట్ శరవేగంగా ముందుకు సాగింది. అనుకున్న టైంకి షూటింగ్ పూర్తి చేయడం పూరికి పెన్నుతో పెట్టిన విద్య.

షో స్టార్ట్ అయింది. పరిగెత్తించి కొడతాడు అని సుపారీ తీసుకున్న హీరోని విలన్లు పరిగెత్తిస్తుంటారు. రెండు కూరగాయల బండ్లు కొలైడ్

అయ్యి గాల్లో హీరో ఇంట్రో. ఇక్కడ కిక్ స్టార్ట్ అయింది ఆడియన్స్‌కి. ఇక్కడి నుండి ప్రతి సీనుకి ఆ కిక్ పెరుగుతూ వచ్చింది. పూరీ మార్క్ హీరో క్యారెక్టరైజేషన్ - డైలాగ్స్, మహేష్ బాబు కొత్త లుక్, మణిశర్మ ఇచ్చిన అదిరిపోయే సాంగ్స్ అండ్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్, ప్రీ క్లైమాక్స్ ట్విస్ట్ అన్ని కలిసి పోకిరీని ఇండస్ట్రీ హిట్‌గా నిలబెట్టాయి.

హిట్లు, ఇండస్ట్రీ హిట్లు వస్తుంటాయి, పోతుంటాయి. కానీ పోకిరి తెలుగు కమర్షియల్ సినిమాకి ఒక టెక్స్ట్ బుక్.

" నేనెంత ఎదవనో నాకే తెలియదు"

" ఎవడు కొడితే దిమ్మ తిరిగి మైండ్ బ్లాక్ అయిపోద్దో ఆడే పండుగాడు"

" పద్మావతి హ్యాపీయేనా ? ట్రైల్స్ వేస్తున్నారంటగా"

" ఒకడు తాగమంటే నేను తాగను! నాకు తాగాలనిపిస్తే తాగుతా"

పోకిరిలో డైలాగ్స్ పూరి పెన్ తో కాదు గన్ తో రాసాడేమో అని డౌట్ వచ్చేలా చేస్తాయి.

ఇక లోకల్ ట్రైన్ లో జరిగే ఖైరతాబాద్ హీరో ఫైట్. ఆ పర్టిక్యులర్ సీన్ లో వచ్చే బ్యాక్ గ్రౌండ్ స్కోర్ వన్ ఆఫ్ ద మేజర్ హైలైట్ గా చెప్పుకోవచ్చు. పూరి - మహేష్ బాబు - మణిశర్మ at a time డ్యూటీ ఎక్కి ఆడియన్స్‌కి పూనకాలు తెప్పించారు. సింగిల్ నైట్లో ఆ ఫైట్ ని అంత పవర్ ఫుల్ గా షూట్ చేసిన ఫైట్ మాస్టర్ విజయన్ గారి పేరు చెప్పకపోవడం తప్పే అవుతుంది.

Pre climax లో ప్రకాష్ రాజ్ - నాజర్ మధ్య జరిగే సంభాషణ సినిమాకి ఆయువు పట్టు లాంటిది. ఈ సీన్లో రివీల్ అయిన ట్విస్ట్ 75 సంవత్సరాల తెలుగు సినిమా చరిత్రను తిరగరాసింది. మహేష్ screen

presence, పూరి జగన్నాథ్ టేకింగ్, మణిశర్మ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ . ఇవన్నీ పోకిరీని ఒక ఫుల్ ప్యాకేజ్‌లా నిలబెట్టాయి.

పోకిరీకి పూరి మహేష్‌ల కాంట్రిబ్యూషన్ ఎంతుందో మణిశర్మ కాంట్రిబ్యూషన్ కూడా అంతే ఉంది. తన పాటలు, బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ తో సినిమాని నెక్స్ట్ లెవెల్ కి తీసుకెళ్లాడు మెలోడీ బ్రహ్మ. 'గలగల పారుతున్న గోదారిలా' అంటూ పాత పాటను రీమిక్స్ చేసినా, 'ఇప్పటికింకా నా వయసు నిండా పదహారే' లాంటి ఐటెం సాంగ్ ఇచ్చినా, 'జగడమే' అంటూ హీరో క్యారెక్టర్ ని Massy గా ఎలివేట్ చేసినా అది మణిశర్మకే చెల్లింది.

శాడిస్ట్ పోలీస్ ఆఫీసర్ గా ఆశిష్ విద్యార్థి, హీరోయిన్‌గా ఇలియానా, కామెడిట్రాక్ లో బ్రహ్మానందం, అలీ నూటికి నూరుపాళ్లు న్యాయం చేశారు. అలా ఒక మామూలు సినిమాగా విడుదలైన పోకిరి సౌత్ ఇండియన్ ఇండస్ట్రీ హిట్ గా, అప్పటికి ఇండియాలో సెకండ్ హైయెస్ట్ గ్రాసింగ్ ఫిలింగా నిలిచింది.

కృష్ణ గారికి అభిమానులు ఇచ్చుకున్న బిరుదు 'సూపర్ స్టార్'. పోకిరి ముందు వరకు ఆ ట్యాగ్ ని మహేష్ బాబుకి వాడడానికి అభిమానులు కూడా ధైర్యం చేయలేదు. ఒక్కడుతో స్టార్ అయిన మహేష్ పోకిరితో ఫాన్స్ కి సూపర్ స్టార్ అయ్యాడు. ఫ్యాన్స్ మహేష్ బాబు ని "సూపర్ స్టార్ మహేష్ బాబు" అని గర్వంగా పిలుచుకోవడం మొదలుపెట్టారు.

తెలుగు సినీ చరిత్రలో పోకిరిది ఒక సువర్ణ అధ్యాయం. బాహుబలినీ, RRRనీ మించేలా రాజమౌళి మహాభారతాన్ని తీసి చూపిస్తాడేమో గానీ, పోకిరిని మించేలా ఇంకో తెలుగు కమర్షియల్ సినిమాని మనం చూడలేమనీ, మనకి ఎవడు చూపించలేడనీ ఘంటాపదంగా చెప్పగలను!

రేయ్ పూరి.. నువ్వు తురుమ్ రా !

దేశముదురు

పోకిరి ఇండస్ట్రీ హిట్ అయింది. తర్వాత ఏం చేయాలబ్బా అని ఆలోచనలో పడ్డాడు పూరి. పోకిరి లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత ఒక మామూలు సినిమా చేసి, మళ్లీ పెద్ద సినిమా చేయాలి అనేది పూరి ఆలోచన. శ్రీకాంత్ తో ఒక ప్రాజెక్ట్ అనుకున్నాడు కానీ వర్కౌట్ అవ్వలేదు. హ్యాపీతో కెరియర్ లో ఫస్ట్ ఫ్లాప్ ఫేస్ చేసిన అల్లు అర్జున్ తో సినిమా చేయాలని డిసైడ్ అయిపోయాడు. ఎలాంటి సినిమా చేస్తే బాగుంటుంది? అంటూ టీం తో డిస్కషన్ మొదలుపెట్టాడు పూరి. అప్పుడెప్పుడో శివమణి షూట్లో నాగ్, సుమంత్ కోసం కథ అడిగితే ఒక కథ సుమంత్ కి వినిపించాడు. ఆ కథ తనకు కరెక్ట్ కాదని సుమంత్ ఫీలై నో చెప్పాడు. అదైతే అల్లు అర్జున్‌కి కరెక్ట్‌గా సరిపోతుంది అనుకున్నాడు పూరి.

బన్నీని కలిసి కథ వినిపించాడు. బన్నీకి డబుల్ ఓకే! ఈ కథకి సిక్స్ ప్యాక్ చేస్తే ఎలా ఉంటుంది? అని అడిగాడు బన్నీ అదిరిపోద్ది కానీ మన దగ్గర ఎవరు చేయలేదు కదా నీ వల్ల అవుతుందా? చాలా కష్టం అంట కదా? అన్నాడు పూరి. అదంతా నాకు వదిలేయండి అని భరోసా ఇచ్చాడు బన్నీ. కష్టపడడం అంటే అంత ఇష్టం మరి బన్నీకి.

పూరి పటాయా వెళ్లిపోయి 15 రోజుల్లో డైలాగ్స్ స్క్రీన్ ప్లే రెడీ చేసుకొని ఇండియాకి తిరిగి వచ్చాడు. స్క్రిప్ట్ సూపర్ గా వచ్చింది. పూరి బాగా ముదిరిపోయాడు. ఈసారి టైటిల్ దేశముదురు. మూడు నెలల్లో సిక్స్ ప్యాక్ తో బన్నీ షూటింగ్ కి రెడీ. బన్నీ కమిట్మెంట్ కి పూరి ఫిదా!

కొంచెం గ్యాప్ తర్వాత మళ్లీ చక్రి తో పని చేయాలనిపించింది పూరీకి. మ్యూజిక్ డైరెక్టర్ గా చక్రి ఫిక్స్. హిమాచల్ ప్రదేశ్ లోని కులుమనాలి ,

హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో సినిమా షూటింగ్ పూర్తి చేసుకుంది సినిమా. రిలీజ్ అయిన ఆడియోకి బ్లాక్ బస్టర్ రెస్పాన్స్. నిన్నే నిన్నే, సత్తే ఏ గొడవ లేదు పాటలు స్టేట్ అంతా మార్మోగాయి. జనవరి 12 2007 సంక్రాంతి కానుకగా దేశముదురు సినిమా రిలీజ్ అయింది.

ఇక సినిమా ట్రీట్మెంట్ విషయానికొస్తే నీకు ఇష్టమైన హీరో ఎవరు? అనే ప్రశ్న జనాల్లో సర్వసాధారణం. దాంతోనే సినిమా మొదలుపెట్టాడు పూరి. టైటిల్ కార్డ్స్ పడుతున్నప్పుడే మెగాస్టార్ చిరంజీవి నుండి పీపుల్స్ స్టార్ ఆర్.నారాయణమూర్తి వరకు అందరికీ ఓ ట్రిబ్యూట్ ఇచ్చేశాడు. రియల్ హీరోని ఎప్పుడైనా చూసావా అనగానే హీరో రివీల్. చొక్కా లేకుండా బన్నీ సిక్స్ ప్యాక్ ను చూసి అప్పట్లో కుర్రాళ్ళు చొక్కాలు చింపేసుకున్నారు. అటు నుండి అటే జిమ్ లకి పరిగెత్తారు.

హీరో ఒక సన్యాసిని ని ప్రేమించడం అనే కాన్సెప్ట్, దానికి పూరి ఇచ్చిన ట్రీట్మెంట్ అప్పట్లో ప్రేక్షకులకు చాలా కొత్తగా అనిపించింది. హన్సిక కుర్రాళ్ల గుండెల్లో కింగ్ సైజ్ బెడ్ వేసుకొని పడుకుంది. హీరోయిన్ ని, హీరో నాతో ఒక నైట్ గడుపుతావా? అని అడగడం అప్పట్లో ఒక సెన్సేషన్. హీరోయిన్ మట్టి ఫిలాసఫీకి బన్నీ వేసిన ఆ కౌంటర్, దానికి యూత్ నుండి వచ్చిన రెస్పాన్స్ పూరి పనితనం ఏంటో మనకి తెలిసేలా చేస్తాయి.

ఈ సినిమాలో నాకు బాగా నచ్చిన వాటిలో ఇంటర్వెల్ ఒకటి. నదిలో పడబోతున్న హీరో బ్రిడ్జిని పట్టుకొని వేలాడటం,అలా వేలాడుతుండగా విలన్ ఫోన్ చేయడం, హీరో అలా గాల్లో వేలాడుతూనే విలన్ కి ధమ్కీ ఇవ్వడం, డబ్బులు అయిపోతున్నాయి నాతో కనెక్షన్ కట్ అవ్వకుండా ఉండాలంటే రీచార్జ్ చేయించు బే అని హీరో అనగానే, RECHARGE అని ఇంటర్వెల్ కార్డు పడడం పూరి ఈ సీన్ ని డిజైన్ చేసుకున్న విధానం పర్సనల్ గా నాకు చాలా ఇష్టం.

అలీతో ఖైదీ ట్రాక్, కోవై సరళ కామెడీ,రమాప్రభ - అల్లు అర్జున్ సంభాషణలు ఇవన్నీ జనానికి విపరీతంగా నచ్చేశాయి. ఒక సీన్ లో కామా తురానాం అంటూ రమాప్రభ చెప్పడం, తను చెప్పినదానికి అనుగుణంగా అల్లు అర్జున్ దొడ్డిదారిలో హీరోయిన్ దగ్గరికి పరిగెత్తడం, ఈ విషయాన్ని రమాప్రభ ముందే గెస్ చేయడం వంటి సీన్స్ బాగా పేలాయి. చక్రి బ్యాక్ గ్రౌండ్ స్కోర్ చితకొట్టేశాడు.

పూరి సినిమాల్లో హీరోయిన్‌లే కాదు వాళ్ల పేర్లు కూడా అందంగా ఉంటాయనవచ్చు. దేశముదురులో వైశాలి అవ్వచ్చు, ఇద్దరమ్మాయిలతోలో కోమలి అవ్వచ్చు,హార్ట్ ఎటాక్ లో హయాతి అవచ్చు చాలా అందంగా కొత్తగా ఉంటాయి.

అన్ని ఇంత బాగా కుదిరాక జనం ఊరుకుంటారా? సినిమాకి బ్రహ్మరథం పట్టారు. దేశముదురు పూరీ కెరియర్ లో ఇంకో బ్లాక్ బస్టర్ గా నిలిచిపోయింది. బన్నీకి యూత్ లో, మాస్ ప్రేక్షకుల్లో మంచి క్రేజ్‌ని సంపాదించి పెట్టింది. అలా దేశముదురు సినిమాతో బాక్సాఫీస్‌కి జాయింట్లు జారిపోయాయి, ఫిలమెంట్లు రాలిపోయాయి.

చిరుత

పోకిరి, దేశముదురు లాంటి బిగ్గెస్ట్ హిట్స్ తర్వాత పద్ధతిగా పటాయాలో కూర్చుని ఏదో రాస్తున్నాడు పూరి. చిన్నప్పటినుండీ చిరుకి వీరాభిమాని అయిన పూరీని, అదే చిరు పిలిచి మరీ తన కొడుకుని లాంచ్ చేయమని అడిగాడు. రాజమౌళి రెండో సినిమా చేస్తాను అనడంతో చరణ్‌ని లాంచ్ చేసే బాధ్యత పూరికి అప్పగించాడు మెగాస్టార్.

ఇప్పుడు చరణ్ ని మార్కెట్లోకి వదలాలి. కొంచెం తేడా కొట్టినా ఆ అప్రతిష్ట జీవితాంతం మోయాలి పూరి. మామూలుగా అయితే పూరీపై చాలా ఒత్తిడి ఉండాలి కానీ, అవేవీ మైండ్ లోకి తీసుకోకుండా చరణ్ ని చాలా సేఫ్‌గా ఇండస్ట్రీలో ల్యాండ్ చేశాడు పూరి. డాన్సులు, ఫైట్స్ లో చరణ్ అదరగొట్టడంతో మొదటి సినిమాతోనే చరణ్‌కి రావలసిన పాస్ మార్క్స్ వచ్చేశాయి.

చిరుత సినిమా ప్రస్తావన వస్తే మొట్టమొదటిగా మనం మాట్లాడుకోవాల్సింది ఆ సినిమాలోని ఇంట్రోసీన్ గురించి. తెలుగు సినిమా చరిత్రలోనే టాప్ 5 ఇంట్రోసీన్స్ లో చిరుత ఇంట్రోకచ్చితంగా ఉంటుంది. చరణ్‌ని ఫస్ట్ టైం స్క్రీన్ మీద పూరి రివీల్ చేసిన విధానం నిజంగా బ్రిలియంట్. ఇక మామూలుగానే చిరు సినిమాలకి అదిరిపోయే బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ ఇచ్చే అలవాటున్న మణిశర్మ, చిరుత ఇంట్రో సీన్‌కి ఇచ్చిన BGM ఈ సీన్‌ని వేరే లెవెల్ కి తీసుకెళ్ళింది. చిరంజీవిని ఆరాధ్య దైవంగా భావించే ఎంతోమంది ఫాన్స్ ఈ సీన్లో చరణ్‌ని ఫస్ట్ టైం స్క్రీన్ మీద చూసుకొని సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యారు.

చిరుత ఇంట్రో సీన్ కి ముందు వేణుమాధవ్ హీరోతో "చీకటి పడే లోపు ఫస్ట్ షో పడిపోవాలి, టాక్ అదిరిపోవాలి" అంటాడు. చిరుత విషయంలో జరిగింది అదే. ప్రీమియర్ షో పడడంతోనే హిట్ టాక్. మొదటి సినిమాతోనే చరణ్ పాతిక కోట్ల క్లబ్ లోకి వెళ్ళిపోయాడు. తమ ఆరాధ్య దైవం వారసుడిగా వస్తున్న చరణ్ డ్యాన్సులు, ఫైట్లు ఎలా చేస్తాడని సందేహంతో ఉన్న మెగా అభిమానులకిసందేహాలు, అనుమానాలన్నీ పటాపంచలైపోయాయి.

చిరుత సినిమాలో ఒక సీన్లో హీరోయిన్ చరణ్ ని "నీయబ్బ" అని తిడుతుంది. దూరంగా ఉన్న చరణ్ అక్కడెక్కడినుండో పరిగెత్తుకుంటూ వచ్చి ఆల్మోస్ట్ హీరోయిన్ని గొంతులో పొడిచినంత పని చేస్తాడు. " గొంతులో దిగుద్ది.పోతావ్ ఒకవేళ బతికినా మాట రాదు... అంతా బెబ్బెబ్బె" అంటాడు. సినిమాలో హీరోని తిట్టిన ఆ సీన్ పూరి లోని అద్భుతమైన స్క్రీన్ రైటింగ్ క్వాలిటీకి నిదర్శనం. ఎందుకంటే చరణ్ ని నీ అబ్బ అని తిడితే చిరంజీవి ఫ్యాన్స్ అందరూ కనెక్ట్ అవుతారు. అది విన్న చరణ్ పరిగెత్తుకుంటూ రావడం, ఆ సీన్ జరుగుతుండగా థియేటర్లో ఫ్యాన్స్ గోలలు, విజిల్స్ నాకు ఇంకా గుర్తు. రైటర్ గా పూరి తెలివికి పరాకాష్ట ఆ సీన్. ఇక క్లైమాక్స్లో కూడా ఇదే లాజిక్ అప్లై చేశాడు పూరి."నేను చాలామంది అబ్బలని చంపాను అందులో ఏ అబ్బ కొడుకు రా నువ్వు?తుమార అబ్బా కా నామ్ క్యా హై"అని విలన్ హీరోని అడుగుతాడు.చివర్లో విలన్ని చంపేటప్పుడు హీరోసినిమా లోని తన తండ్రి క్యారెక్టర్ని విలన్ ఏ విధంగా అయితే చంపుతాడో అదే విధంగా చంపుతూ "ఇప్పుడు నీకు ఒక ఐడియా వచ్చిందా నేను ఏ అబ్బకొడుకునో" అని అంటాడు.

చరణ్ కొత్త అబ్బాయి అవ్వడం మూలాన, స్టార్టింగ్ లోనే డ్యాన్సులు ఫైట్లు అని కాకుండా బీచ్ సీన్స్ తో సినిమా మొదలు పెట్టాడు పూరి.

ఒకరికి ఒకరు కొత్త అయిన హీరో హీరోయిన్లు కాస్త దగ్గరవుతారనే ఉద్దేశంతోనే అలా చేసినట్టు పూరి ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు. ఆ సీన్స్ చేస్తుండగా హీరో హీరోయిన్లు విపరీతంగా టాన్ అయిపోయారని వాళ్ళని డాక్టర్ దగ్గరికి తీసుకెళ్తే, వాళ్ల స్కిన్ మీద మొదటి,రెండో లేయర్స్ పోయాయని, ఇంకో లేయర్ కూడా పోతే పర్మనెంట్ గా నల్లగా ఉంటారని డాక్టర్ చెప్పడంతో ఆ షూట్ కి కొన్ని రోజులు గ్యాప్ ఇవ్వడం, అదే షూటింగ్ జరుగుతున్న సమయంలో చరణ్ బర్త్ డే రావడం చరణ్ బర్త్ డేకి చిరంజీవి సతీసమేతంగా అక్కడికి వచ్చి అందరికీ పార్టీ ఇవ్వడం ఇవన్నీ గుర్తు చేసుకుంటూ హ్యాపీగా ఫీల్ అయ్యాడు పూరి.

ఒక అవార్డు ఫంక్షన్ లో చరణ్ కి బెస్ట్ యాక్టర్ గా అవార్డు ఇవ్వడానికి పూరిని పిలిచినప్పుడు చరణ్ పూరి గురించి మాట్లాడుతూ " నన్ను ఇంట్రడ్యూస్ చేసిన మా డైరెక్టర్ పూరి జగన్నాథ్ గారు, మొన్నా మధ్య ఒక రోజు ఆయన నాతో మాట్లాడుతూ, ఏంటో చరణ్ హిట్టు కొట్టి మూడేళ్లు అయిపోయింది అని బాధపడ్డారు. ఇప్పుడు ఇస్మార్ట్ శంకర్ తో బ్లాక్ బస్టర్ కొట్టారు. సార్ మీరు అలా ఫీల్ అవ్వక్కర్లేదు జనం ఒక్కసారి గుండెల్లో పెట్టుకుంటే మర్చిపోరు. మిమ్మల్ని జనం అలాగే గుండెల్లో పెట్టుకున్నారు అందుకే మీరు మళ్లీ ఈ రేంజ్ లో బౌన్స్ బ్యాక్ అయ్యారు" అన్నాడు. నిజమే! తెలుగు సినీ ప్రేక్షకాభిమానుల గుండెల్లో పూరి ది ఒక చెరగని ముద్ర. అది అంత సులువుగా పోదు. చరణ్ కి పూరి ఎంత స్పెషల్ అంటే ఇస్మార్ట్ శంకర్ హిట్ అవ్వగానే స్క్రీనింగ్ వేసుకొని చూడడమే కాకుండా చిరంజీవి గారికి కూడా స్పెషల్ స్క్రీనింగ్ వేసి మరీ చూపించాడు. పూరి తో వర్క్ చేసిన వాళ్ళందరూ పూరితో లవ్ లో పడిపోతారు అని చెప్పడానికి ఇదొక నిదర్శనం. పవన్ కళ్యాణ్, మహేష్ బాబు,ఎన్టీఆర్ ,ప్రభాస్, బన్నీ

అందరితో రెండేసి సినిమాలు చేసిన పూరి చరణ్తో కూడా తన రెండో సినిమా చేస్తాడేమో చూద్దాం!

పూరి గురించి ఒక విషయం మాట్లాడుకోవాలి. పాత తరం తెలుగు హీరోల్లో నాలుగు స్తంభాలుగా ఉన్న చిరంజీవి, వెంకటేష్, నాగార్జున, బాలకృష్ణ, ప్రస్తుత తెలుగు చలనచిత్రటాప్ హీరోస్ గా ఉన్న పవన్ కళ్యాణ్, మహేష్ బాబు, ఎన్టీఆర్, ప్రభాస్, అల్లు అర్జున్, రామ్ చరణ్. వీరిలో చిరంజీవి, వెంకటేష్ మినహమిగతా అందరితో పూరి పనిచేశాడు. రామ్ చరణ్ మినహా ప్రస్తుత టాప్ హీరోస్ అందరితో రెండేసి సినిమాలు చేశాడు.తెలుగు సినీ ఇండస్ట్రీలో ఇలాంటి ట్రాక్ రికార్డు ఉన్న ఏకైక దర్శకుడు పూరి జగన్నాథ్.చిరంజీవి,వెంకటేష్ ల తో సినిమాలు చేస్తేరెండు తరాల తెలుగు టాప్ హీరోస్ ని కవర్ చేసిన మొట్టమొదటి దర్శకుడు కూడా పూరినే అవుతాడు. అది పూరి రేంజ్.

బుజ్జిగాడు మేడ్ ఇన్ చెన్నై

"ఇండియాలో ఒకే ఒక రైటర్ హీరో క్యారక్టరైజేషన్ మీద సినిమా రాయగలడు. దటీజ్ పూరి జగన్నాథ్"

ఓ ఫంక్షన్ లో ప్రభాస్ అన్న మాటలు ఇవి! ఆ మాటలకి కారణం బుజ్జిగాడు అనే సినిమాతో ప్రభాస్‌కి పూరి జగన్ ఇచ్చిన హై! పోకిరి, దేశముదురు, చిరుత లాంటి హిట్స్ తర్వాత ప్రభాస్ పూరి కాంబినేషన్లో బుజ్జిగాడు Made in chennai అనే సినిమా స్టార్ట్ అయింది.

కథ ప్రకారం హీరో చెన్నైకి వెళ్ళిపోతాడు. ఇంకేం! రజినీకాంత్ మీద ఉన్న ప్రేమను చూపించే అవకాశం పూరీకి దక్కింది. "తలైవా" అంటూ రజినీకాంత్ కి ట్రిబ్యూట్ గా ఒక సాంగ్. సినిమా నిండా రజినీకాంత్ రిఫరెన్సులు! బుజ్జిగాడు అనే పేరు ఉన్న హీరో తన పేరుని తాను "రజినీకాంత్" గా చెప్పుకుంటాడు.

ఈ సినిమా ఆడియో లాంచ్ కి ముఖ్య అతిథిగా వచ్చిన రజినీకాంత్ "నాకు కొడుకుంటే పూరీ జగన్ తో లాంచ్ చేయించేవాడిని" అని అన్నాడంటే అప్పటి పూరి ఫేంని, మార్కెట్లో పూరికి డైరెక్టర్ గా ఉన్న డిమాండ్, క్రేజ్ ని మనం అర్థం చేసుకోవచ్చు.

ప్రభాస్ డిఫరెంట్ బాడీ లాంగ్వేజ్, స్టైలింగ్, యాస ప్రభాస్ ఫ్యాన్స్‌కి విపరీతంగా నచ్చేశాయి. ఈ సినిమాల్లో డైలాగులు డైనమైట్స్ లా పేలుతాయి.

"టిప్పర్ లారీ ఎల్లి స్కూటర్ ని గుద్దేస్తే ఎలా ఉంటుందో తెలుసా? అలా ఉంటది నేను గుద్దితే!"

"ఏ ఊరైతే ఏం డార్లింగ్ ? గొడవైంది కొట్టేసుకుందాం దా!"

"ఒరేయ్ బాబ్జి! వోల్వో బస్సు రన్నింగ్ లో ఉండగా అద్దం బద్దలు కొట్టేసుకొని, బయటికి వెళ్లిపోతానని ఎప్పుడైనా అనుకున్నావ్ ఏంట్రా?"

"ఇలా కొడితే నరాలు కనబడతాయి. ఇట్టా పట్టేసుకుంటే దొరికేస్తాయి. ఈ నరాన్నిట్టా పట్టుకొని లాగితే 100 మీటర్ల తాడు వస్తదంట. లాగేసుకుందామేంటి?

ఒకటా? రెండా? బుజ్జిగాడు లో పూరి రాసిన చాలా డైలాగ్స్ ఇప్పటికీ జనాల నోళ్ళల్లో నానుతుంటాయి. బుజ్జిగాడు చిత్రం యావరేజ్ గా నిలిచినా ప్రభాస్ మేకోవర్ అండ్ స్టైలింగ్ యూత్ ని బాగా ఆకట్టుకుంది.

"ఎందే! ఏమైనా మాట్లాడండె! ఒక పాట పాడండె" అంటూ ప్రభాస్ త్రిషని టీస్ చేసే ఫోన్ కాల్ సంభాషణ ఇప్పటికీ ఫ్రెష్ గా ట్రెండింగ్‌లో ఉంటుంది. డార్లింగ్ అనే ఊత పదం ప్రభాస్ నుండి ఫ్యాన్స్ కి పాకింది ఈ సినిమాతోనే!

ఇందులో మనం మాట్లాడుకోవాల్సిన ఇంకొక ఇంపార్టెంట్ క్యారెక్టర్ కలెక్షన్ కింగ్ భక్తవత్సలం నాయుడు(మోహన్ బాబు). ప్రభాస్ - మోహన్ బాబు మధ్యలో వచ్చే సంభాషణలు, వాళ్ల కెమిస్ట్రీ, బ్రొమాన్స్ చాలా స్వీట్ గా ఉంటుంది. ఇంటర్వెల్ బ్లాకులో తనని చంపడానికి వచ్చిన ప్రభాస్ ని కొట్టి ప్రభాస్ స్పృహ తప్పి పడిపోయాక ప్రభాస్ ని చేతుల్లోకి తీసుకొని 'ఐ లవ్ యు రా సాలా' అంటాడు మోహన్ బాబు. పూరి మార్క్ బ్రోమాన్స్ అది!

బాక్సాఫీస్ దగ్గర జస్ట్ పాస్ మార్క్ తో బయటపడ్డ బుజ్జిగాడు చాలామంది ప్రభాస్ ఫ్యాన్స్ కి పర్సనల్ ఫేవరెట్! ప్రభాస్ క్యారెక్టర్, డైలాగ్స్, స్టైలింగ్, యాస కోసం రిపీట్ లో చూసుకునే సినిమా అది.

పూరికి మ్యూజిక్ అంటే ఇష్టం. పార్టీస్ లో కూడా మంచి మంచి మ్యూజిషియన్స్ ని పక్కన కూర్చోబెట్టుకొని వాళ్లు పర్ఫార్మ్ చేస్తుండగా అది వింటూ వైబ్ అవుతుంటాడు. అప్పుడప్పుడు మ్యూజిక్ డైరెక్టర్ల విషయంలో కొంచెం కొత్తగా ఆలోచిస్తుంటాడు. చక్రి మణిశర్మ అనే ఆస్థాన సంగీత దర్శకులుగా ఉన్నా కూడా అప్పుడప్పుడు సందీప్ చౌత లాంటి వాళ్ళతో కూడా సినిమాలు చేస్తుంటాడు. నిన్నే పెళ్ళాడుతా కి అసిస్టెంట్ డైరెక్టర్ కావడం వల్లనేమో. సందీప్ చౌతా మ్యూజిక్ అంటే మహా ఇష్టం పూరీకి. బుజ్జిగాడు సినిమాకి ఆయనే మ్యూజిక్ డైరెక్టర్. పాటలు ఆయనలాగే వెరైటీగా ఉంటాయి. ధడక్ దడక్ దిల్ డాన్సింగ్ డాన్సింగ్,చిట్టి ఆయరే,సూడు సూడులచ్చిమి సుబ్బలచ్చిమిలాంటి సాంగ్స్ కి తన మార్క్ వెస్ట్రన్ టచ్ ఇచ్చాడు సందీప్ చౌత.

ఒక సీన్ లో పేషెంట్ గా ఉన్న బుజ్జిగాడిని చంపడానికి బ్యాచ్ బ్యాచ్ వస్తుంది.అందులో ఒకడిని తన్ని,ఇప్పుడు మామూలుగా తన్నా..ఓసారి అందరూ నా షూ కేసి చూడండి. (షూ లో నుండి ఒక కత్తి ఓపెన్ అవుతుంది) నెక్స్ట్ ఎవడొస్తే వాడిని దీంతో తంతా అంటాడు." పూరిలోని ఆటిట్యూడ్‌కి పరాకాష్టబ ఆ సీన్.

నటీనటుల విషయానికొస్తే త్రిష ఫస్ట్ టైం పూరితో వర్క్ చేసింది, సంజనా అనే హీరోయిన్ ని కూడా ఇంటర్వ్యూ చేశారు ఈ సినిమాతో. సినిమాలో ఎమ్మెస్ నారాయణ గారి క్యారెక్టర్ హిలేరియస్‌గా ఉంటుంది. కొడుకు పారిపోయిన బాధని చూపిస్తూనే ఆయన కామెడీ పండించిన విధానం, ఎదిగొచ్చిన కొడుకు తిరిగి వచ్చిన తర్వాత ఆయన కళ్ళల్లో కనిపించే ఎమోషన్ ఒక నటుడిగా ఆయన ఏంటో మనకీ సీన్స్‌లో అర్థం అవుతుంది. నేను ఎక్కడో చదివినట్టు నాకు గుర్తు.నువ్వు మా బుజ్జిగాడివే

కదా అంటూ ఆయన ఏడ్చేసీన్లో ఆయన గ్లిజరిన్ లేకుండా ఏడ్చారట. అంత గొప్ప నటుడు ఆయన!

ప్రభాస్ అన్నది నిజమే! ఇండియాలో ఒకే ఒక రైటర్ కం డైరెక్టర్ జస్ట్ హీరో క్యారెక్టరైజేషన్ తో సినిమాకి పాస్ మార్క్ వేయించగలడు! పెట్ల పూరి జగన్నాథ్ ఆడి పేరు!

నేనింతే

పుడుతూనే ఉయ్యాల... నువ్వు పోతే మొయ్యాలా.... ఈ లోపే ఏదో చెయ్యాలా.. లైఫ్ లో ఏదైనా సాధించాలి అనుకునే వాళ్ళకి నేనింతే సినిమా ఒక టెక్స్ట్ బుక్. మీకు అతిశయోక్తి అనిపించినా ఇది నిజం. నేనింతే బాక్సాఫీస్ లెక్కల పరంగా ఫ్లాప్ అవ్వచ్చు. కానీ ఏదైనా సాధించాలి అనుకునేవాడిని రీఛార్జ్ చేయడంలో నేనింతే ఎప్పుడు హిట్టే!

మనందరం కలలు కంటుంటాం. ఆ కలతోనే ఈ సినిమా మొదలవుతుంది. దర్శకుడు అవ్వాలనుకుంటున్న హీరో సినిమా తీసినట్టు కల కంటూ ఉంటాడు. సినిమా చూసిన వాళ్ళందరూ బావుంది అంటారు కానీ ఒకడు వచ్చి సినిమా బొంగులా ఉంది అనడంతో ఉలిక్కిపడి లేస్తాడు హీరో. నిజమే!ఒక సినిమా వందకి వంద మందిని ఎప్పుడూ Entertain చెయ్యదు.అలా పచ్చి నిజంతో సినిమా మొదలు పెట్టాడు పూరి.

సినిమాల గురించి సినిమా కాబట్టి ఎక్కువమంది కనెక్ట్ అవ్వలేదేమో, సినిమాల గురించి సినిమా కాబట్టే నేను కనెక్ట్ అయ్యానో నాకు తెలియదు కానీ, సినిమా అనేది పక్కన పెడితే ఒక మనిషి క్యారెక్టర్ డెవలప్మెంట్‌కి నేనింతే సినిమా విపరీతంగా హెల్ప్ చేస్తుంది.

సినిమా వాళ్లు అనగానే ఒక రకమైన నెగిటివ్ ఫీలింగ్ తోచూస్తారు అంతా! బాగా లోకువ కూడా! నేనింతేలో విలన్ కూడా అంతే! సినిమా వాళ్ళు డబ్బులు ఇస్తే వస్తారంట కదా! అనే ఫీలింగ్‌లో ఉంటాడు.ఇదే ఫీలింగ్‌లో బయట చాలామంది మేధావులు ఉన్నారు. ఏ ప్రొఫెషన్ లోనైనా,మంచి, చెడు ఉంటాయి అని కొందరికి ఎందుకు అర్థంకాదో నాకు అర్థం కాదు.

సినిమా అనేది ఒక ప్రొఫెషన్. A PROFESSION WITH PASSION. ఒక ప్రొఫెషన్‌ని, ఒక జెండర్‌ని, ఒక కులాన్ని, ఒక మతాన్ని, ఒక గుంపుని జనరలైజ్ చేసే లుచ్చా మెంటాలిటీస్‌కి మన సొసైటీలో కొదవలేదు. ఇందులో విలన్ పాత్రని పూరి అలాంటి మెంటాలిటీ ఉన్న వాళ్ళని మైండ్లో పెట్టుకొని డిజైన్ చేశాడు.

ఈ సినిమాలో ముమైత్ ఖాన్ క్యారెక్టర్ రేప్‌కి గురైన తరువాత హాస్పిటల్ ముందు మీడియాతో మాట్లాడే సీన్ ద్వారా డైరెక్ట్ గా మీడియా ని ఓ రౌండ్ వేసుకున్నాడు పూరి. మీడియా వాళ్ళు రాసే గాసిప్స్, వాటి వల్ల హీరో, హీరోయిన్ల ఇళ్లల్లో జరిగే గొడవలు, పుకార్లని వక్రీకరించి మీడియా న్యూస్ ని కుక్ చేసి రాసే విధానాన్ని ఎండగట్టాడు పూరి. ఇప్పటికీ సోషల్ మీడియాలో ఇలాంటి మీడియాలు, వాటి వక్రీకరణలకు హద్దులు లేకుండా పోయాయి. సినిమా వాళ్ళ రంకు విషయాల మీదే సగం మీడియా బతుకుతుందని బాహాటంగానే తిట్టేశాడు పూరి!

ఇక సినిమా హీరోల కోసం ఫ్యాన్ వార్స్ చేసే వాళ్ళనీ,సినిమా చూడకుండానే రివ్యూ చదివి సినిమా కెళ్ళే వాళ్ళనీ ఇలా సినిమాకి తెలిసో తెలియకో డామేజ్ చేసే ఏ ఒక్క సెక్షన్‌ని వదలకుండా అందరి సరదా తీర్చేశాడు పూరి. అలా ఇండస్ట్రీలోని కొన్ని లొసుగుల్ని కళ్ళకి కట్టినట్టు చూపించాడు పూరి.

నేనింతే సినిమా అంతా ఒక ఎత్తు అయితే వేణుమాధవ్ గారి క్యారెక్టర్,ఆయన పర్ఫామెన్స్ ఇంకో ఎత్తు! ముఖ్యంగా సుబ్బరాజుకి కథ చెప్తానంటూ తమిళ్ డైరెక్టర్లాగా రెడీ అయ్యి వేణుమాధవ్ కథ చెప్పే సీన్ని ఇప్పటికీ తెలుగు సోషల్ మీడియా పేజీల్లో విపరీతంగా వాడుకుంటారు.

ఒక సినిమా పరాజయం పాలైతే అందరికంటే ఎక్కువగా అన్ని రకాలుగా నష్టపోయేది నిర్మాత! నిర్మాత అనేవాడు సినిమాని ఎంతగా

ప్రేమిస్తాడు, మంచి సినిమా తీయాలని ఎలా తాపత్రయపడతాడు, చివరిగా సినిమా పోతే ఉన్న ఇల్లు అమ్ముకోవడానికి కూడా ఎలా సిద్ధపడతాడులాంటి విషయాలు నేనింతే సినిమాలో షాయాజీ షిండే క్యారెక్టర్‌ని చూస్తే మనకు అర్థమవుతాయి.

"ఈ వయసులో కూడా మా రామానాయుడు గారు వైజాగ్ లో స్టూడియో కడుతున్నారంటే, డబ్బులు దొబ్బడానికి కాదురా! సినిమా అంటే ఫ్యాషన్, ప్రాణం"అంటూ షాయాజీ షిండే చెప్పే డైలాగ్ ప్రతి ఒక్క సినిమా వాడిని కదిలిస్తుంది.

ఇక నేనింతే సినిమాలో హీరో రవితేజ క్యారెక్టరైజేషన్ అల్టిమేట్. రెగ్యులర్ పూరీ హీరోలకి భిన్నంగా ఈ సినిమాలో రవితేజ నటించిన రవిపాత్ర ఉంటుంది. లైఫ్‌లో ఏదైనా సాధించాలి అనుకునే వాడికి ఏ రకమైన డైవర్షన్స్ ఉండకూడదు అనుకుంటాడు ఈ సినిమాలో హీరో. లైఫ్ అంటేనే పెయిన్ అని ఫీల్ అవుతాడు. లైఫ్‌లో ఏదైనా పీకితేనే పుట్టినరోజు చేసుకునే హక్కు మనకు వస్తుంది అని నమ్ముతాడు.తనని ఎందుకు విష్ చేయలేదు అని హీరోయిన్ అడిగినప్పుడు నువ్వేమైనా ఎలిజబెత్ రాణివా? అసలు ఏం పీకావని? అని అంటాడు.

డిప్రెషన్ లో ఉన్నప్పుడు శరీరం బలహీనపడుతుంది అలా బలహీన పడకూడదు శరీరం డిప్రెషన్ కిగురవకూడదు అంటూ మిట్ట మధ్యాహ్నం జాగింగ్ చేస్తాడు. అమ్మ,ఆళీ వీక్నెస్‌ల మీద కొట్టినా నిగ్రహాన్ని చెక్కుచెదరనివ్వడు. బ్యాలెన్ కోల్పోడు! తల్లి ఆరోగ్యం సరిగా లేని సమయంలో విలన్ ఎదురుపడితే వాడి కాళ్లు పట్టుకోడానికి కూడా వెనుకాడడు.

ఇక ప్రేమించిన అమ్మాయి లేచిపోదాం అంటూ వచ్చినప్పుడు ఈ సినిమాలో హీరో రియాక్ట్ అయిన విధానం అప్పటివరకు తెలుగు సినిమాలో

ఎప్పుడు రానిది ఇకపై ఉండబోనిది.డబ్బు, టైం, ప్రేమ వీటి గురించి ఆ క్యారెక్టర్ ఎక్స్‌ప్లెయిన్ చేసే విధానం అల్టిమేట్! అసలు రూపాయి సంపాదించ లేని ఏ ఎదవకీ ఐ లవ్ యు చెప్పే అర్హత లేదు అంటూ పూరి రాసిన డైలాగ్రవి ఖచ్చితమైన మనస్తత్వాన్ని తెలియజేస్తాయి.

హీరో మదర్ చనిపోయినప్పుడు ఒంటరిగా ఉన్న హీరో, హీరోని ఓదార్చడానికి వచ్చిన హీరోయిన్, ఆ సీన్‌లో హీరో రియాక్ట్ అయి

"ఏడవాలి అనిపిస్తే ఒక్కడినే ఏడుస్తాను ,ఒక్కోసారి ఆ ఏడుపు కూడా రాదు. లైఫ్‌లో ఏం జరిగినా యాక్సెప్ట్ అండ్ బి రెడీ అన్నట్టుగా ఉంటాను. నేనెప్పుడూ ఓదార్పు కోరుకోను" లాంటి డైలాగ్స్ కష్టతరమైన పరిస్థితుల్లో మనం ఎంత కఠినంగా ఉండాలో మనకు నేర్పుతాయి.

హీరో ప్రవర్తనతో విసుగుచెందిన హీరోయిన్ ఒక సీన్ లో చేయి కోసుకోవడానికి ట్రై చేస్తుంది.అప్పుడు హీరో "వరల్డ్ లోఅత్యంత ఖరీదైన మెషిన్ ఏంటో తెలుసా? మన బాడీ!"అంటాడు. నిజమే!కొన్ని కోట్లు పోసినా మన బాడీలో కంప్లీట్‌గా పాడైన భాగాలని మనం మళ్లీ మామూలు స్థితికి తెచ్చుకోలేం! ఇలాంటి నీతిని చాలా సింపుల్ గా హీరో తో ఒక్క మాటలో చెప్పిస్తాడు పూరి! అది, రైటర్ గా పూరీ కున్న కెపాసిటీ!

నేనింతే లో హీరో మిగతా పూరి సినిమాల్లో హీరో ఉన్నట్టుగా అల్లరి చిల్లరగా ఉండడు. ఆ క్యారెక్టర్ కి ఒక తాపత్రయం ఉంటుంది. దానిని రవితేజ పోషించిన తీరు అద్భుతం.అందుకేనేమో ఈ సినిమాకి రవితేజకి ఉత్తమ నటుడిగా నంది అవార్డు వచ్చింది.మిగతా దర్శకులతో పోలిస్తే పూరి హీరోలకి అవార్డులు రావడం చాలా తక్కువ.

"తుడుచుకుంటే పోతుందనుకుంటే నూటికి 99 సార్లు తుడుచుకోవ డానికి నేను రెడీ, కానీ నేనే పోతాను అనుకుంటే నువ్వు పోతావు"ఒక్క

డైలాగులో చెప్పాలంటే ఇది నేనింతేలో హీరో క్యారెక్టర్. తనలక్ష్యాన్ని చేరుకునే ప్రాసెస్‌లో దేనికైనా తలవంచడానికి రెడీ అవుతాడు రవి. కానీ తనుతీసిన సినిమాకి దర్శకుడిగా విలన్ పేరు వేయించుకున్నప్పుడు మాత్రం తిరగబడతాడు. పూరి హీరోల్లో మోస్ట్ సిన్సియర్ అండ్ హానెస్ట్ క్యారెక్టర్ నేనింతేలో రవి!

ఈ సినిమాలో రవి క్యారెక్టర్ రియాక్ట్ అయ్యే విధానం నెక్ట్ లెవెల్. "నా ఫ్రెండ్‌ని ఎందుకు కొట్టావురా? "అని విలన్ రవిని కొట్టడానికి వచ్చినప్పుడు రవి అతన్ని ఒక్క సెకండ్ ఆపి, "మీ ఫ్రెండ్ ని కొట్టినందుకు వచ్చాను అన్నావు కదా! కొట్టు! కానీ నువ్వు తప్ప వేరే ఎవ్వరు నా మీద చేయి వేసినా నేను ఒప్పుకోను. (అప్పటికే తనని వెనుక నుండి కొట్టిన ఒకడి వైపు వేలు చూపిస్తూ) ముఖ్యంగా నువ్వు. అడ్వాన్స్ అయిపోయావు ఇంకెప్పుడూ అలా కొట్టకే "అంటాడు.ఇంటర్వెల్ ఫైట్ అంతా విలన్తో రవి దెబ్బలు తింటూనే ఉంటాడు.కానీ తనని కొట్టడానికి వచ్చినమిగతా రౌడీలని మాత్రం తాట తీస్తాడు.అలా ఒక రౌడీని తంతూ "తూ మార్ అన్న"అనడం పూరి హీరో తిక్కకి నిదర్శనం.అందర్నీ కొడుతున్నావ్ నన్ను ఎందుకు కొట్టడం లేదు రా? రెస్పెక్ట్ ఆ ?అని విలన్ అడిగినప్పుడు. అవునన్నా అంటూనేఅదే విలన్ కి లాస్ట్ లో దంకీ ఇస్తాడు.సంధ్య జోలికొస్తే చంపేస్తానని నీ ఫ్రెండ్ కి చెప్పు అంటాడు.అది విని కోపంతో ఎదురొస్తున్న విలన్‌ని లాగిపెట్టి ఒకటి ఇచ్చి "రెస్పెక్ట్ ఆ, తొక్క! రోడ్డు మీద పెంటను తీసుకొని రాసుకోవడం ఇష్టం లేక ఆగా. నీకు రెస్పెక్ట్ ఏంట్రా!" అనడంతో ఆ ఫైట్ ఎండ్ అవుతుంది.రవి క్యారెక్టర్ ని బ్యాలెన్స్ చేస్తూనే పూరి మార్క్ మసాలాలనుదిట్టంగా దట్టించిన ఇంటర్వెల్ అది.

ఈ సినిమాలో హీరోయిన్ క్యారెక్టర్ ఇండస్ట్రీలో ఆడవాళ్ళ కష్టాలను, బాధలను, వాళ్ళు ఎదుర్కొనే సమస్యలను ప్రతిబింబిస్తుంది. ప్యాషన్ తో

ఇండస్ట్రీకి వచ్చి, కనుపు కాలి కేవలం ఆకలి వల్ల ఎంతోమంది అమ్మాయిలు ఇండస్ట్రీలో ఇష్టం లేని పనులను చేయడం, రకరకాల ఎదవలతో డీల్ చేయాల్సి రావడం ఈ క్యారెక్టర్ ద్వారా మనకు క్లియర్‌గా ప్రెసెంట్ చేస్తాడు పూరి. మొదటి సినిమానే అయినా శియ ఈ క్యారెక్టర్ లో అద్భుతంగా నటించింది. కానీ తర్వాత ఎందుకో ఆవిడకి అంత మంచి ఛాన్సులు రాలేదు మరి.

ఇక ఈ సినిమాలో బ్రహ్మానందం పోషించిన ఇడ్లీ విశ్వనాథ్ క్యారెక్టర్ పూరి తనకు తానుగా తన మీద వేసుకున్న సెటైర్. పూరి జగన్నాథ్ కి పేరడీగా ఇడ్లీ విశ్వనాథ్ అని ఆ క్యారెక్టర్‌కి నామకరణం చేశాడు. కొంతమంది దర్శకులు హీరోయిన్లతో ఎలా ఉంటారో, వాళ్లని బుట్టలో వేసుకోవడానికి ఎన్ని తంతాలు పడతారో,తమకు హీరోయిన్ కి మధ్య ఏదో ఉంది అని జనాలు అనుకోవాలని ఎన్ని వేషాలు వేస్తారో అవన్నీ ఇడ్లీ విశ్వనాథ్ క్యారెక్టర్ ద్వారా జనానికి అర్థమయ్యేలా చేశాడు పూరి.

మ్యూజిక్ విషయానికి వస్తే చక్రి కంపోజ్ చేసిన కృష్ణ నగరే మామ అనే సాంగ్ ఇప్పటికీ కృష్ణానగర్‌లో ఉండే సగం మందికి కాలర్ ట్యూన్. ఈ రోజుల్లో కూడా కృష్ణానగర్ లో పొద్దుపొద్దున్నే మోగే పాట అది.ఆ పాట అంతమందికి అంతలా కనెక్ట్ అవ్వడం వెనుక మాక్సిమం క్రెడిట్ మనం భాస్కరభట్ల గారికి ఇవ్వాలి.సినిమా వాడి పెయిన్‌ని, స్ట్రగుల్ ని,కష్టాలని, కన్నీళ్ళని,చిన్న చిన్న సంతోషాలతో సినిమా వాళ్లు మురిసిపోయే విధానాన్ని అద్భుతంగా రాశారాయన.ఆ పాటలోని "సరదాకి మీరంతా మా సినిమాలే చూస్తారండి అయినా మేమంటే ఓ చిన్న చూపులేండి"లాంటి లైన్ రాసిన ఆయన పెన్నుకు వందనం.

ఏక్ నిరంజన్

అమ్మా, నాన్న ఉన్న తెలుగు రాష్ట్రాల యూత్ అంతా అమ్మా లేదు, నాన్న లేడూ, అక్కా, చెల్లి, తంబీలు లేరు ఏక్ నిరంజన్ అంటూ పాట పాడుకుంటూ తిరుగుతున్న రోజులవి. అప్పట్లో ఆ పాట అంత పెద్ద హిట్ మరి!

మీ సినిమాల్లో హీరో ఎందుకు ఎప్పుడూ అనాధగా ఉంటారు అని ఒక ఇంటర్వ్యూలో పూరి జగన్నాథ్ ని యాంకర్ ప్రశ్నించగా, ఎవరు తోడు లేని వాళ్ళు చాలా పవర్ ఫుల్ గా ఉంటారు, హీరోలని అలా చూపించడం నాకు ఇష్టం అని పూరి ఆన్సర్ ఇచ్చాడు. హీరోలని అనాధలుగా చూపించే పూరి 'అనాధ'త్వం పీక్‌కి తీసుకెళ్లిపోయిన సినిమా ఏక్ నిరంజన్!కాకపోతే ఇందులో హీరో తల్లి తండ్రి ఉన్న అనాధ.

ఇందులో హీరో తన చిన్నతనంలోనే తనని తన తల్లిదండ్రుల దగ్గర్నుంచీ వేరు చేసిన ఒక ఆకు రౌడీని, పోలీసులకు పట్టిస్తాడు. అలాపట్టించినందుకు పోలీస్ కానిస్టేబుల్ పిల్లాడిగా ఉన్న హీరో చేతిలో ఒక రూపాయి పెడతాడు. క్రిమినల్స్ ని పట్టిస్తే పోలీసులు డబ్బులు ఇస్తారు అన్న విషయం ఆ రోజుతో ఆ పిల్లాడికి అర్థమవుతుంది. అప్పటి నుండి ఆ పిల్లాడు క్రిమినల్స్ కోసం పరుగు మొదలు పెడతాడు. BOUNTY HUNTER గా తన కోసం తానే ఒక ఉద్యోగం క్రియేట్ చేసుకుంటాడు. అలా BOUNTY HUNTING అనే కాన్సెప్ట్ ని తెలుగు సినిమాకి ఏక్ నిరంజన్ ద్వారా మొదటిసారి పరిచయం చేశాడు పూరి.

పూరి అన్ని సినిమాల్లో లాగానే ఈ సినిమాల్లో కూడా హీరోకి ఒక క్యారెక్టరైజేషన్ ఉంటుంది. తనకి ఎవరూ లేరు అని బాధపడుతూనే తన

ఏకాకి తనాన్ని "అమ్మా లేదు, నాన్న లేడు అక్కా, చెల్లి, తంబీలు లేరు ఏక్ నిరంజన్" అంటూ ఎంజాయ్ చేస్తుంటాడు . తను పోలీసులకు పట్టించిన రౌడీలు రిలీజ్ అయ్యి తనని తిట్టడానికి ఫోన్ చేస్తే దమ్ముంటే కాసేపాగి ఫోన్ చెయ్ అంటాడు. ఎందుకంటే తను మాట్లాడడానికి కూడా ఎవరూ లేని ఒక అనాధ తను. తనకి మాత్రం ఫోన్ ఎవరు చేస్తారు ఇలాంటి ఎదవలు తప్ప అనే ఫీలింగ్ ఆడిది. తన తల్లి, తండ్రి ఎవరో తెలుసుకోవడానికి తపిస్తుంటాడు. తనని ఎత్తుకొచ్చిన వీధి రౌడీకి షెల్టర్ ఇచ్చి మూడు పూటలా మేపుతుంటాడు.

అన్ని సినిమాల్లో లాగానే ఈ సినిమాలో కూడా పూరి డైలాగ్స్ బాగుంటాయి.

"నేను కొడితే మామూలుగా ఉండదు గుర్తుకొచ్చినప్పుడల్లా తలుచుకొని తలుచుకొని ఏడుస్తావ్"

"రూల్స్ మాట్లాడేటప్పుడు మాత్రం ఇండియాలో అందరికీ ఇంగ్లీషు వచ్చేస్తదే !"

రౌడీకి సాలిడ్ గా ఒక్కటిచ్చి, "నన్ను ఇలా కొట్టే దమ్ము ఎవరికైనా ఉందా? లేకపోతే నేనే మళ్ళీ ట్రై చేయాలా?

"హీరోయిన్ ని "ఐ లవ్ యు చెప్పు, నువ్వు ఒక్కసారి ఐ లవ్ యు చెప్తే చచ్చిపోతా" అని అడుక్కుంటూ, హీరోయిన్ ఐ లవ్ యు అనగానే, "పోతాంలే ఈరోజు రేపో! పోకుండా ఎప్పుడు ఇలాగే ఉంటామా!" లాంటి డైలాగ్స్ బాగుంటాయి.

ఏడుపుని కేవలం ఆడవాళ్ళకే పరిమితం చేసిన సొసైటీ మనది. మగాడు ఏడుస్తుంటే "ఆడపిల్లలా ఏడుస్తారా ?" అంటారు. అర్ధరాత్రి ఆడవాళ్లు తిరిగే గాంధీజీ చెప్పిన స్వాతంత్రం పక్కనపెడితే, మిట్ట మధ్యాహ్నం మగాడికి ఏడ్చే స్వాతంత్రం కూడా లేదు మన దేశంలో! ఈ

సినిమాలో హీరోయిన్ హీరోని ప్రేమిస్తున్నాను అని చెప్పినప్పుడు హీరో ఎమోషనల్ అయిపోయి ఏడుస్తాడు. అప్పుడు హీరోయిన్ ఏడ్చే మగాళ్ళని నమ్మకూడదంటారు అంటుంది.ఎవడు చెప్పాడు? చెప్పు తీసుకొని కొట్టాలి! బాధేస్తే ఏడవరా? అని బదులిస్తాడు హీరో.అలా ఏడుపుని ఆడవాళ్ళకే అంకితం చేసిన సమాజం మీద పూరి వేసిన సెటైర్ అది!

ఇక అప్పటివరకు హీరో క్యారెక్టరైజేషన్‌ని హైలైట్ చేస్తూ వచ్చిన పూరి ఈ సినిమాతో విలన్ క్యారెక్టర్‌ని హైలైట్ చేయడం స్టార్ట్ చేశాడు. ఇందులో సోనూసూద్ క్యారెక్టర్ శాడిజానికి పరాకాష్ట! సోనూసూద్ - బ్రహ్మాజీ మధ్య వచ్చే సీన్లు కొంచెం కొత్తగా, కొంచెం వింతగా, కొంచెం నవ్వించేలా ఉంటాయి.అమ్మాయిల్ని తెచ్చుకునే అలవాటున్న విలన్, బెడ్ రూమ్‌లో సృష్టి కార్యం వెలగబెడతాడు అనుకుంటే ఆ అమ్మాయిని చిత్రవధ చేసి చంపుతాడు.

ఒక సీన్ లో బ్రహ్మాజీని కాల్చి "నేను నీ మీద కోపంగా ఉన్నానా? ప్రేమగా ఉన్నానా?" అని అడుగుతాడు "చాలా కోపంగా ఉన్నావు" అని బ్రహ్మాజీ బదులిస్తాడు. "కోపంగా ఉంటే గుండెల మీద కాల్చేవాణ్ణి. ప్రేమతో ఉన్నాను కాబట్టి కాలి మీద కాల్చాను ఐ లవ్ యూ బ్రహ్మాజీ" అంటాడు.

హీరో కంటే విలన్ క్యారెక్టర్ మీద ఎక్కువ కాన్సన్ట్రేట్ చేయడం వలనో, లేదా ప్రేక్షకులు ఇంకా ఎక్కువ ఎక్స్పెక్ట్ చేయడం వలనో తెలియదు గాని ఏక్ నిరంజన్ బాక్సాఫీస్ మీద పెద్దగా ప్రభావం చూపించలేదు. కానీ తెలుగు సినిమాల్లో హీరో క్యారెక్టర్‌కి బౌంటి హంటింగ్ లాంటి టచ్ ఇచ్చిన మొదటి సినిమాగా ఏక్ నిరంజన్ మిగిలిపోతుంది.

గోలీమార్

ఏదో చిల్లర గొడవలో బుక్ అయ్యి పోలీస్ స్టేషన్ లో ఉన్నాడు పూరి. ఎస్.ఐ కోసం వెయిటింగ్. ఎస్సై వచ్చాడు. పూరిని దగ్గరికి పిలిచి నీ పేరు ఏంటని అడిగాడు. పేరు చెప్పే లోపే చెంప పగలగొట్టాడు. "వెళ్లి ఏదైనా పని చేసుకోరా" అని తిట్టి పంపించేశాడు. బుద్ధుడికి బోధి చెట్టు,పూరికి పోలీస్ స్టేషన్. దెబ్బకు థింకింగ్ మారిపోయింది. పోకిరి 200 డేస్ ఫంక్షన్‌కి అదే ఎస్.ఐ, ఎ.సి.పి హోదాలో చీఫ్ గెస్ట్‌గా వచ్చాడు.

అందుకేనేమో పోలీసులు అంటే పూరీకి కొంచెం ప్రేమ ఎక్కువ. ఛాన్స్ దొరికినప్పుడల్లా వాళ్ళని చాలా పవర్ ఫుల్ గా ప్రజెంట్ చేయడం అలవాటు. పోకిరి తర్వాత మళ్లీ పోలీస్ స్టోరీ చేయలేదు పూరి. చాలా రోజుల తర్వాత చేయాలి అనిపించింది. ఎన్కౌంటర్ స్పెషలిస్ట్ దయానాయక్ ప్రేరణతో ఓ కథ రాసుకున్నాడు పూరి. దాన్ని బయటికి తీశాడు. "గోలీమార్" గా నామకరణం చేశాడు. గోలి దించాలని డిసైడ్ అయిపోయాడు. కథ రెడీ. ఇప్పుడు పూరీకో గోలి కావాలి. అంటే బుల్లెట్ లాంటి ఒక యాక్టర్ కావాలి. గోపీచంద్ గుర్తొచ్చాడు.

రిజల్ట్ సంగతి అటు ఉంచితే గంగా రామ్ పూరి పెన్ను నుంచి బయటికి వచ్చిన వన్ ఆఫ్ ద మోస్ట్ పవర్ఫుల్ క్యారెక్టర్! దయానాయక్‌ని ఇన్స్పిరేషన్‌గా తీసుకోవడం వల్లనో ఏమో కానీ గోపీచంద్ లైవ్ వైర్‌లా ఉంటాడు ఈ సినిమాలో!

చిన్నప్పటి నుండి పోలీసు ఉద్యోగం మీద పిచ్చి ప్రేమ పెంచుకున్న హీరో, పోలీస్ అయ్యాక ఎదుర్కొన్న పరిస్థితులు, అధికారుల కుట్రతో ఒక క్రిమినల్‌గా చిత్రీకరించబడి చివరికి ఆ పోలీస్ డ్రెస్ తీసేయాల్సి వచ్చిన

పరిస్థితుల్లో తను ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నాడు? తనని మోసం చేసిన వాళ్ల మీద ఎలా పగ సాధించాడు? అన్నది గోలీమార్ కథ!

పోలీసువి పోలీసులా ఫీలవ్వు . హీరోలా కాదు అని ఎ.సి.పి అంటే "నాకు మాత్రం పోలీస్ అంటే హీరోనే సార్" అంటాడు గంగారాం! తన గురించి శాటిలైట్ ఫోన్లో 'కార్టూన్' అని మాట్లాడుకుంటున్న ఇద్దరిలో ఒకరి దగ్గరికి కాల్ కట్ అయ్యేలోపు వెళ్లి, వాడిని లాగిపెట్టి కొట్టడం ఇందులో గంగారం ఆటిట్యూడ్ కి నిదర్శనం! ఇవన్నీ ఒక ఎత్తైతే, గంగారాం క్యారెక్టర్ విలన్ కి ఇచ్చే వార్నింగ్ ఇంకో ఎత్తు. ఆ సీన్లో గోపీచంద్ పర్ఫామెన్స్, పూరి డైలాగ్స్ డైనమైట్లలా పేలతాయి. మోస్ట్ అండర్ రేటెడ్ ఇంటర్వెల్ అది.

పోకిరి తర్వాత పూరి తీసిన ప్రతి సినిమాని పోకిరితో కంపేర్ చేయడం మొదలుపెట్టారు ఆడియన్స్!గోలీమార్‌ని కూడా అలా కంపేర్ చేసి అటకెక్కించారేమో అనిపిస్తుంది నాకు. పోకిరిలో రౌడీగా ఉన్న వ్యక్తి పోలీస్ అవుతాడు. గోలీమార్ లో పోలీస్ గా ఉన్న వ్యక్తి రౌడీ అవుతాడు అంతకుమించి ఇంకేం లేదు అని గోలీమార్ సినిమా విషయమై నాతో ఒకరు ఆ టైంలో చెప్పినట్టు గుర్తు!

ఈ పోకిరితో పోల్చడం అనే గోల ఎంతవరకు వెళ్లిందంటే పూరి తనకు తాను ఒకరోజు పోకిరి స్పెషల్ స్క్రీనింగ్ వేసుకొని చూసేంతవరకు! అలా పోకిరి మళ్లీ చూసుకున్నాక అసలు తనకు ఏమీ అర్థం కాలేదు అని పూరి ఒక ఇంటర్వ్యూలో చెప్పడం కొసమెరుపు!

ఇక గోలీమార్ లో ఇంకో రెండు క్యారెక్టర్స్ నాకు చాలా నచ్చుతాయి. హీరోయిన్ ప్రియమణి, మరోటి ఎమ్మెస్ నారాయణ. ఈ రెండు క్యారెక్టర్స్‌ని పూరి భలేగా డిజైన్ చేశాడు అనిపిస్తుంది.

ఇందులో హీరోయిన్‌కి తన కూతురు పేరు అయిన పవిత్ర అనే పేరు పెట్టుకున్నాడు పూరి.ప్రియమణి ఫస్ట్ టైం తనకు తానుగా డబ్బింగ్

చెప్పుకున్న సినిమా కూడా ఇదే. హీరో హీరోయిన్‌ని చూసే సీన్ని తెలుగు సినిమాల్లో ఎంత రొమాంటిక్‌గా చూపిస్తారో మనకు తెలుసు. కానీ దానికి భిన్నంగా ఈ సినిమాలో గోపీచంద్ మొదటిసారి ప్రియమణిని చూసే సీన్, రియాలిటీకి చాలా దగ్గరగా ఉంటుంది.వర్క్ స్ట్రెస్‌లో ఉన్న హీరోయిన్ ఫోన్ మాట్లాడుతూ పోలీస్ జీప్ ని కాలితో తన్నడం, హీరోకి కోపం రావడం ఇది ఈ సినిమాలో వీళ్ళ ఫస్ట్ ఇంటరాక్షన్.

ఇక ఎమ్మెస్ నారాయణ క్యారెక్టర్ విషయానికొస్తే తరతరాలుగా మనం చూస్తున్న సినిమాల్లో అనాధగా ఉన్న హీరోని ఎవడో ఒకడు ఆదుకుంటాడు. కానీ ఇందులో ఎమ్మెస్ నారాయణ అలా కాదు. హీరోని పదేపదే చీదరించుకుంటాడు. కానీ హీరో మాత్రం బాబాయ్ బాబాయ్ అంటూ తన చుట్టూనే తిరుగుతుంటాడు. తను పెట్టిన అనాధాశ్రమాన్ని ఆ బాబాయ్ తోనే ఓపెన్ చేయిస్తాడు.వేరే ఎవరు ఈ సీన్ రాసినా కూడా ఆ అనాధాశ్రమం ఓపెనింగ్ సీన్‌లో బాబాయ్ క్యారెక్టర్ ఎమోషనల్ అవుతుంది.కానీ పూరి రాసిన ఈ సీన్లో ఎమ్మెస్ నారాయణ క్యారెక్టర్ ఎమోషనల్ అవ్వడం పక్కన పెడితే హీరోని కసురుతూ ఉంటాడు. అలా కాస్త డిఫరెంట్‌గా ఉండడం వల్లనేమో గోలీమార్‌లో ఎమ్మెస్ నారాయణ క్యారెక్టర్ నాకు చాలా నచ్చుతుంది.

ఇందులో ప్రియమణి, గోపీచంద్ లవ్ ట్రాక్ వాళ్లిద్దరి మధ్య సంభాషణలు స్వీట్ గా ఉంటాయి. ఎన్కౌంటర్ జరుగుతుండగా ప్రియమణి కనపడడం, గన్ తీసి ఇవ్వమంటే ఇవ్వకపోవడం, ప్రియమణిని లాగిపెట్టి ఒకటి ఇచ్చాక పర్లేదు కావాలంటే ఇంకోటి కొట్టు అన్నప్పుడు, హీరో కొట్టడం దానికి ప్రియమణి రియాక్షన్,తర్వాత మందుసాంగ్, చచ్చేవరకు నాతో ఉండరా అని ప్రియమణి చెప్పే సీన్,ఇలా ప్రతి సీన్ బాగుంటుంది. వాళ్ళిద్దరికీ కెమిస్ట్రీ బాగా పండింది.

చాలా గ్యాప్ తర్వాత పూరితో పని చేసినందుకో ఏమో కానీ ఈ సినిమాకి చక్రి బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అద్భుతంగా ఇచ్చాడు. "గుండెల్లో ఏదో సడి", "మగాళ్ళు వట్టి మాయగాళ్ళే "లాంటి హిట్ సాంగ్స్ కూడా ఇచ్చాడు.

హీరోని లాకప్ లో ఉంచిన సీన్ లో, క్లైమాక్స్ లో హీరో విలన్ ఎదురుపడ్డ సీన్లో, హీరో క్యారెక్టర్ ఎదుటి వాళ్ళని Manipulate చేసే విధానం, ఆ సీన్స్ లోని డైలాగ్స్ అదిరిపోతాయి.

" నువ్వా డాన్? నేనా? సాలే"

" ఉన్ లోగోకు బి దమ్ కి దేనా పడతా హాయ్ సార్"

"నువ్వు నాకు వార్నింగ్ ఇవ్వడం, నేను నీకు వార్నింగ్ ఇవ్వడం కాదు ఎదురు పడితే కాల్చేసుకోవడమే. గోలి నీకైనా దూరాలి నాకైనా దూరాలి.

"పది మందిని మోసం చేస్తే ఎంతో కొంత బాగుపడతావ్, నిన్ను నువ్వు మోసం చేసుకుంటే సంక నాకి పోతావ్!"లాంటి డైలాగ్స్ ఇప్పటికీ మనకి ఎక్కుతాయి. పావలా శ్యామల కామెడీ ట్రాక్ ఇప్పటికీ సోషల్ మీడియాలో ట్రోల్స్ కి వాడతారు.

అలా అన్నీ బాగున్నా కూడా హై ఎక్స్పెక్టేషన్స్ వల్ల గోలీమార్ అంచనాలను రీచ్ అవ్వలేకపోయింది అని చెప్పాలి. కానీ పూరి కెరియర్లో, రైటింగ్ పరంగా గోలీమార్ ఒక స్పెషల్ ఫిలిం.

బుల్లెట్ గురితప్పొచ్చు, కానీ స్పీడ్ తగ్గదు. పూరి కూడా అంతే!

నేను నా రాక్షసి

అదేదో సినిమాలో త్రివిక్రమ్ రాసినట్టుగా "ఇందులో ఏముందిరా సెక్స్ అప్పీలు?" అన్నట్టు "నేను నా రాక్షసి లో ఏముంది రా అంత పవర్ ఫుల్ అప్పీలు?" అనే డౌట్ మీకు రావచ్చు.

పూరి చాలా సినిమాలు తీశాడు. అందులో చాలా పవర్ ఫుల్ హీరో క్యారెక్టర్లు ఉన్నాయి. వాటితో పోలిస్తే నేను నా రాక్షసిలో రానా ప్లే చేసిన క్యారెక్టర్ లో ఆటిట్యూడ్, ఆ పవర్ కొంచెం తక్కువే కానీ యాటిట్యూడ్ ఉన్న పూరి హీరోలకి ఏమాత్రం తీసిపోని విధంగా ఈ సినిమాలో ఒక క్యారెక్టర్ ఉంటుంది. ఆ క్యారెక్టర్ గురించి చెప్పడానికి మాత్రమే నేను ఈ సినిమా ప్రస్తావన తీసుకొచ్చి మరీ రాస్తున్నాను. ఆ క్యారెక్టర్ పేరు సిరి.

హీరో ఎదురింట్లో ఉంటుంది ఈ ఆరేడేళ్ల పాప. తనకు తానుగా వచ్చి హీరోని డార్లింగ్ అని పిలిచి మరీ పరిచయం చేసుకుంటుంది. ఏది అనిపిస్తే అది మాట్లాడేస్తుంది. ఒక రోజు హీరో తో కూర్చుని ఉండగా ఆ పిల్ల ఫాదర్ వచ్చి "టాబ్లెట్స్ వేసుకోలేదా సిరి? అని తిడతాడు" అప్పుడు హీరోకి తెలుస్తుంది ఆ అమ్మాయి క్యాన్సర్‌తో బాధపడుతుంది ఇంకా ఎక్కువ రోజులు బతకదు అని.

చనిపోతున్నాను అని తెలిసినా కూడా ఆ పిల్ల ముఖంలో కించిత్ శోకం కానీ, భయం కానీ ఉండదు. ఫ్రీ బర్డ్‌లా తిరుగుతూ ఉంటుంది. నాలుగైదు బొమ్మలు చుట్టు పెట్టుకొని ఆడుకుంటూ ఉంటుంది. మనలో చాలామంది కష్టాలు వచ్చినప్పుడల్లా చచ్చిపోదాం అనుకుంటాం. ప్రేమించిన వాళ్ళు ఏదో చెయ్యగానే ఆ కత్తి ఎక్కడ... ఈ బ్లేడ్ ఎక్కడ.....అని వెతుకులాట మొదలు పెడతాం. పచ్చిగా చెప్పాలంటే మనలో చాలామంది పిరికి

వెధవలం. ఎవడి కష్టం వాడికి నొప్పి గానే ఉంటుంది. మీ కష్టం గురించి నేను మాట్లాడితే మీకు కూడా నొప్పి వస్తుందని నాకు తెలుసు. కానీ మీలో ఎవరికైనా చావాలి అనిపించినప్పుడు మాత్రం ఒకసారి ఆ సినిమా ఓపెన్ చేసి ఆ పిల్ల ఉన్న సీన్స్ చూడండి. మీకు బ్రతకాలి అనిపించకపోతే నన్నడగండి. ఇన్ని హీరో క్యారెక్టర్స్ క్రియేట్ చేసిన పూరీకి ఎప్పుడూ థాంక్స్ చెప్పాలి అనిపించలేదు నాకు. కానీ ఈ పాప క్యారెక్టర్ రాసినందుకు మాత్రం పూరికి మనస్ఫూర్తిగా నా "థాంక్స్"

ఒక సీన్ లో వెనీస్ అంటే తనకు చాలా ఇష్టం అనీ, చచ్చేలోపు ఆ ప్లేస్ చూడాలి అని ఆ పాప హీరో తో అంటుంది. హీరో ఎమోషనల్ అయిపోయి నువ్వు చస్తావని ఎవరు చెప్పారు అని అడుగుతాడు. అప్పుడు ఆ పాప "నువ్వు ఇక్కడే ఉండిపోతావా? ఎవ్వరూ ఉండరు ఇక్కడ" అంటుంది. నిజమే!మనం ఇక్కడ ఉండిపోవడానికి రాలేదు. నా చిన్నప్పుడు మా ఊర్లో ఓ వీడియో గేమ్ పార్లర్ ఉండేది. 20 రూపాయలు ఇస్తే ఒక గంట అందులో ఆడుకోవచ్చు. అలా మనము ఓ 60 ఏళ్లు భూమి మీద ఆడుకోడానికి వచ్చాం అంతే!ఆడుకున్నాక అన్నీ మూసుకుని మట్టిలోకి వెళ్ళిపోవాలి! ఇంత లోతైన ఫిలాసఫీని ఒక చిన్న పాప క్యారెక్టర్ తో పూరి చెప్పించడం, అలా చెప్పించాలి అనే థాట్ రావడంనిజంగా గ్రేట్!అందుకే రెగ్యులర్ పూరి సినిమాల్లో హీరోకి ఏమాత్రం తగ్గకుండా సిరి క్యారెక్టర్ గురించి రాస్తున్నాను.

నేను నా రాక్షసి ఒక లవ్ స్టోరీ.చావాలి అనుకున్న హీరో హీరోయిన్ని చూసి చివరి క్షణంలో చావుని పోస్ట్ పోన్ చేసుకుంటాడు. చావడానికి మాత్రమే బతుకుతూ, హీరో తన కోసం చావడానికి సిద్ధపడితే తప్ప ఆడు దీన్ని ప్రేమిస్తున్నాడు అని నమ్మలేని హీరోయిన్. వీటి మధ్యలో ఆత్మహత్యలు,వాళ్ల చావు గోలలు.అందుకే బాక్స్ ఆఫీస్ దగ్గర ప్రేక్షకులు ఈ సినిమాని చంపేశారు.

బుడ్డా హోగా తేరా బాప్

డైరెక్టర్ అయ్యాక సినిమాలు చూడడం పూర్తిగా తగ్గించేశాడు పూరి. హాలీవుడ్ సినిమాలు మాత్రమే చూడడం లేదా తను వర్క్ చేసే హీరో అంతకుముందు చేసిన చివరి సినిమా చూడడం అలవాటు. అలా ఓ ఇంగ్లీష్ సినిమా చూస్తుండగా ఆ సినిమా విపరీతంగా నచ్చేసింది పూరికి. వెంటనే దాన్ని అమితాబ్ బచ్చన్ తో రీమేక్ చేయాలి అనిపించింది. రామ్ గోపాల్ వర్మకి కాల్ చేశాడు. "ఒక ఇంగ్లీష్ సినిమా అమితాబ్ తో రీమేక్ చేద్దామనుకుంటున్నా" అన్నాడు పూరి. రీమేక్ ఎందుకు నువ్వు సొంత కథలు రాయలేవా? అన్నాడు RGV. రాయగలను అంటూ పూరి సమాధానం. రాయి అంటూ మొహం మీద ఫోన్ పెట్టేసాడు రామ్ గోపాల్ వర్మ. పూరికి మండింది.

అమితాబ్ కోసం కద రాయాలి కానీ ఆయనకి ఏజ్ అయిపోయింది. పచ్చిగా చెప్పాలంటే ఆయన ముసలివాడు అయిపోయాడు. దాన్ని థీమ్ గా తీసుకున్నాడు పూరి. సినిమాలో అమితాబ్ ని"రేయ్ ముసలోడా" అని ఎవడన్నా కూడా 'నీ అబ్బ ముసలోడేమో నేను కాదు" అన్నట్టుగా ఉంటుంది అమితాబ్ కౌంటర్. అమితాబ్ ని దృష్టిలో పెట్టుకొని పూరి రాసిన ఫస్ట్ డైలాగ్ "నేను చస్తే బుల్లెట్ వల్లే చస్తాను! బీపీ, షుగర్ల వల్ల కాదు". అలా వారంలో కథ ఫినిష్ చేశాడు పూరి.

ముందు రాముని కలిసి స్క్రిప్ట్ చెప్పాలి అనుకొని రాముని మీట్ అయ్యాడు. కానీ పూరిని కలవగానే కథ కూడా వినకుండా నేరుగా అమితాబ్ దగ్గరికి తీసుకెళ్లాడు ఆర్జీవి.

అసలు తను వినని కథ గురించి అమితాబ్ ముందు గొప్పలు చెప్పడం, గప్పాలు కొట్టడం మొదలు పెట్టాడు ఆర్జీవి. అమితాబ్ కథ

చెప్పమన్నాడు. వర్మ ఎదురుగా ఉంటే తను కథ చెప్పను అన్నాడు పూరి. ఎందుకు అని అమితాబ్ అడగగా, ఒక్క ముదురునైతే మేనేజ్ చేయగలను కానీ ఇద్దరు ముదురులను మేనేజ్ చేయలేను. అందుకే మీకు ఒక్కరికే చెప్తాను అన్నాడు పూరి. వర్మ వాకౌట్! అప్పుడు అమితాబ్ 'చెప్పు నా క్యారెక్టర్ ఎలా ఉంటుంది?' అని అడగగా దీవార్ లో యాంగ్రీ యంగ్ మాన్ లా ఎలా ఉంటారో అలా ఉంటుంది. అలా క్యారెక్టర్ గురించి చెప్తూ కథ మొదలుపెట్టి పూర్తి కథ చెప్పేశాడు పూరి. వర్మ వాకిన్.

వర్మని చూసిన అమితాబ్ అంతా బానే ఉంది కానీ అంటూ స్క్రిప్ట్ విషయంలో ఒక డౌట్ అడగబోయాడు. అమితాబ్ మాటలకి వర్మ అడ్డుపడుతూ'సర్కార్, ఫర్ సపోజ్ ఈ సినిమా పోయిందంటే అమితాబ్ వాల్యూ ఏమైనా పడిపోతుందా? సినిమా పెద్ద బ్లాక్ బస్టర్ అయింది! మీరు ఇంకా ఎదగాల్సిన ఎత్తేమైనా ఉందా?వాడేదో మీ ఫ్యాన్ సర్కార్. వాడు మీతో సినిమా చేద్దాం అనుకుంటున్నాడు. వాడొచ్చి కథ చెప్తే మీరేంటి సర్కార్ అసలు ఇదంతా? ఇదంతా నాకు నచ్చలేదు, నేను వెళ్ళిపోతా' అని చెప్పేసి లేచి పూరీ ని తీసుకొని టక్కుమని వెళ్ళిపోయాడు వర్మ!అసలు తను వినని కథ గురించి అమితాబ్ తన దగ్గర ఎక్కడ డిస్కషన్ పెడతాడో, ఏ డౌట్లు అడుగుతాడో అనే భయంతో అక్కడి నుండి పూరిని తీసుకొని కామ్‌గా బయటపడిపోయాడు వర్మ.

కాసేపట్లో అమితాబ్ నుండీ వర్మకి ఫోన్! తాను ఈ సినిమా చేస్తున్నాను అని. అదే బుడ్డా హెూగా తేరా బాప్! అమితాబ్ బచ్చన్ లాంటి హీరోకి ఫ్యాన్ కానీ సినిమా వాడు ఎవడు? అలా అమితాబ్ ఫ్యాన్ బాయ్ కం డైరెక్టర్ గా పూరి తీసిన సినిమా ఇది. మళ్లీ వింటేజ్ అమితాబ్ ని కనిపించేలా చేశాడు పూరి. ఆయన స్టైలింగ్, బాడీ లాంగ్వేజ్, క్యారెక్టరైజేషన్ పూరి స్టైల్ లోనే ఉంటుంది. ఇందులో అమితాబ్ ది ప్రొఫెషనల్ కిల్లర్ పాత్ర.

క్యారెక్టర్ విషయానికొస్తే ఈ సినిమాలో అమితాబ్ ఒక ఎక్స్ క్రిమినల్.క్రైమ్స్ మానేసి పారిస్ కెళ్ళి పబ్ నడుపుకుంటూ ఉంటాడు. అందుకే ఇందులో అమితాబ్ స్టైలింగ్ చాలా కలర్ ఫుల్ గా ఉంటుంది. కలర్‌ఫుల్ జాకెట్స్, హార్లీ డేవిడ్సన్ బైక్స్,రకరకాల షేడ్స్ ఇవన్నీ మనకి పాత అమితాబ్ ని గుర్తు చేస్తాయి.అంతేకాదు ఇందులో అమితాబ్‌కి గర్ల్ ఫ్రెండ్స్‌ల సంఖ్య కూడా ఎక్కువే! తెగ ఫ్లర్ట్ చేస్తుంటాడు.

తండ్రి పగను కొడుకు తీర్చడం,తండ్రిని కొడుకు కాపాడుకోవడం మనం చాలా సినిమాల్లో చూసిన కథ.కానీ బుడ్డా సినిమాలో అందుకు భిన్నంగా కొడుకు కోసం తండ్రి వస్తాడు. కొడుకుని చంపడానికి ప్లాన్ చేస్తున్న గ్యాంగ్ లో జాయిన్ అవుతాడు.చివరికి వారందరినీ తుద ముట్టిస్తాడు.ఇక నటీనటుల విషయానికొస్తే చాలా రోజుల తర్వాత అమితాబ్ తో డ్రీమ్ గర్ల్ హేమామాలిని కలిసి నటించింది.

“పోతే బుల్లెట్ తోనే పోతాను, బీపీ షుగర్లతో కాదు”

“ నేను నిలబడ్డ దగ్గర నుండే లైన్ స్టార్ట్ అవుతుంది”

“ నేను బూతులు మాట్లాడితే సెన్సార్ బోర్డుకు కూడా ఏది మంచి? ఏది చెడు? అనేది అర్థం కాకుండా పోతుంది”

“నా గురించి మంచిగా వింటే అది అబద్ధం,చెడుగా వింటే అది నిజం”

ఆ ఏజ్ లో కూడా అమితాబ్ తో ఇలాంటి వన్ లైనర్స్ చెప్పించి ఆయన ఫ్యాన్స్ కి ఒక కిక్ ఇచ్చాడు పూరి.

అమితాబ్ బచ్చన్ ప్రొడక్షన్‌లోనే సినిమా స్టార్ట్ అయింది.బుడ్డా సినిమా స్టార్ట్ చేసే ముందు అమితాబ్ పూరికి పెట్టిన కండిషన్ తక్కువ బడ్జెట్లో సినిమా చేయాలి.విడుదలైన మొదటి రోజే సినిమా ఇన్వెస్ట్మెంట్ మొత్తం

వెనక్కి రావాలి అని. అలా పది కోట్ల బడ్జెట్ తో బుడ్డా సినిమా ఫినిష్ చేశాడు పూరి.శాటిలైట్ హక్కులే 13-14 కోట్లకు అమ్ముడుపోయాయి. అంటే రిలీజ్ కి ముందే మూడు-నాలుగు కోట్ల ప్రాఫిట్!

ఇక అమితాబ్ బచ్చన్ సతీమణి జయ బచ్చన్ కి క్లాస్ సినిమాలంటే ఇష్టం. కమర్షియల్ మాస్ సినిమాలను అస్సలు ఎంజాయ్ చేయదు. అమితాబ్ ప్రొడక్షన్లోనే రూపుదిద్దుకుంటున్నా కూడా ఏ రోజూ ఆవిడ స్క్రిప్ట్ చదవడం కానీ, స్టోరీ ఏంటని కానీ అడగలేదు.సినిమా ఫస్ట్ కాపీ రెడీ అయ్యాక అమితాబ్ కుటుంబంతో సహా సినిమాని వీక్షించారు.ఆ షోకి రారు అనుకున్న జయాబచ్చన్ కూడా వచ్చారు.సినిమా చూడడం పూర్తయ్యాక అందరికంటే ముందు జయాబచ్చన్ క్లాప్స్ కొట్టడం మొదలుపెట్టారు.పూరిని పిలిచి షేక్ హ్యాండ్ ఇచ్చారు. ఆవిడకి విపరీతంగా నచ్చేసింది సినిమా.

షూటింగ్ పూర్తయ్యాక అమితాబ్ పూరిని పిలిచి నాకు క్యారెక్టర్ ఎక్కే లోపు నువ్వు సినిమా తీసేశావయ్యా అన్నారట.ఎందుకంటే పూరి ఈ సినిమా షూటింగ్ 35 రోజుల్లోనే పూర్తి చేశాడు మరి.భారతదేశం గర్వించదగ్గ స్టార్‌తో 35 రోజుల్లోనే సినిమా పూర్తి చేసి ప్రాఫిట్ జోన్‌లో ఉంచాడు పూరి.అలా బుడ్డా హోగా తేరా బాప్ పూరి కెరియర్‌లో ఒక స్పెషల్ ఫిలింగా నిలిచిపోయింది. తను విపరీతంగా అభిమానించే అమితాబ్‌ని డైరెక్ట్ చేయడంపూరి తనకు తానుగర్వంగా ఫీల్ అయ్యే విషయం.

బిజినెస్ మాన్

రక్త చరిత్ర 2 సినిమాకి రాంగోపాల్ వర్మ సూర్యతో షూట్ చేస్తున్నాడు. మాటల మధ్యలో తన దగ్గర ఒక ఐడియా సూర్యకి నెరేట్ చేసి సూర్యతో ఓకే చేయించుకున్నాడు. పూరికి కాల్ చేసి ఈ ఐడియా మీద వర్క్ట్ చేయమని అడిగాడు. ఆ ఐడియా ఏంటంటే ముంబైలో ఇప్పుడు డాన్స్ లేరు, ముంబై మాఫియా సింహాసనం ఖాళీగా ఉంది. ఎవడికైనా గట్స్ ఉంటే వచ్చి ముంబైలో డాన్ అవ్వచ్చు. ఐడియా చాలా ఎక్సైటింగ్‌గా అనిపించింది పూరికి. దాని మీద వర్క్ చేయడం స్టార్ట్ చేశాడు. బిజీ షెడ్యూల్ వల్ల సూర్య ఈ ప్రాజెక్టు నుంచి తప్పుకున్నాడు. మహేష్ కైతే ఈ సినిమా సరిగ్గా సరిపోతుంది అనిపించింది పూరికి! ఫోన్ చేసి సినిమా చేద్దామని అడగ్గానే కథ కూడా అడగకుండా వెంటనే సరే అనేశాడు మహేష్. మహేష్‌కి పూరి మీద అంత నమ్మకం! మహేష్‌కి తగ్గట్టుగా జెట్ స్పీడ్ లో స్క్రిప్ట్ రెడీ చేసుకున్నాడు పూరి.అలా ఆర్.ఆర్. మూవీ మేకర్స్ బ్యానర్ లో మహేష్, పూరి కాంబినేషన్లో రెండో సినిమా ది బిజినెస్ మాన్ స్టార్ట్ అయింది.

మే-జూన్ లోనే సంక్రాంతికి రిలీజ్ అని ఫిక్స్ అయిపోయారు.టైం చూస్తే చాలా తక్కువగా ఉంది కానీ ప్రొడ్యూసర్ కి పూరీ మీద విపరీతమైన నమ్మకం. మే-జూన్ టైంలోనే సంక్రాంతికి కావాల్సినన్ని థియేటర్లు బ్లాక్ చేసి ఉంచాడు. నీకు నీ మీద నమ్మకం ఉందో లేదో నాకు తెలియదు కానీ నాకు నీ మీద మాత్రం చాలా నమ్మకం ఉంది అని ప్రొడ్యూసర్ పూరితో అన్నాడట.ప్రొడ్యూసర్స్‌కి పూరి అంటే అంత గురి. పనులన్నీ చక చక జరుగుతున్నాయి.జనవరి 11 రిలీజ్ డేట్ అనౌన్స్ చేసేశారు కానీ ఇంకా షూటే స్టార్ట్ అవ్వలేదు. రామ్ గోపాల్ వర్మ పూరిని ARE YOU SURE ?

అని అడిగాడు. పూరి చాలా కాన్ఫిడెంట్ గా సంక్రాంతికి వస్తున్నాం అన్నాడు.

సెప్టెంబర్ లో షూట్ స్టార్ట్ అయింది. పూరి క్లారిటీ గురించి మహేష్‌కి తెలుసు. షూట్ శరవేగంగా జరుగుతుంది. మహేష్ సెట్‌లో యాక్టింగ్ ఇరగదీస్తున్నాడు. గమ్మత్తేమిటంటే మహేష్‌కి అసలు బిజినెస్‌మాన్ కథ తెలియదు. సెట్లో పూరి డైలాగ్స్ చెప్పడం, మహేష్ అవి విని తనదైన యాక్టింగ్‌తో పర్ఫార్మ్ చేయడం. ఇలాగే సాగింది బిజినెస్ మాన్ షూట్. పూరి షూటింగ్ చుట్టేస్తున్నాడు అని ఇండస్ట్రీలో గుసగుసలు! కేవలం 72 రోజుల్లో షూట్ పూర్తయింది. పోస్ట్ ప్రొడక్షన్ కూడా ఫాస్ట్‌గా జరిగింది. పూరి క్లియర్ గా ఉన్నాడు.

అలా ఆరు నెలల్లో బిజినెస్ మాన్ సినిమా పూర్తయి అనుకున్న రిలీజ్ డేట్ కంటే రెండు రోజులు ఆలస్యంగా జనవరి 13న 1000కి పైగా థియేటర్లలో రిలీజ్ అయింది.

రిలీజ్ రోజే మిక్స్డ్ టాక్. కామెడీ లేదు ఫ్యామిలీస్ కి ఎక్కదు అని కంప్లైంట్స్. అయినా భయపడలేదు పూరి. సాయంత్రానికి టాక్ సెట్ అయింది. యూత్ ముఖ్యంగా మహేష్ ఫ్యాన్స్, మహేష్‌ని అలా చూసి పండగ చేసుకున్నారు. స్క్రీన్ మీద మహేష్ చిరుత పులిలా కదిలాడు. మహేష్ బాబు నోరు తెరిస్తే డైలాగ్! సినిమా అంతా మహేషే ఉంటాడు. మహేష్ క్యారెక్టర్ లో ఇంటెన్సిటీ, కసి, దానిని మహేష్ పోషించిన విధానం అల్టిమేట్.

ఇక డైలాగ్స్ పరంగా బిజినెస్ మాన్ తెలుగు సినిమాకి భగవద్గీత. ఒక్కో డైలాగ్, దాని వెనకున్న ఫిలాసఫీ టెర్రిఫిక్ గా ఉంటుంది. అసలు ఇలాంటి డైలాగ్స్ ఎలా రాశారు అని ఒక సందర్భంలో పూరిని అడగ్గా

లైఫ్‌లో అందర్నీ నమ్మి మోసపోతే, సంపాదించిందంతా కోల్పోతే, నేనేంటి? ఎవడైనా రాస్తాడు డైలాగ్స్ అని చెప్పాడు.

ముంబైలో ఇక డాన్స్ లేరు అని ప్రకటిస్తాడు పోలీస్ ఆఫీసర్ అజయ్ భరద్వాజ్. అప్పుడే సిటీలోకి అడుగు పెడతాడు సూర్య.చాలా సాధారణమైన ఇంట్రో. తనలాగే మెల్లిగాఎలాగోలా బతికేయడానికి వచ్చాడు అనుకుంటాడు తన ఫ్రెండ్. కానీ ఒక్క చెంప దెబ్బతో తనఫ్రెండ్ కిక్లారిటీ ఇస్తాడు సూర్య. ముంబైని ఏలడానికి వచ్చాను అని చెప్తాడు.ఇక అక్కడి నుంచిసినిమా అంతా మహేష్ వన్ మ్యాన్ షో నే!

పొలిటికల్ లీడర్ దగ్గరికి వెళ్లి తనకి లేని గ్యాంగ్ ఉన్నట్టుగా చెప్పి ఆ పొలిటీషియన్ దగ్గర డబ్బులు తీసుకొనిగ్యాంగ్ స్టర్స్ ఉండే ఏరియాకి వెళ్లి గ్యాంగ్ క్రియేట్ చేసుకుంటాడు. ఈ సీన్లో

"నేను మాట్లాడడానికి వచ్చాను కాబట్టి మనస్ఫూర్తిగాకొట్టట్లేదు"

"ఇలా రౌండ్ అప్ చేసి కన్ఫ్యూజ్ చేయొద్దు, ఎందుకంటే కన్ఫ్యూజన్లో ఎక్కువ కొట్టేస్తాను"

"నేను కొడితే అదోలా ఉంటదని వాళ్లు వీళ్లు చెప్పడమే కానీ, నాకు కూడా తెలియదు. ఇప్పుడు మీకు తెలుస్తది!"లాంటి డైలాగ్స్ పక్కా పూరీ మార్క్.

పూరి రాసిన సూర్య క్యారెక్టర్ చాలా క్లియర్ గా ఉంటాడు. సూర్య దృష్టిలో ఎప్పుడూ ఎవడో ఒకడు రావాలి, ఏదో ఒకటి చేయాలి. ఇప్పటిదాకా పీకిన ప్రతి వాడు ఎక్కడి నుంచో వచ్చినోడే! అలాగే ముంబైకి తనూ వచ్చాడు. జెండా పాతేస్తాడు. ఇది తన మీద తనకున్న క్లారిటీ! జేబులో రూపాయి లేకున్నా కొన్ని లక్షల విలువైన బ్యాంకు లోన్స్ ని క్లియర్ చేస్తాను అని కాన్ఫిడెంట్ గా మాటిస్తాడు.

ఇక కాజల్ తో లవ్ ట్రాక్, తెలుగు సినిమా లవ్ ట్రాక్స్‌తో కంపేర్ చేస్తే పూర్తిగా డిఫరెంట్. ఆ అమ్మాయిని లవ్ లో పడేయడానికి అడ్డమైన అబద్ధాలు ఆడి, తర్వాత తన ముందే కుండ బద్దలు కొట్టేస్తాడు. తన గురించి నిజం చెప్పే సీన్ లో "నీకు సిగ్గుగా అనిపించడం లేదా ?"అని హీరోయిన్ అడిగినప్పుడు "లేదు నేను సిగ్గుపడను, అయినా ఎవరిని చూసి సిగ్గుపడాలి? చూసి సిగ్గుపడే క్యారెక్టర్ ఎవరూ లేరు ఇక్కడ" అంటాడు సూర్య . నిజమే ఎవడైనా100% కరెక్ట్ గా ఉంటే వాడిని చూసి అయ్యో ఈడిలా నేను లేనే అని మనం ఫీల్ అవ్వాలి కానీ, మనం చూసి సిగ్గుపడాలంటే సొసైటీ మొత్తం భూతద్దం పెట్టి వెతికినా, అద్దంలో చూసుకున్నా దొరకరు! మనందరం ఇక్కడ చేపలు పడుతుంటాం అంతే!

దేవుడి విషయంలో కూడా పూరికి ఒక పర్సెప్షన్ ఉంటుంది. మనందరం మనం బాగుండాలి అనుకుంటాం కానీ, దేవుడు బాగుండాలి అని ఎందుకు అనుకోమో? అని ఆలోచించే మూర్ఖపు మేధావి పూరి. సినిమాలో ఈ సీన్ వరకు హీరో హీరోయిన్ వెంటపడుతున్నట్టు ఉన్నా కూడా ఈ సీన్ ఎండింగ్లో హీరోయిన్ ఓకే చెబుదాం అనుకునే టైమ్ లో, నాకు కొంచెం టైం కావాలి అంటాడు. పూరి క్యారెక్టర్స్‌కి ఉండే తిక్కే అది.

చాయ్ షాప్‌లో సూర్యా పోలీసులకి మధ్య జరిగే ఫైట్ ఎక్సలెంట్ గా రాసుకున్నాడు పూరి. పోలీసులను కొట్టడానికి వచ్చిన పోలీసులు పోలీసులే అని తెలిసినా, పోలీసులని పోలీసులు కాదంటూ కొడుతుంటాడు సూర్య. ఈ ఫైట్‌లో మహేష్ ఆటిట్యూడ్ నెక్ట్స్ లెవెల్ ఉంటుంది.

"రెండు కోట్ల కార్ ఇస్తే ఎవర్తి అయినా ఐ లవ్ యు చెప్తుంది" అని ప్రతిదాన్ని డబ్బుతో ముడి పెట్టే సూర్య, హీరోయిన్ అలాంటిది కాదు అని అనిపించినప్పుడు మాత్రం వెంటనే సారీ చెప్పేస్తాడు. " ఒక మనిషి ప్రాణాలు

తీస్తూ, ఇంకో మనిషిని ప్రేమిస్తున్నాను అని ఎలా చెప్పగలుగుతున్నావు?" అని హీరోయిన్ అడిగినప్పుడు మనుషులు చేపలని చంపుకొని తినడానిని దానికి లింక్ చేసి సూర్యా ఇచ్చే ఆన్సర్, ఆ సీన్ లో పూరి డైలాగ్స్ మైండ్ బ్లోయింగ్.

"మనిషివేనా నువ్వు? మానవత్వం అనేది ఉందా? నీకు జాలి దయా కరుణ ఇవేం లేవా?" అని హీరోయిన్ అడిగినప్పుడు డిస్కవరీ ఛానల్ లోని పులి, జింక స్టోరీ చెప్తాడు. ఇలా సూర్య మాట్లాడే ప్రతి మాటకీ, చేసే ప్రతి పనికీ తనకు ఒక నిర్దిష్టమైన ఫిలాసఫీ ఉంటుంది. నాకు నవ్వొచ్చేదేంటంటే, హీరోయిన్ నీకు జాలి దయా కరుణ ఇవేం లేవా? అని అడుగుతుంది. వెరీ నెక్స్ట్ సీన్ లో పోలీసులు తనని చుట్టుముట్టినప్పుడు సూర్య, పోలీసులని మీకు జాలి దయా కరుణ ఇవేం లేవా? అని అడుగుతాడు.

అందరికీ సూర్య ఒక కిల్లర్ లాగా, ఒక క్రిమినల్ లాగా, ఒక మాఫియా డాన్ లాగా కనిపిస్తాడేమో కానీ నాకు మాత్రం ఒక గ్రేట్ లవర్ లా కనిపిస్తాడు. ఇంటర్వెల్లో హీరోయిన్ తండ్రితో "ఇవన్నీ ఆపేస్తాను, మీ అమ్మాయిని నాకు ఇచ్చి పెళ్లి చేస్తారా?" అని అడుగుతాడు. "నీది ప్రేమ కాదు!" అని హీరోయిన్ అంటే అసలు ఒప్పుకోడు. క్లైమాక్స్ లో "చిత్రని చంపేశాం" అని ఒక రౌడీ అనగానే సూర్యా విశ్వరూపం చూపిస్తాడు. కాజల్ ని చంపేస్తాను అని రౌడీ బెదిరించినప్పుడు సూర్య తనని తాను కాల్చుకోవడానికి సిద్ధపడి, గన్ తో కాల్చుకుంటాడు. సూర్య లాంటి క్యారెక్టర్ ని ప్రేమ కోసం,అమ్మాయి కోసం దిగజార్చినందుకు నాకు పూరి మీద కోపంగా ఉన్నా, ఆడది లేకుండా మగాడు పుట్టలేడు, బతకలేడు అనే లాజిక్ తో నన్ను నేను సముదాయించు కున్నాను.

రూపాయి లేకుండా ముంబైలో అడుగుపెట్టిన సూర్య దేశ రాజకీయాలను శాసించే స్థాయికి ఎదుగుతాడు. ఎన్నికలకి కావాల్సిన మొత్తం ఖర్చు తానే పెట్టుకుంటానంటాడు. జనానికి సూర్య టాక్స్ అలవాటు చేస్తాడు. మనకు ఎంతో సేవ చేస్తున్న మన దేశ రాజకీయ నాయకులకు బ్లాక్ మనీ దాచుకోవడానికి ఒక బ్యాంకును పెడతాడు. సూర్య క్యారెక్టర్ లో నియంతృత్వ పోకడలు కనిపించినా, తను అనుభవించిన కష్టాలకి తనే కరెక్ట్ అని మనకు అనిపించేలా చేస్తాయి. తను అనుభవించిన కష్టాలకి దేవుడు మీద కూడా పగ తీర్చుకోవాలి అనుకునే తత్వం సూర్యాది. అందుకేనేమో హీరోయిన్ దేవుడికి మొక్కటం చూసి చిరాకు పడతాడు. సూర్యకి యుద్ధం చేతనవుతుంది. అందుకే ధర్మం గురించి ఆలోచించడు!

ఇంత గొప్ప క్యారెక్టర్‌ని ఇంత కసిగా, ఫిలాసఫికల్ గా, ఒక అగ్నిగుండంలా పూరి తీర్చిదిద్దాడంటే అది పూరిలో ఉన్న ఫైర్. లైఫ్‌లో ఏదైనా సాధించాలి అనుకునే వాడికి ఈ సినిమా ఒక లెసన్. బిజినెస్ మాన్ గ్యాంగ్ స్టర్ స్టోరీ కానీ, ఈ సినిమా చూసి చాలామంది ఐ.ఏ.ఎస్ లు, ఐ.పీ.ఎస్ లు, పూరి జగన్నాథ్‌కి ఫోన్ చేసి అభినందించారంటే ఈ సినిమా ద్వారా పూరి జనానికి ఇచ్చిన ఇన్స్పిరేషన్ ఏ రేంజ్‌లో ఉందో అర్థం చేసుకోవచ్చు.

క్లైమాక్స్ లో సూర్య విలన్ దగ్గరికి వెళ్ళినప్పుడు, సుబ్బరాజు క్యారెక్టర్ సూర్యని చెక్ చేసి "ఏమి తెచ్చుకోలేదా" అంటాడు. అప్పుడు సూర్య "మీవి ఉన్నాయి కదా! వాడుకుంటానులే" అంటాడు. అదే సుబ్బరాజు క్యారెక్టర్‌ని చంపడానికి సూర్య బిరియాని లో బాంబు పెట్టి తెచ్చినప్పుడు అది సరిగా పేలదు. అప్పుడు సూర్య సారీ బాస్ బిర్యానీ సరిగా పేల్లేదు, పేల్తే నువ్వు ఇలాచూసి ఉండే వాడివి కాదు అంటాడు. ఇలా సూర్య లాంటి సీరియస్ క్యారెక్టర్ లో కూడా పూరి మార్క్ తిక్క అక్కడక్కడా మనకి దర్శనమిస్తుంది.

సిగరెట్ తాగకుండా, మందు ముట్టకుండా గ్యాంగ్ స్టర్ సూర్య భాయ్ తెలుగు సినీ చరిత్రలో వన్ ఆఫ్ ద పవర్ఫుల్ క్యారెక్టర్ గా నిలిచిపోతాడు. ఈ సినిమాతో మనకు బీభత్సమైన క్లారిటీ వస్తుంది. పూరి మెల్లగా ఎలాగోలా సినిమాలు తీద్దామని మాత్రం ఇక్కడికి రాలేదు... మిగతాది మీరు పూర్తి చేస్తేనే బాగుంటుంది!

కెమెరామెన్ గంగతో
రాంబాబు

కెమెరామెన్ గంగతో రాంబాబు

"ఇండియాలో మనోభావాలు దెబ్బతిన్నట్టు ఇంకెక్కడ దెబ్బతినవు" ఒక ప్రెస్ మీట్ లో పూరి చెప్పిన మాట ఇది. కొంతవరకు అది నిజం. భావ ప్రకటనా స్వేచ్ఛ,ప్రజాస్వామ్యం లాంటివి వాడుకొని ఎవడికి వాడు ఇష్టం వచ్చినట్టు కామెంట్లు పాస్ చేసే దేశం మనది. VOICE OF SPEECH ని "NOISE OF NUISANCE RIGHT TO THE SPEECH ని " BAIT OF POLITICIANS గా మార్చుకున్నాం మనం. అలా కొందరి మనోభావాలు దెబ్బతిని ఎఫెక్ట్ అయిన పూరి సినిమా కెమెరామెన్ గంగతో రాంబాబు.గొప్ప సినిమా కాకపోయినా మంచి సినిమా.

పూరి రాసిన మోస్ట్ పవర్ఫుల్ క్యారెక్టరైజేషన్లో రాంబాబు ఒకటి. రాంబాబు న్యూస్ కి రియాక్ట్ అవుతాడు.తనకు దగ్గరలో ఏదైనా అన్యాయం జరిగిందని ఆ న్యూస్ పేపర్ లో వస్తేబండి వేసుకొని వెళ్లిపోయి వాళ్లకు న్యాయం చేస్తాడు.కొన్నిసార్లు ట్రైన్ ఎక్కి వెళ్ళిపోయి మరీ న్యాయం చేస్తాడు.చలించే మనస్తత్వం తనది. అప్పుడప్పుడు ఆ చలనాలు సంచలనాలు అవుతాయి.అలాంటి ఒక చిన్నపాటి సంచలనంతోనే రాంబాబు ఇంట్రో ఉంటుంది.

వేర్వేరు కులాల హాస్టల్ లో ఉండే విద్యార్థులు గొడవకి దిగి గ్రూపులుగా విడిపోయి కొట్టుకుంటూ ఉంటారు. ఇదంతా రాజకీయ నాయకుల కనుసన్నల్లోనే జరుగుతుంటుంది. గొడవ గురించి తెలుసుకున్న రాంబాబు రాడ్డేసుకుని బయలు దేరుతాడు. వాడు వీడు అని తేడా లేకుండా అందరినీ వాయగొడుతుంటాడు. రాంబాబు అందరినీ కలిపి కొట్టడం చూసి ఏమీ అర్థం కాక ఆగిపోయిన స్టూడెంట్స్ తో రాంబాబు తన డౌట్ని

రైజ్చేస్తాడు. "అన్ని కులాల వారినీ ఒకే క్లాసులో కూర్చోబెట్టి చదువు చెప్పే ప్రభుత్వం, అన్ని కులాల వాళ్ళనీ ఒకే హాస్టల్ ఎందుకు ఉంచదు?.ఇలా చేయడానికి పెద్ద పెద్ద వాళ్లకు ఉన్న కారణాలు ఏంటో నాకు తెలియదు కానీ, ఎవడైనా వచ్చి చెప్తే వినాలని ఉంది" అంటాడు రాంబాబు.

ఈ ఇష్యూ వల్ల హైలైట్ అయిన రాంబాబును తీసుకొచ్చి తను పనిచేసే టీవీ ఛానల్లో పనిలో పెట్టిస్తుంది హీరోయిన్.అలా జర్నలిస్ట్ గా మారిన రాంబాబు ఆ స్టేట్ కి సీఎం అవ్వాలి అనుకునే అపోజిషన్ లీడర్‌ని ఎలా ఎదుర్కున్నాడు?అతడిని ఎలా ఢీకొట్టాడు? అనేది మిగతా కథ!

సీ.ఎం అవ్వాలనుకున్న రానా నాయుడు తను చేస్తున్న అన్యాయాలను ఎండగడుతున్న జర్నలిస్టు దశరథ రామ్‌ని చంపుతాడు. చనిపోతూ ఆ జర్నలిస్ట్ "నా చావు కొన్ని వేల మందిని భయపెట్టొచ్చు కానీ, ఒక్కడికి కోపం వస్తే చాలు నువ్వు అయిపోతావ్" అంటాడు.జర్నలిస్ట్ హత్య గావించబడ్డ విషయం తెలుసుకున్న రాంబాబు మైక్ వేసుకొని రానా నాయుడు దగ్గరికి వెళ్లి దశరథ రామ్‌ని ఎందుకు చంపావు? అని అడుగుతాడు. "చంపితే నీకేంటి?" అని రానా నాయుడు అడిగినప్పుడు, "నాకు కోపం వచ్చింది" అంటాడు. ప్రేక్షకులకు ఇదంతా బాగా ఎక్కిందో లేదో నాకు తెలియదు గానీ, నా వరకు ఇదొక ఫెంటాస్టిక్ ఎలివేషన్.

పొలిటీషియన్స్ పాయింట్ ఆఫ్ వ్యూలో మీడియా ఏంటి? అనేది కోటా శ్రీనివాసరావు ఒక సీన్‌లో చెప్తాడు "ఈ మీడియా ఎదవలకి పనా? పాడా! రికార్డ్ చేయడం, టెలిఫోన్ టాపింగ్ చేయడం, వీడియోలు తీయడం. అరె! పొలిటీషియన్స్‌ని ప్రశాంతంగా వ్యభిచారం కూడా చేసుకొనివ్వరు. పోలీసులకు భయపడం, జనానికి భయపడం, కానీ ఈ మీడియా వాళ్లకి భయపడాల్సి వస్తుంది" అంటాడు.నిజమే మీడియా అనేది చాలా పవర్ఫుల్.

పార్లమెంట్, లెజిస్లేచర్, జ్యుడీషరీ తర్వాత ఫోర్త్ ఎస్టేట్‌గా చెప్పుకుంటాం. ఒకప్పుడు ఏమైనా జరిగితే మీడియా వచ్చి కవర్ చేసేది. ఇప్పుడు కొన్ని మీడియా హౌస్ లే వ్యభిచార గృహాలు!

మా వల్లే మీడియా బతుకుతుంది అని బిల్డప్ ఇచ్చే సోకాల్డ్ సెలబ్రిటీస్‌కీ, పొలిటిషియన్స్‌కీ కూడా రాంబాబు క్యారెక్టర్ ద్వారా కౌంటర్ వేశాడు పూరి. "మేం మీ మీద బతకడం లేదు, మీరే మా మీద బతుకుతున్నారు. మీ గురించి రాయడం మానేస్తే? మిమ్మల్ని చూపించడం ఆపేస్తే? మీ గురించి మాట్లాడటం మానేస్తే? ఏమవుతావు?" అని అడుగుతాడు.

తెలుగు తల్లి అంటూ ఒక అబద్ధపు ఉద్యమాన్ని మొదలు పెట్టిన రానా నాయుడు క్యారెక్టర్ కి రాంబాబు వేసే కౌంటర్ అద్భుతం! "పంజాబ సింధు గుజరాత మరాఠా ద్రావిడ ఉత్కళ వంగ" అంటూ జనగణమన లోని అర్థాన్ని వివరిస్తూ రాంబాబు చెప్పే ఆ డైలాగ్స్ ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టే చాలామంది రాజకీయ నాయకులకి చెప్పు దెబ్బ!

పూరికి తెలిసో తెలియకో,ఉదేశపూర్వకంగానో, యాదృచ్ఛికంగానో రాసిన కొన్ని డైలాగ్స్ వల్ల అప్పటి తెలంగాణ ఉద్యమ నాయకుల మనోభావాలు దెబ్బతిన్నాయి. సినిమా రిలీజ్ రోజే వారు పూరి ఆఫీస్ మీద దాడి చేయడంతో పూరి క్షమాపణ చెప్పి సినిమాలోని కొన్ని సీన్లను తొలగించాడు.

ప్రీ క్లైమాక్స్ లో రాష్ట్ర ప్రజలతో పవన్ కళ్యాణ్ మీడియా ద్వారా మాట్లాడే సీన్ అద్భుతంగా రాసుకున్నాడు పూరి.

"ఎముకలు కుళ్ళిన వయసులు మళ్ళిన సోమరులారా చావండి అని శ్రీశ్రీ తిట్టింది నిన్నే"

"నీకు హీరో కావాలా? నువ్వు హీరోవి కాదా? నీ ఇంటికి నువ్వే కదరా హీరో!"

"పాతిక మంది ఎమ్మెల్యేలు అటు నుంచి ఇటు షిఫ్ట్ అయిపోతే నీ తలరాత మారిపోద్ది"

"ఆడికి దూలెక్కి కుర్చీ ఎక్కితే నీకు దూల తీరిపోద్ది"

అంటూ అందరిలో చలనం తీసుకొస్తాడు రాంబాబు. సినిమా మొదట్లో రాంబాబు మాత్రమే న్యూస్ కి రియాక్ట్ అవుతుంటాడు. కానీ సినిమా ఎండ్ అయ్యే టైంకి స్టేట్ అంతా న్యూస్ కి రియాక్ట్ అయ్యేలా చేస్తాడు. కొన్ని కోట్ల మందిలో అగ్గి రాజేసే సత్తా మీడియాకి మాత్రమే ఉంది అని దీని ద్వారా పూరి చెప్పకనే చెప్పాడు.

క్లైమాక్స్ లో గాయపడ్డ రాంబాబుని "మీరు రాజకీయాల్లోకి వస్తారా? రాజకీయాల్లోకి రావడానికే ఇదంతా చేశారా? అని అడిగినప్పుడు తన గతాన్ని, మనోగతాన్ని చెప్తాడు. తనకు తెలియదనీ, తన తల్లి మోసం చేయబడింది అనీ, తాను ఒక బిడ్డకు జన్మనిచ్చాను అనే విషయం కూడా తన తల్లికి తెలియదనీ, ఆ తల్లి పిచ్చాసుపత్రిలో ఇంకా న్యాయం కోసం ఏడుస్తుంది అని చెప్తాడు. ఈ రాష్ట్రం నన్ను,నా తల్లిని పట్టించుకోకపోయినా పర్వాలేదు, నేను ఈ రాష్ట్రాన్ని పట్టించుకుంటాను అంటాడు. బాధ్యతగా ఉండాల్సిన పరిస్థితి వచ్చినప్పుడు మనం లెక్కలు వేసుకోవడం మొదలు పెడతాం. ఈ దేశం మనకు ఏం చేసింది? రాష్ట్రం మనకు ఏం చేసింది? అని ఆలోచిస్తూ ఉంటాం. దేశాలు, రాష్ట్రాలు మనకేం చెయ్యవు. అయినా సరే మనం వాటిని పట్టించుకోవాలి. రాష్ట్రం తనని పట్టించుకోకపోయినా, రాంబాబు రాష్ట్రాన్ని పట్టించుకుంటాడు. ఈ సినిమా ద్వారా పూరి చెప్పాలి అనుకున్నది అదే! ఇంత గొప్ప నీతి కేవలం కొందరి మనోభావాలు దెబ్బ తినడం వల్ల ఎవరికీ ఎక్కకుండా పక్కదారి పట్టింది.

పూరి మొదట పవన్ కళ్యాణ్ కి చెప్పిన ఇడియట్, అమ్మ నాన్న ఓ తమిళమ్మాయి లాంటి కథలు రవితేజ చేయగా, కెమెరామెన్ గంగతో రాంబాబు కథని ముందు పూరి రవితేజకి నెరేట్ చేశాడు. కథ వినగానే రవితేజ ఈ సినిమా కళ్యాణ్ కైతే అదిరిపోతుంది అన్నాడట.అలా కళ్యాణ్ చేయాల్సిన ప్రాజెక్టులు రవితేజ దగ్గరికి వెళ్లినా,ఈ ప్రాజెక్టు కళ్యాణ్ చేశారు.

కెమెరామెన్ గంగగా తమన్నా చేసిన పర్ఫామెన్స్ తన కెరియర్‌లో వన్ ఆఫ్ ద బెస్ట్. ఆవిడకి మళ్లీ ఇంత మంచి క్యారెక్టర్ పడలేదేమో అనిపిస్తుంది. ఫిమేల్ క్యారెక్టర్ అయినా ఆ క్యారెక్టర్ కి మంచి ఆటిట్యూడ్ ఉంటుంది. తనని తాను ఒక ఎక్స్ట్రాడినరీ విమెన్‌గా ఫీల్ అవుతుంది. తను కట్టుకున్న పేకమేడ లాంటి "ఎక్స్ట్రాడినరీ" ఇమేజినేషన్ ని హీరో నాలుగు మాటలతో చెల్లాచెదురు చేసి పడేసే సీన్, అదే సీన్లో "అమ్మాయిని! నోరు తెరిచి ఎలా చెప్పగలను?" అని సినిమా మొత్తం మీద తమన్నా మొదటిసారి తనకు తానుగా ఆడతనం ఫీల్ అవ్వడం, న స్త్రీ న ఎక్స్ట్రాడినరీ, అందరూ సర్వమంగళ మేళమే! అంటూ రాంబాబు గాలి తీసే డైలాగ్స్ బాగా పేలాయి.

ఇంతకు ముందు చెప్పినట్టే రాంబాబు పెద్ద గొప్ప సినిమా కాకపోవచ్చు కానీ పూరి నుండి వచ్చిన ఒక మంచి సినిమా!

హార్ట్ ఎటాక్

కైలాసం ట్రైలర్

పూరి ఈజ్ ఏ ఫ్రీ సోల్. బాగా డిటాచ్డ్ గా ఉంటాడు. దేనినీ పెద్దగా సీరియస్ గా తీసుకోడు. పెద్దగా టెన్షన్ పడిపోడు. మనుషులకి దూరంగా వెళ్లి కూర్చోవడమే మెడిటేషన్ అని నమ్ముతాడు. అలాంటి పూరి ఒక ఫ్రీ సోల్ ని హీరో క్యారెక్టర్ గా తీసుకొని రాసుకున్న లవ్ స్టోరీ హార్ట్ ఎటాక్. చాలా రోజుల తర్వాత పూరి చేసిన ప్రేమ కథ.

వరుణ్ అనే ఒక దేశదిమ్మరి ఊర్లు తిరుగుతూ, దొరికిన పని చేస్తూ, పనితో వచ్చిన డబ్బులతో తిండి తింటూ, రోడ్లమీద పడుకుంటాడు. "హిప్పీస్" అంటారు వాళ్ళని . సొంత ఇల్లు,సొంత ఊరు అంటూ ఏమీ ఉండవు వాళ్లకి. అలా ఊర్లు తిరుగుతుండగా ఒక అమ్మాయి నచ్చి ఆ అమ్మాయిని ముద్దు అడుగుతాడు. అమ్మాయి నచ్చితే ప్రేమిస్తారు లేదా పెళ్లి చేసుకోమని అడుగుతారు కానీ, ఒక ఊర్లోనే ఆగనివాడు ఒక అమ్మాయితో తన లైఫ్ అంతా లింక్ చేసి ఎలా ఆగిపోతాడు? ప్రేమ, పెళ్లి ఇలాంటివేవి పట్టని మెంటాలిటీ తనది. "తింటా, పంటా, ఏదో రోజు పోతా!" ఇది వరుణ్ జీవిత సూత్రం.

ఇందులో హీరోయిన్ క్యారెక్టర్ పేరు హయతి. అంటే లైఫ్ అని అర్థం. పూరి హీరోయిన్ క్యారెక్టర్ల పేర్లు బాగా పెడతాడు అని మనం అనుకున్నాం కదా.. ఇదీ అలాంటిదే! డైరెక్ట్‌గా ముద్దు అడిగితే ఏ అమ్మాయికైనా కోపం వస్తుంది,లాగి ఒక్కటి ఇస్తుంది. హయతి కూడా అంతే. కానీ పెద్దగా రియాక్ట్ అవ్వకుండా "నేనేం అడిగినా? చిన్నముద్దు అడిగినా" అంటుంటాడు. హయతికి కూడా వరుణ్ అంటే ఎక్కడో పాజిటివ్ ఫీలింగ్! కానీ వరుణ్ పెరిగిన విధానానికి తను పెళ్లి చేసుకుని ఒక దగ్గర

ఉండే టైప్ కాదు అని అర్థమైన హీరోయిన్, వరుణ్ కి కావాల్సిన ముద్దు ఇచ్చి తన నుంచి దూరంగా వెళ్ళిపోతుంది. హయతి వెళ్లిపోయాక కానీ తన విలువ తెలియని వరుణ్ తనకోసం వెతుక్కుంటూ వెళ్తాడు. చివరికి వాళ్ళు ఎలా ఒక్కటే అయ్యారు? హీరోయిన్ కోసం వరుణ్ ఎవరెవరితో ఫైట్ చేశాడు? అనేది సినిమా కథ!

కథ పరంగా చాలా లైటర్ వే లో హార్ట్ ఎటాక్ సినిమాని రాసుకున్నాడు పూరి. మరీ ఎక్సైటింగ్ గా ఉండకపోయినా పూరి మార్క్ తో ఓకే అనిపిస్తూ వెళ్తుంది సినిమా. సినిమా బాక్స్ ఆఫీస్ వద్ద యావరేజ్ గా నిలిచిన పూరి మార్క్ ప్రేమ కథ అవడంతో చూడడానికి కొత్తగా బాగుంటుంది.

ఎంత రెక్లెస్ గా బతికేవాడికైనా, ఒక టైం లో డబ్బులు అవసరం వస్తాయి కాబట్టి, అన్ని మూసుకొని సేవింగ్స్ చేసుకోవడం చాలా అవసరం. పూరి అసిస్టెంట్ డైరెక్టర్ గా జాయిన్ అవ్వాలని తెలుగు సినిమా ఇండస్ట్రీలోని పెద్ద పెద్ద దర్శకులు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నటైంలో సీనియర్ దర్శకుడు మురళీ మోహన రావు దగ్గరికి వెళ్లాడు.అప్పుడు ఆయన ఇప్పటికీ నా దగ్గర చాలామంది ఉన్నారు నిన్ను నా దగ్గర పెట్టుకోలేను కానీ నీకుకొన్ని విషయాలు చెప్తాను.అవి నీకు బాగా ఉపయోగపడతాయి అని రెండు విషయాలు చెప్పాడట! ఒకటి! టాప్ డైరెక్టర్ ఎవరు నిన్ను పెట్టుకోరు. ఎందుకంటే వాళ్ళ దగ్గర చాలా మంది క్యూలో ఉంటారు.ఫ్లాప్ డైరెక్టర్స్ దగ్గర నువ్వు పనిచేయవు.సో వాళ్ళు నీకు అవసరం లేదు.కానీ టాప్ డైరెక్టర్ కింద పనిచేస్తున్న కొంతమంది అసిస్టెంట్ డైరెక్టర్స్‌లో బాగా టాలెంటెడ్ అయి ఉండి, వీడు కచ్చితంగా డైరెక్టర్ అవుతాడు అని నీకు ఎవరిని చూస్తే అనిపిస్తుందో వాడితో ఫ్రెండ్షిప్ చెయ్.అప్పుడు వాడి సినిమాకి నువ్వు అసిస్టెంట్ డైరెక్టర్ అవ్వచ్చు.అని సలహా ఇచ్చాడట మురళీ మోహన్ రావు గారు. ఆ సలహాని ఫాలో అయిన పూరి కృష్ణవంశీ తో ఫ్రెండ్షిప్ చేస్తూ"

నిన్నే పెళ్ళాడతా" సినిమాకి అసిస్టెంట్ డైరెక్టర్ గా కూడా పనిచేశాడు. మురళీమోహనరావు గారు ఇచ్చిన రెండవ సలహా. డబ్బులు జాగ్రత్తగా పెట్టుకోమని! ఆ సలహాని పట్టించుకోని పూరి ఓ 70 - 80 కోట్లు పోగొట్టుకున్నాడు.ఆ డబ్బు పోగొట్టుకున్న తర్వాత సేవింగ్స్ ఉండాలి అని పూరికి అనిపించింది ఏమో తెలియదు కానీ.. .ఈ సినిమాలో క్లైమాక్స్ లో నితిన్ పరిస్థితి కూడా అంతే. ఎవరూ వద్దు అంటూ ఫ్రీ సోల్ లా తిరుగుతున్న వరుణ్ రూపాయి వెనకేయడు. కానీ క్లైమాక్స్ లో టక్కుమని పాతిక లక్షలు అవసరం వస్తాయి. తన జీవితంలో పూరి చేసిన తప్పుల వల్ల పూరీ కోల్పోయిన డబ్బులు, ఆ పరిస్థితుల నుంచి నేర్చుకున్న గుణపాటమే ఈ సీను రాసేలా ఇన్స్పైర్ చేసిందేమో మరి!

ఇంటర్వెల్ లో బుల్ ఫైట్ ఫార్మాట్లో జరిగే ఫైట్ సీన్, హీరో హీరోయిన్ కిస్ చేసుకునే సీన్, ఫీలింగ్స్ ని హీరోయిన్ బయట పెట్టి హీరో నుదుటిని ముద్దాడి వెళ్లిపోయే సీన్, ఈ సీక్వెన్స్ అంతా స్వీట్ గా బాగుంటుంది.

డైలాగ్స్ విషయానికొస్తే పూరి పెన్నుని బాగానే సాన పెట్టాడు ఈ సినిమాకి.

"తింటా పంటా ఏదో రోజు పోతా"

"అబ్బాయిలు ప్రేమించేది అమ్మాయిలని పడేసే ప్రాసెస్‌ని, అమ్మాయిలని కాదు. అమ్మాయిలు కూడా ప్రేమించేది ఈ ప్రాసెస్ నే అబ్బాయిల్ని కాదు"

"ఒక మగాడి మనసు ఇంకో మగాడికే తెలుసు"

"మీరందరూ కలిసి నన్ను కుమ్మేసినా కుంటుకుంటూ ఇక్కడిదాకా వచ్చానా లేదా? నా రెండు కాళ్లు తీసేసినా కూడా దేక్కుంటూ వచ్చి పొడిచేస్తాను"

లాంటివి పూరి ఫ్లేవర్ లోనే ఉంటాయి.

పూరి ఫస్ట్ టైం తన సినిమా ఆడియో ఫంక్షన్ ని తనకెంతో ఇష్టమైన, తను కూర్చుని కథలు రాసుకునే బ్యాంకాక్ లోని పటాయాలో చేశాడు. ఈ సినిమాకి అనూప్ రూబెన్స్ సంగీత దర్శకుడిగా వ్యవహరించాడు. పూరి - అనూప్ కి మంచి సింక్ కుదరడంతో టెంపర్, ఇజం, పైసా వసూల్ సినిమాలకి కూడా తను పని చేశాడు. "నువ్వంటే నాకు చాలా చాలా ఇష్టమే" సాంగ్ అప్పటి యూత్ నోళ్ళల్లో విపరీతంగా నానింది. అప్పట్లో "సెలవనుకో మరి ఏడవకే మనసా" అంటూ సాగే పాటని తలుచుకొని తలుచుకొని పాడుతూ లీటర్లు లీటర్లు కన్నీళ్లు కార్చారు అమ్మాయిలు.

అప్పటి సెన్సార్ బోర్డులోని ఒక అధికారిణి చాలా స్ట్రిక్ట్ అవ్వడం మూలాన ఈ సినిమాలోని కీ సీన్ అయిన లిప్ లాక్ సీన్ ను కొంతవరకు కాంప్రమైజ్ అయ్యి క్లాత్ తో కవర్ చేసి తీశాడు పూరి.

టెంపర్

ఒక పక్క బిజినెస్ మాన్ తర్వాత మళ్లీ బ్లాక్ బస్టర్ హిట్ లేదు పూరికి. తీసిన సినిమాలు అయితే యావరేజ్ లేదా డిజాస్టర్. పూరి పని అయిపోయిందేమో అని డౌట్ ప్రేక్షకులకి. పూరి ఇప్పుడు డౌట్స్ క్లియర్ చేయాలి.

శక్తి, ఊసరవెల్లి, దమ్ము, బాద్షా, రామయ్య వస్తావయ్య, రభస. ఒకదానిని మించి ఇంకోటి ఫ్లాపులు. ఊసరవెల్లి రౌడీ కథ కొత్తగా, స్టైలిష్ గా సినిమా బానే ఉన్నా ఎందుకో ఆడలేదు. బాద్షా మంచి టాక్ తెచ్చుకున్నా కూడా కాస్ట్ ఫెయిల్యూర్‌గా మిగిలింది. ఇప్పుడు రామారావుకో సినిమా కావాలి. అది అలాంటి ఇలాంటి సినిమా కాదు. వచ్చి హిట్ అయి వెళ్లిపోతే సరిపోదు. కెరియర్ నే మార్చేసే సినిమా కావాలి. పూరి చెప్పిన కథ నచ్చి ఇక షూటింగ్ కి వెళ్లడమే తరువాయి అనుకున్న తరుణంలో వక్కంతం వంశీ ఒక ఐడియాగా తనకు నాలుగేళ్ల క్రితం చెప్పిన కథ గుర్తొచ్చింది రామారావుకి. ఆ కథ అప్పట్లో విపరీతంగా నచ్చేసింది రామారావుకి. వేరే వాళ్ళ కథ అయితే చేస్తావా భయ్యా? అని పూరిని రామారావు అడగడం, కథ విన్న పూరికి ఆ కథ బాగా నచ్చడంతో సినిమా చేయడానికి ఒప్పుకోవడం అన్ని అలా జరిగిపోయాయి.

కథ పరంగా ఈ సినిమా క్రెడిట్ అంతా వక్కంతం వంశీ గారికే దక్కుతుంది. 'కిక్' తర్వాత ఆయన కెరియర్ లో మళ్ళీ అంత గొప్ప కథ ఇదే ! అంత మంచి కథకి పూరి మార్క్ క్యారెక్టరైజేషన్ తోడవడం, దానికి తోడు నందమూరి తారక రామారావు నట విశ్వరూపం టెంపర్ అద్భుతంగా వచ్చింది.

దొంగతనాలు చేస్తూ ఉన్న దయ అనే పిల్లాడు, దొంగగా కంటే పోలీస్ గా ఎక్కువ సంపాదించవచ్చు, అది కూడా అఫీషియల్ గా అనే క్లారిటీతో ఎలాగైనా పోలీస్ అవ్వాలనుకుంటాడు. పోలీస్ అవ్వాలంటే కష్టపడి చదవాలి. ఈడు కష్టపడి డిగ్రీ కొంటాడు. డిపార్ట్మెంట్ లోకి వచ్చిందే ఆలస్యం కలెక్షన్ మొదలుపెడతాడు. అలా పోలీసులా కాకుండా కలెక్షన్ ఏజెంట్ లా పనిచేసే దయ ఆ ప్రాసెస్ లో ఒక ఘోర నేరానికి పరోక్షంగా కారణం అవుతాడు. అది తెలిసిన దయ ఏం చేశాడు నిందితులని చట్టానికి పట్టించాడా? నిందితులని చట్టానికి పట్టించే క్రమంలో తన ప్రాణాన్ని కూడా ఫణంగా పెట్టేందుకు కూడా ఎందుకు సిద్ధమయ్యాడు? అనేదే టెంపర్ కథ.

టెంపర్ లో నటించింది జూనియర్ ఎన్టీఆర్ కాదు. నందమూరి ఫ్యామిలీ నుంచి పూరి వదిలిన కొత్త నందమూరి తారక రామారావు! సినిమాలో ప్రతి సీను పేకాడేస్తాడు రామారావు. దయ ఫుల్లీ కరప్టెడ్, క్రిమినల్ మైండెడ్, 100% కన్నింగ్. ఇలా తన పాత్రలోని ప్రతి షేడ్ని తన ఫేసు లో పలికిస్తాడు రామారావు. ఈ సినిమాలో హీరో రామారావే, హీరోయిన్ రామారావే, ఐటెం కూడా రామారావే! ఈ సినిమాలో విలన్ ఉన్నా కూడా, ఆ విలన్ని కూడా డామినేట్ చేసే విలనిజం రామారావుది.

దయాకి ఇగో లోపల ఉండదు. చుట్టూ వైఫై లా ఉంటది. దాన్ని విలన్ హార్ట్ చేయడంతో ఇంటర్వెల్ కి ముందు ఇంజన్ వేడెక్కుద్ది దయకి. ఇద్దరు కొట్టుకుంటే అది యుద్ధం! అదే ఒకడు మీదడిపోతే? దండయాత్ర, ఇది దయా గాడి దండయాత్ర!ప్యూర్ పూరి హీరో వంటకం ఇది. ఈ సీన్లో దయా రేజ్ కనిపిస్తుంది. ఫస్ట్ హాఫ్ అంతా నార్మల్గా సాగినా, సెకండ్ హాఫ్ లో ఒక్కో సీన్, అందులోని ఎమోషన్స్ పీక్స్కి వెళ్తాయి.

నిజం చెప్పాలంటే దయా ఒక లుచ్చా. సినిమా మొదటి భాగంలో తనికెళ్ల భరణి ఆస్తి రాయించుకునే సీన్ లో దయాని చూస్తే మనకి చాలా కోపం వస్తుంది. వీడు అసలు మనిషేనా? అనిపిస్తుంది. కానీ అదే దయ సినిమా రెండో భాగంలో తనికెళ్ళ భరణి దగ్గరికి వెళ్లి "కొట్టండి నాన్నా" అని ఎమోషనల్ గా అడిగే సీన్లో మనం కూడా ఎమోషనల్ అయిపోతాం. అలా వెధవలా ఉన్న దయా మనిషిగా మారి మళ్ళీ పుడతాడు. నటుడిగా ఈ సినిమాతో నందమూరి తారక రామారావు మళ్లీ పుట్టాడు.

ఈ సినిమా గురించి టాపిక్ వచ్చినప్పుడు ఆన్ స్క్రీన్ ఎన్టీఆర్ గురించి ఎంత మాట్లాడుకుంటామో, పోసాని కృష్ణమురళి గారి క్యారెక్టర్ గురించి కూడా అంతే మాట్లాడుకోవాలి. ఆర్.నారాయణమూర్తి గారి మీద ఉన్న ప్రేమతో ఈ క్యారెక్టర్ని, ఆయనని చేయమని అడిగాడు పూరి. ఆయన దాన్ని సున్నితంగా తిరస్కరించారు.ఆ పాత్రని పోసాని కృష్ణ మురళి అద్భుతంగా పోషించారు. సినిమా అంతా దయాని ఢీ అంటే ఢీ అనే పాత్ర ఇది. దయాని మూర్తి ఎంత అసహ్యించుకుంటాడు అంటే,మూర్తి లాంటి మంచోడికి కూడా ఏదైనా సునామీ వచ్చివీడ్ని మింగేస్తే బాగుంటది అని అనిపించేంత!

పై అధికారి ఎదవ అయితే ఆడికి సెల్యూట్ కూడా చేయని మనస్తత్వం మూర్తిది.అదే పై అధికారి మారినప్పుడు "మీరు మీ తల్లి కడుపులో నుంచి పుట్టడానికి ఎంత కష్టపడ్డారో నాకు తెలియదు గానీ, మీరు మీలో నుండి పుట్టడానికి నానా సంకలు నాకుతున్నారు సార్" అని ఉద్వేగంగా అంటాడు. మూర్తి క్యారెక్టర్ దయాకి సెల్యూట్ చేసే సీన్లో సినిమా చూస్తున్న నాకు పలుమార్లు రోమాలు నిక్కబడుచుకోవడం ఇంకా గుర్తు.పూరి ఈ సీన్ ని తీసిన విధానం అలాంటిది మరి.ఏ సునామీనో వచ్చి వీడిని చంపేస్తే

బాగుంటది అని ఫీలయిన మూర్తి క్యారెక్టర్ కూడా మార్చి, మార్చి సెల్యూట్ కొడుతుంటే దానికి వచ్చే హై వేరు!

ఇక ప్రీ క్లైమాక్స్ కోర్ట్ సీన్ ఈ సినిమాకి ఆయువు పట్టు లాంటిది. "అమ్మాయిని రేప్ చేసింది నలుగురు కాదు ఐదుగురు. ఆ ఐదవ వాడ్ని నేనే" అంటూ దయ నేరాన్ని తన మీద తనే వేసుకోవడం ఆడియన్స్‌కి బిగ్ షాక్. ఇది వక్కంతం వంశీకి వచ్చిన ఒక బ్రిలియంట్ థాట్. కథ అంతా ఓకే అయిపోయినా కూడా ఎండింగ్‌లో ఇంకేదో కావాలి అని తాను మల్లగుల్లాలు పడి ఈ పాయింట్‌ని యాడ్ చేయడం, స్క్రిప్ట్ దశలో ఆ పాయింట్‌కి పూరి ఎగ్జయిట్ అయిన విధానాన్ని గురించి వక్కంతం వంశీ ఇటీవలే ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు. నాకు తెలిసి ఒక రచయితకి అలాంటి హై చాలా రేర్‌గా వస్తుంది.

సినిమా అంతా డైలాగ్స్ ఒక ఎత్తు అయితే, కోర్ట్ సీన్లో పూరి రాసిన మాటల తూటాలు ఇంకొక ఎత్తు.

"ఒక అమ్మాయిని చూడగానే వెంటనే రేప్ చేయగలుగుతున్నాం సార్! మీరు వెంటనే శిక్ష వేయగలుగుతున్నారా?"

"సార్ వీళ్ళందరి ముందు తప్పు చేశానని చెప్పే దమ్ము నాకుంది. తెల్లారి సరికల్లా మమ్మల్ని ఉరి తీసే దమ్ము మీకుందా?

"ఈ దేశంలో ఉరి శిక్ష పడ్డ ఖైదీలు 52 మంది ఉన్నారు సార్, ఏ సంక్రాంతికో, శివరాత్రికో ఒక్కొక్కడిని వేసుకుంటూ పోతే మా టోకెన్ నెంబర్ వచ్చేసరికి పాతికేళ్లు సార్. ఈ లోపు ఎంత మంది సంధ్యలు, ఎంతమంది శృతిలు సార్? అందుకే సార్ ఈ దేశమంటే అంత ఇష్టం నాకు. ఈ కంట్రీలో ఉండే ఫ్రీడమ్ ఏ కంట్రీలో ఉంటుంది చెప్పండి సార్? మేరా భారత్ మహాన్! అయాం ప్రౌడ్ టు బి ఏన్ ఇండియన్."అంటూ మన జ్యుడీషరీ సిస్టం మీద సెటైర్ వేశాడు పూరి.

ఇక ఈ సినిమా చూడడం పూర్తవ్వగానే తన వీపు మీద నాన్న హరికృష్ణ

గర్వంగా చరచడం, అమ్మ కన్నీళ్ళతో నుదుటిపై ముద్దు పెట్టుకోవడం తనకి ఎప్పటికీ గుర్తుండి పోతుందని రామారావు ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు. టెంపర్ రామారావుకి రీ బర్త్. ఆడియో ఫంక్షన్ లో పూరి అన్నట్టు టెంపర్ తర్వాత రామారావు ఎన్నో మూవీస్ చేయొచ్చు, మూవీస్ ఎన్నో కలెక్షన్స్ సాధించవచ్చు కానీ టెంపర్ తాలూకు ఇంపాక్ట్ ఎప్పటికీ ఉండిపోతుంది. ఎంతలా అంటే ఆ సినిమాని ఎన్ని భాషల్లో రీమేక్ చేసినా తారక్ రేంజ్ పెర్ఫార్మెన్స్ ని కనీసం టచ్ కూడా చేయలేనంతలా!

హీరోలు పూరితో పని చేయకముందు ఒకలా పూరితో పని చేసిన తర్వాత మరోలా అవుతారు.హీరోలతో పూరి మ్యాజిక్ చేస్తాడు.ఒకరవితేజ, ఒక రామారావు,ఒక మహేష్ బాబు, ఒక రామ్ పూరితో వర్క్ చేశాకే వీళ్ళ కెరియర్స్ టర్నింగ్ పాయింట్స్ తీసుకున్నాయి.

ఈ సినిమాలో బీచ్ ఫైట్ మరొక హైలైట్. సెమీ కాన్షియస్‌గా ఉంటూ చేసే ఆ ఫైట్ లో హీరోని ఎలివేట్ చేస్తూనే మనల్ని నవ్విస్తుంది. ఇలాంటి ఫైట్ సీన్లు డిజైన్ చేయడం పూరీకి పెన్నుతో పెట్టిన విద్య. కేవలం పూరి మాత్రమే క్రియేట్ చేయగలిగే మాస్ స్టఫ్ అది.

రిలీజ్ రోజు మార్నింగ్ షో అయిపోయాక "అన్నా! ఆకలి తీరిపోయింది" అని ఒక అభిమాని థియేటర్లో గట్టిగా అరవడం తనకి ఇంకా గుర్తు అని వక్కంతం వంశీ ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు. టెంపర్ ఆడియో ఫంక్షన్ లో తన ఫాన్స్‌కీ రామారావు "మీరు కాలర్ ఎత్తుకునే సినిమాలు చేస్తా" అని మాటిచ్చాడు. టెంపర్ రిలీజ్ రోజు రామారావు ఫాన్స్ ఎత్తిన కాలర్స్ ఇప్పటివరకు దించలేదు. రామారావు దించనీయడు కూడా!

ఇస్మార్ట్ శంకర్

జ్యోతిలక్ష్మి, ఇజం, రోగ్, పైసా వసూల్, మెహబూబా. అన్నీ అస్సాం! పూరి పని అయిపోయింది. పూరి అవుట్ డేటెడ్. పూరిలో విషయం అయిపోయింది. పూరి ఇంక పిచ్చ లైట్. పూరి పదే పదే అదే అనాధ రొట్టని తిప్పి తిప్పి తీస్తున్నాడు. ఇండస్ట్రీలో పూరి గురించి టాక్ ఇది.

TNR అని ఒక ఇంటర్వ్యూయర్ ఉండేవారు. క్యారెక్టర్ ఆర్టిస్ట్ హేమని ఆయన ఇంటర్వ్యూ చేస్తున్నారు. ఆవిడ పూరిని తమ్ముడిలా ఫీల్ అవుతుంది. పూరి పెళ్లిలో కన్యాదానం చేసింది కూడా ఆవిడే! TNR పూరి టాపిక్ తెచ్చినప్పుడు "నా తమ్ముడు తప్పకుండా హిట్ కొడతాడు" అని ఆవిడ అంది. తథాస్తు దేవతలు "తథాస్తు" అన్నారనుకుంటా! ఇస్మార్ట్ శంకర్ తో బ్లాక్ బస్టర్ కంబ్యాక్ ఇచ్చాడు పూరి.

రామ్ పోతినేని చాక్లెట్ బాయ్. తను రావాలి అనుకున్నా కూడ లవర్ బాయ్ ఇమేజ్ నుంచీ ఎందుకో బయటికి రాలేకపోయాడు రామ్. కెరియర్ బండి ఏదో అలా నడుస్తుంది. గుడ్ బాయ్ క్యారెక్టర్స్ చేసి, చేసి చిరాకు వచ్చేసింది రామ్‌కి. ఇలాంటి టైం లో పూరి – రామ్ కాంబినేషన్ సెట్ అయింది. పూరి తన దగ్గర ఉన్న కథలు కాకుండా రామ్ కోసం కొత్త కథ,కొత్త క్యారెక్టర్ డిజైన్ చేయడం మొదలుపెట్టాడు.

బ్రెయిన్ లో చిప్ ఇన్‌స్టాల్ చేయడం లాంటి ఇంగ్లీష్ సినిమా కాన్సెప్ట్ కి తెలంగాణ యాస, మాస్సీ క్యారెక్టరైజేషన్ యాడ్ చేసి ఇస్మార్ట్ శంకర్ కథ రాసుకున్నాడు పూరి.కథ పరంగా పూరి వీకెస్ట్ వర్క్‌లో ఇస్మార్ట్ శంకర్ ఒకటి,అయినా కూడా బాక్స్ ఆఫీస్ దగ్గర ఇస్మార్ట్ శంకర్ మ్యాజిక్ చేసింది.దానికి రెండు ముఖ్య కారణాలు.

1) రామ్ కి పూరి ఇచ్చిన మేకోవర్, డైలాగ్స్

2) మణిశర్మ ఇచ్చిన సాంగ్స్

"ఇస్మార్ట్‌శంకర్", "దిమ్మక్ ఖరాబ్" సాంగ్స్ అప్పట్లో తెలుగు రాష్ట్రాలని ఒక ఊపు ఊపాయి. ఫేడ్ అవుట్ అయిపోయిన మణిశర్మ ఈ సినిమా తర్వాత దాదాపు 15 సినిమాలు సైన్ చేశాడంటేఈ సినిమా మ్యూజిక్తో ఆయన చేసిన రచ్చ మనం అర్థం చేసుకోవచ్చు. వానపాములా అయ్యాడు అనుకున్న పూరి, తోక తొక్కిన తాచులా లేచి నిల్చున్నాడు. రామ్‌కి మాస్‌లో విపరీతంగా ఇమేజ్ పెంచేసిన సినిమా ఇస్మార్ట్ శంకర్. క్యారక్టరైజేషన్ మీద పూరి కాన్సెంట్రేట్ చేస్తే మాస్ ఆడియన్స్ ఏరేంజ్ లోఎంజాయ్ చేస్తారో మళ్లీ చూపించిన సినిమా ఇస్మార్ట్ శంకర్.

"మార్ ముంత, చోడ్ చింత"

" ఉస్తాద్ ఇస్మార్ట్ శంకర్!"

"నేను జైల్ నుంచి తప్పించుకుంది బార్కాస్ బిర్యాని తిననీకి, యాట కొయ్యనీకి

"పెద్దమ్మ గుడిలో నిన్ను మొక్కి చాన్నాళ్లయింది.. నా యాట నువ్వే అని అమ్మ మీద ఒట్టేసినా.... నువ్వే నా పొట్టేళ్!"లాంటి డైలాగ్స్ మాస్ ఆడియన్స్ తో విజిల్స్ వేయించాయి.

బి,సి సెంటర్స్‌లో సినిమా దుమ్ము రేపింది. పాటలు, ఫైట్లు,డైలాగ్స్ కోసం రిపీట్స్ వేశారు జనం. పూరి పని అయిపోయింది అన్న వాళ్ళే పూరి ఈజ్ బ్యాక్ అన్నారు. క్లైమాక్స్ ఫైట్ లో రామ్ బాడీ రివీల్, దానికి మణిశర్మ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ క్లైమాక్స్ ని నెక్ట్ లెవెల్ కి తీసుకెళ్లాయి. సినీ క్రిటిక్స్ సినిమా మీద నెగిటివ్ గానే మాట్లాడినా అవేవీ లెక్కలోకి రాకుండా 19 కోట్లకు అమ్మిన సినిమా 38 కోట్లు కలెక్ట్ చేసి రామ్ కెరియర్ లోనే బిగ్గెస్ట్ హిట్ గా నిలిచింది.

ఈ సినిమా షూటింగ్ సమయంలో చేతిలో కనీసం 50,000 లేని సిచువేషన్ కూడా ఫేస్ చేసిన పూరి, ఈ సినిమాకి ఒక నిర్మాత అవడం వల్ల లాభాన్ని చవిచూశాడు.

"నీ జాతిల నా పుల్ల!"

"ఆ నా అవడ!"

లాంటి డబల్ మీనింగ్ బూతు డైలాగులని యూత్ విపరీతంగా ఎంజాయ్ చేశారు. జీవితం ఎవరిని వదిలిపెట్టదు! అందరి సరదా తీర్చేస్తది. పూరికి కూడా తీరిపోయింది. కానీ సరదా తీరిపోయాక కూడా సక్సెస్ కోసం కష్టపడే వాడే తోపు! అలా పూరి పడ్డ కష్టానికి దొరికిన అపురూపమైన సక్సెస్ ఇస్మార్ట్ శంకర్.

పూరి... లైగర్.....
నీయబ్బ!

గెలుపోటములు సహజం. ప్రయత్నాలే నిజం! పూరి తన కెరీర్లో చాలా ఫ్లాప్స్ ఇచ్చాడు, డిజాస్టర్స్ ఇచ్చాడు. కానీ ఏ రోజూ పూరి ఫెయిల్ అయినట్టు నాకు అనిపించలేదు. 'నేను నా రాక్షసి' సినిమాలో సూసైడ్స్ గురించి చెప్పాలనుకున్నాడు. 'దేవుడు చేసిన మనుషులు' సినిమా ఒక ఎక్స్పరిమెంట్. తొక్కేసినప్పుడు ఒక కథ తొక్క వెయ్యనప్పుడు ఒక కథ. ఈ తొక్కలో సినిమా మనకెందుకు అని ఆడియన్స్ పట్టించుకోలేదు అది వేరే విషయం. మెహబూబా ఒక క్యూట్ లవ్ స్టోరీ కేవలం పూరి జగన్నాథ్ మాస్ దర్శకుడు అవ్వడం వల్ల అది ఫ్లాప్ అయిందేమో. వేరే ఎవరు తీసిన యావరేజ్ గా మిగిలేది. కెరీర్లో సినిమాలు ఫెయిల్ అయ్యాయి కానీ పూరి ఎప్పుడు ఫెయిల్ అవ్వలేదు.

ఆగస్టు 25 2022. పూరి ఫెయిల్ అయ్యాడేమో అని మొదటిసారి నాకు డౌట్ వచ్చింది. ఆరోజే లైగర్ రిలీజ్ అయింది. పూరిని మనస్ఫూర్తిగా "నీ అబ్బ" అని నేను తిట్టుకున్న రోజు అదే. పూరిని కాలర్ పట్టుకొని లాక్కొచ్చి "నువ్వు కాదు రా బాబు ఇది. నువ్వు వేరే" అని అనాలి అనిపించింది. మొదటిసారి పూరి సినిమా చూసి బయటికి వచ్చిన నాకు ఒకటంటే ఒక్క డైలాగ్ కూడా గుర్తులేదు. బావుంది అనుకోడానికి ఒక సీన్ కూడా కనిపించలేదు.

పూరి జగన్నాథ్ - విజయ్ దేవరకొండ కాంబినేషన్ అనగానే సినిమాలో ఆటిట్యూడ్ కి కొదవుండదు అని ఫిక్స్ అయిపోయారు ప్రేక్షకులు. కరణ్ జోహార్ లాంటి ప్రొడ్యూసర్ తో చేతులు కలిపి, తెలుగు సినిమాల్లో మైక్ టైసన్ అనే ఇమేజినేషన్ కి కూడా అందని విషయాన్ని నిజం చేసి

చూపించి, భారీ హంగామాతో కోట్ల బడ్జెట్ తో బయటికి వచ్చిన సినిమా లైగర్.

విజయ్ దేవరకొండ తన బాడీని తను ఈ క్యారెక్టర్ కోసం ట్రాన్స్ఫార్మ్ చేసుకున్న విధానం అద్భుతం.కష్టమంతా స్క్రీన్ మీద కనిపిస్తుంది కానీ సినిమా ఆడడానికి అది ఒకటే సరిపోదు కదా.లైగర్ అంతలా ట్రోల్ అవ్వడానికి సినిమా రిలీజ్‌కి ముందు టీం చూపించిన ఓవర్ కాన్ఫిడెన్స్ కూడా ఒక కారణం. ఇండియాకు ఆగ్ లాగా దేంగే అనుకుంటే థియేటర్లకు బాంబు లగా దేంగే అయింది.ఒకనటుడిగా తోటి నటీనటుల పర్ఫామెన్స్ గురించి నేను మాట్లాడకూడదు. నేను మాట్లాడితే అది వెక్కిరించినట్టు అవుతుంది కాబట్టి నేను ఈ సినిమాలో చూసిన కొన్ని అద్భుతమైన పర్ఫామెన్స్‌ల గురించి మాట్లాడకుండా నా రెండు జేబుల్లో రెండు చేతులు పెట్టుకొని నెక్ట్స్ పేరాకి వెళ్ళిపోతున్నాను.

అన్ని చూసుకొని అర్జున్ రెడ్డి రిలీజ్ డేట్ రోజున లైగర్ రిలీజ్ చేశారు. పెళ్లిళ్లన్నీ ముహూర్తాలు చూసుకునే ప్లాన్ చేస్తారు. కొన్ని ఆగిపోతాయి,కొన్ని పెళ్లి తర్వాత వీగిపోతాయి. లైగర్ కూడా అంతే. ఈ సినిమాలో కొన్ని క్యారెక్టర్స్ అయితే డైలాగ్ చెప్పమంటే అరుస్తుంటాయి. ఇంకా సినిమా రన్ అవుతుంది అనుకున్న టైం లో వాడెవడో వచ్చి కోకా కోకా అంటాడు. కొన్ని లాజిక్స్ నైతే మర్డర్ చేయడం కాదు పోస్టుమార్టం చేసేసారు ఏకంగా. ఎక్కడ తేడా వచ్చిందో తెలియదు కానీ పూరి సినిమాని నేను అలా చూడలేకపోయాను. ఏ బాక్సింగ్ సినిమాలోనైనా ఒక ట్రైనింగ్ పీరియడ్ ఉంటుంది. ఇందులో అది కూడా ఉండదు. బీచ్‌కి వెళ్లి రెండు సార్లు టైర్లు లేపుతాడు అంతే. దశ దిశ లేని సినిమా లో కామెడీ పీస్ అవ్వడానికి ఫ్లైట్ ఏసుకొని వస్తాడు మైక్ టైసన్. ఒక నట శిరోమణి గురించి మాత్రం నేను మాట్లాడదలచుకోలేదు.

ఈ సినిమాకి అడుగడుగునా ఏదో కొత్తగా చేస్తున్నామనుకొని చెత్తగా చేసినవే కనిపిస్తాయి. అందులో ఒకటి మ్యూజిక్ డైరెక్టర్ లేకపోవడం. ఇస్మార్ట్ శంకర్ విజయంలో పాటలు ఎంత కీలకపాత్ర పోషించాయో తెలిసి కూడా పూరి ఈ సాహసం చేశాడంటే దాన్నేం అనుకోవాలో నాకైతే అర్థం కాలేదు సినిమా టీం రిలీజ్ చేసిన ట్రైలర్ కి బ్యాక్ గ్రౌండ్ లో ఒక సాంగ్ ప్లే అవుతూనే ఉంటుంది. అది ట్రైలరో వీడియో సాంగ్ అర్థం కాదు. ఇక నీలి చిత్రాల రిఫరెన్స్ తో తీసినట్టు ఒక సీన్ ఉంటుంది. దాని గురించి మనం మాట్లాడలేం.

ఒక సినిమా ప్రాసెస్ ని బిగినింగ్ నుంచి ఎండింగ్ దాకా చూసిన వాడిగా ఎలాంటి పరిస్థితుల్లో ఆయా నిర్ణయాలు తీసుకున్నారు నేను అర్థం చేసుకోగలను కానీ ఆ చిన్న ఎక్స్‌పీరియన్స్ కూడా నన్ను నేను కన్విన్స్ చేసుకోవడానికి సరిపోవట్లేదు. లైగర్ లాంటి దరిద్రపుగొట్టు సినిమా తర్వాత పూరి నుంచి ఇంకో సినిమా వస్తుందంటే ఎవరైనా పెద్దగా ఇంట్రెస్ట్ చూపరు. కానీ డబల్ ఇస్మార్ట్ అనే సినిమా అనౌన్స్ చేయగానే సోషల్ మీడియాలో నేను చూసిన ఒక కామెంట్‌ని మీకు ఇక్కడ రిఫర్ చేస్తున్నాను.

"నీ కోసం ఇంకోసారి ఎర్రి పప్పనవ్వడానికి రెడీ, ఇంకో రెండు సార్లు ఎర్రిపప్పని అవడానికి రెడీ, నీ కోసం ఎన్ని సార్లు అయినా ఎర్రి పప్ప అవ్వడానికి నేను రెడీ రా పూరి"

మాస్ ఆడియన్స్ కి పూరి అంటే ఎంత పిచ్చో ఈ ఒక్క కామెంట్ మనకు అర్థమయ్యేలా చేస్తుంది.

సినిమా డిజాస్టర్ అయిన తర్వాత సోషల్ మీడియాలో ఓ రేంజ్‌లో ట్రోల్స్ పడ్డాయి. దానికి కారణం రిలీజ్ కి ముందు ఇంటర్వ్యూలో చార్మి, పూరి విజయ్ దేవరకొండ ని ఈ సినిమాకి ఎలాంటి బాక్సాఫీస్ నెంబర్స్‌ని

ఎక్స్పెక్ట్ చేస్తున్నారు అని అడగగా విజయ్ దేవరకొండ " నేనైతే లెక్క 200 (200cr) నుంచి స్టార్ట్ చేస్తాను. దానికి తక్కువ వస్తాయి అని అయితే నేను అస్సలు అనుకోవట్లేదు" అని అనడం. సినిమా తర్వాత విజయ్ అసలు ఫైనల్ కట్ చూడలేదు అనే ఒక రూమర్ కూడా బయటకు వచ్చింది అది ఎంతవరకు నిజమనేది మనకు తెలియదు. పూరి కెరీర్ లో చాలా చేదు జ్ఞాపకాలు ఉన్నాయి. లైగర్ అసలు ఏ రకమైన జ్ఞాపకం గానూ ఉండకూడని సినిమా.

ఈ సినిమాకి మ్యూజిక్ డైరెక్టర్ లేదు.అసలు మ్యూజిక్ డైరెక్టర్ అంటే ఎవరు? సినిమా కథ విని తన పాటలతో బ్యాక్ గ్రౌండ్ స్కోర్ తో సినిమా అంతా ఆ ఫీల్ని క్యారీ చేసేవాడు, ఆడియన్స్ని ఫీల్ అయ్యేలా చేసేవాడు.ఈ సినిమాకి మ్యూజిక్ డైరెక్టర్ లేదు.మ్యూజిక్ సూపర్వైజర్ అని ఒకడిని పెట్టుకున్నారు.ఆడు అక్కడివీ, ఇక్కడివీ ఏరుకొచ్చి ఇందులో దూరుస్తాడన్న మాట. అద్భుతః

లైగర్ రిలీజ్ తర్వాత ఒకానొక సందర్భంలో పూరి "హిట్స్ తీయగానే మనం జీనియస్ లా కనిపిస్తాం. ఫ్లాప్ తీయగానే మనం ఫూల్స్ లా కనిపిస్తాం" అన్నాడు.నాకు పూరి ఎన్ని ఫ్లాప్స్ తీసినా కూడా ఫూల్ లాగా కనిపించలేదు కానీ, ఈ సినిమా చూసినప్పుడు మాత్రం సిల్లీగా అనిపించాడు.

పూరి కొంత భాగం షూట్ చేసిన ప్రాజెక్ట్ ఆగిపోవడం నాకు తెలిసి ఇదే మొదటి సారి.అదే JGM. దానికి కారణం లైగర్ రిజల్ట్.కెరియర్ లో ఎన్నో ఎత్తుపల్లాలు చూశాడు పూరి. హిట్స్ చూశాడు, ఫ్లాప్స్ చూశాడు, డిజాస్టర్ చూశాడు, బ్లాక్ బస్టర్ చూశాడు, ఇండస్ట్రీ హిట్స్ కూడా చూశాడు. అవన్నీ వేరు, లైగర్ వేరు.ఇప్పుడు పూరి మీద ఆడియన్స్కి డౌట్స్ లేవు.పూరి పనైపోయింది అని ఫిక్స్ అయిపోయారు.వాళ్ల దృష్టిలో పూరి అనేవాడు ఒక అల. పడ్డాడు, లేచాడు మళ్ళీ పడ్డాడు.

అక్కడే ఆడియన్స్ పప్పులో కాలు కాదు, కంప్లీట్‌గా బాడీని వేసేస్తున్నారు. పూరి అనే వాడు అల కాదు. పూరి ఒక సముద్రం. ఇండస్ట్రీలో గొప్ప గొప్ప సినిమాలు తీసిన దర్శకులు అందరూ ఒక స్టేజ్ కి వచ్చేసరికి ఫేయిడ్ అవుట్ అయిపోయి సినిమాలు తీయడం ఆపేశారు.పూరి అలా అవ్వడాన్ని నేను ఒప్పుకోను.పూరి అలా అవ్వడం అనే విషయాన్ని నేను ఊహించుకోవడానికి కూడా ఇష్టపడను.

పూరి ఇంత పెద్ద డిజాస్టర్ ఇచ్చాక కూడా మెగాస్టార్ చిరంజీవి లాంటి ఒక వ్యక్తి "నా సినిమా ఏమైంది? నాకోసం ఏమైనా రాస్తున్నావా?" అని అడిగాడంటే అది పూరి స్థాయి. పూరి మళ్లీ కంబ్యాక్ ఇస్తాడు . ఆ కం బ్యాక్ ఇచ్చిన రోజు ఈ పుస్తకాన్ని తీసుకెళ్లి పూరి మొహాన కొట్టి నువ్వు మళ్ళీ హిట్ కొడతావని నాకు ముందే తెలుసు అని గర్వంగా చెప్తాను.

ట్రైన్ ని టైంతో కంపేర్ చేస్తూ ఒక సందర్భంలో పూరి ఒక విషయం చెప్పాడు. మన టైం రాదేమో అని సినిమా ఫీల్డ్ వదిలేసి వెళ్ళిపోతుంటారు కొందరు. అలాంటి వాళ్ళ కంటే మన టైం అంటే మన ట్రైన్ వస్తుందని ఇండస్ట్రీ అనే ప్లాట్ ఫామ్ మీద ఆడుకునే వాళ్లంటే నాకు ఇష్టం అని.పూరి తర్వాత సినిమా కూడా హిట్ అవ్వచ్చు, ఫ్లాప్ అవ్వచ్చు, డిజాస్టర్ అవ్వచ్చు కానీ పూరి ఇదే ప్లాట్ఫారం మీద ఆడుకుంటుంటాడు. మళ్లీ ఓ సాలిడ్ హిట్టు కొడతాడు. పూరి, నేను ఒకే స్టేషన్ లో ఉన్నాం. తన ట్రైన్ వచ్చే టైంకి నేనే దగ్గరుండి ఎక్కిస్తా!

పూరి...లావణ్య...
ఓ ప్రేమ కథ!

ఇండస్ట్రీకి వచ్చిన కొత్తలో రోజు వారీ ఖర్చుల కోసం ఘోస్ట్ డైరెక్షన్ చేసేవాడు పూరి. అలా ఓ రోజు డైరెక్షన్ చేస్తుండగా, కొంతమంది జనం నిలబడి షూటింగ్ చూస్తున్నారు. అందులో ఒక అమ్మాయి బాగా నచ్చింది పూరికి. ఆ అమ్మాయి దగ్గరికి వెళ్లి,

"పెళ్లి చేసుకునే ఉద్దేశం ఉంటే ఫోన్ చెయ్!"

అని చేతిలో విజిటింగ్ కార్డ్ పెట్టి వచ్చేశాడు పూరి. ఒకానొక ఇంటర్వ్యూలో పూరి ఈ విషయాన్ని చెప్పుకొచ్చినప్పుడు నాకు చాలా ఎక్సైటింగ్ గా అనిపించింది.

తనకి నచ్చిన అమ్మాయి దగ్గరికి వెళ్లి ఒక్క మాటతో తాడోపేడో తేల్చుకున్న విధానం నాకు బాగా కనెక్ట్ అయింది. అందుకే నా మొదటి సినిమాలో హీరో హీరోయిన్ కి ప్రపోజ్ చేసే సీన్ పూరీ లైఫ్ లోని ఈ ఇన్సిడెంట్ నుండి కాపీ కొట్టాను.

విసిటింగ్ కార్డ్ ఇచ్చిన అమ్మాయి ఎంతకీ ఫోన్ చేయకపోయేసరికి, వారం రోజుల తర్వాత పూరి తను ఎవరితో అయితే షూట్ చేశాడో ఆ షూట్‌లోని హీరోయిన్‌ని మళ్లీ అదే ప్లేస్ కి తీసుకొని వెళ్లి, మళ్లీ ఇక్కడ షూటింగ్ చేయాలి అన్నట్టు వాకబు చేస్తూ ఆ షూట్ హీరోయిన్‌ని లావణ్య గారితో మాట్లాడమన్నాడు. ఆ హీరోయిన్ లావణ్య గారి దగ్గరికి వెళ్లి " మేం నీకోసమే వచ్చాము,ఆ అబ్బాయి నిన్ను పెళ్లి చేసుకుందాం అనుకుంటున్నాడు నువ్వు ఒకసారి కాల్ చేస్తే మాట్లాడతాడంట లేదంటే వాళ్ల పేరెంట్స్ ని తీసుకొని డైరెక్ట్ గా మీ ఇంటికి వస్తానంటున్నాడు" అని చెప్పింది. అప్పుడు లావణ్య గారు " ఇలాంటి వేషాలు అన్నీ నా దగ్గర

నడవవు, ఆ కార్డు నేను అప్పుడే పడేసాను. చేసి ఇక్కడ నుంచి వెళ్లిపోండి " అన్నారట. జస్ట్ ఒక్కసారి కాల్ చేసి మాట్లాడు లేదంటే మీ ఇంటికి వచ్చేస్తాను అంటున్నాడు అని చెప్పడంతో లావణ్య గారు ఒక వారం రోజుల తర్వాత పూరి నెంబర్ ఇచ్చిన నెంబర్ కి కాల్ చేసింది. ఒక ఫైవ్ మినిట్స్ బయట కలిసి మాట్లాడాలి అని అడిగిన పూరి, లావణ్య గారిని కలిసి తన ఫ్యామిలీ గురించి తన గురించి తన పుట్టు పూర్వోత్తరాలు ,తన కెరియర్ గురించి మొత్తం చెప్పి ఇష్టమైతే మా ఇంటికి లెటర్ రాయి అని ఇంటి అడ్రస్ ఇచ్చి వెళ్ళిపోయాడు. పూరి సిన్సియారిటీ నచ్చడంతో లావణ్య గారికి పూరి మీద ఇష్టం మొదలైంది

పూరి అసిస్టెంట్‌గా ఉన్నప్పుడే లావణ్య పూరి ఒకరినొకరు ప్రేమించుకున్నారు. ఓ రోజు సరదాగా లంచ్‌కి వెళ్దాం అనుకున్నారు. ఒక రెస్టారెంట్ లోకి వెళ్లి ఒక ఫుల్ కోడిని ఆర్డర్ చేసిందావిడ. పూరి షాక్. ఎందుకంటే పూరి దగ్గర చాలా తక్కువ డబ్బులు ఉన్నాయి. ఎందుకులే అని పూరి తనకి ఏం ఆర్డర్ చేసుకోకుండా ఆవిడ తింటుంటే చూస్తూ కూర్చున్నాడు. చూస్తుండగానే లావణ్య గారు ఫుల్ కోడిని తినేసింది. పూరి తన దగ్గర ఉన్న డబ్బులతో బిల్ కట్టేసి బయటకు వచ్చేసాడు. ఆరోజు మొదటిసారి లావణ్యని పెళ్లి చేసుకోవాలంటే భయం వేసింది అని ఓ ఇంటర్వ్యూలో చెప్పారు పూరి. అసలు ఈ అమ్మాయిని మనం పోషించగలమా అనే డౌట్ వచ్చిందంట పూరికి. ముందు ఆ తర్వాత ఎప్పుడూ ఆవిడలా తినలేదని ఆ రోజేదో ఆకలి మీద తినిందని కానీ ఆరోజు మాత్రం భయపడ్డాను అని పూరి చెప్పాడు.

పూరి పెళ్లి జరిగిన విధానం కూడా చాలా గమ్మత్తుగా ఉంటుంది. డబ్బులు లేకపోవడంతో నిన్నే పెళ్ళాడుతా అసిస్టెంట్ డైరెక్టర్స్ అందరూ తలా ఒక ఐటెం కొని పెళ్లి జరిపించారు. ఒకరు తాళిబొట్టు, ఒకరు పెళ్లి

బట్టలు, ఒకరు కేస్ కూల్ డ్రింక్స్! అలాగన్నమాట! అలా పెళ్లి చేసుకొని కూల్ డ్రింక్ తాగేసి మళ్లీ షూట్‌కి వెళ్ళిపోయాడు పూరి!

"ప్రేమించిన అమ్మాయి ఫోన్ చేసి పెళ్లి చేసుకుందాం అని అడిగితే నా జేబులో 200 తప్ప ఏమీ లేవు" అని చెప్పిన పూరి, "నీ దగ్గర రూపాయి లేకపోయినా నేను నిన్నే పెళ్లి చేసుకుంటాను" అని చెప్పిన లావణ్య, "నిన్నే పెళ్ళాడతా" షూట్ లంచ్ బ్రేక్ లో గుళ్లో వీళ్ళిద్దరి పెళ్లి. స్వీట్ లవ్ స్టోరీ వీరిది!

కాల క్రమేపి పూరికి పెళ్లిళ్ల మీద ఒపీనియన్ మారిపోయింది, పెళ్లిళ్లు చేసుకోవడం మానేయండి అంటూ యూత్ కి తన మ్యూజింగ్స్ ద్వారా ఉపదేశాలిస్తూ వస్తున్నాడు. ఆడది లేకుండా మగాడు బతకలేడు, మగాడు లేకుండా ఆడది బతకలేదు, ఇద్దరు కలిసి అసలు బతకలేరు అని ఒకానొక సందర్భంలో పూరి చెప్పాడు.

కానీ అదే పూరీని ఒక ఇంటర్వ్యూ లో యాంకర్ "మీ జీవితంలో మీరు అన్నీ కోల్పోయినప్పుడు, మీ పక్కన ఎవరున్నారు" అని అడగ్గా "ఇంకెవరు ఉంటారు? నా భార్యే!" అని అన్నాడు. పూరి మీద లావణ్య గారికి ఉన్న ప్రేమ అన్ కండిషనల్! పూరి స్ట్రగుల్ అవుతున్న అసిస్టెంట్ డైరెక్టర్ అయినా, హిట్స్ లో ఉన్న టాప్ డైరెక్టర్ అయినా, అన్ని కోల్పోయిన అభాగ్యుడైనా లావణ్య గారికి పూరి ఈజ్ పూరి అంతే! ఒక మామూలు ఇండియన్ ఫ్యామిలీ మాన్ లాగా పూరి బిహేవ్ చేయలేకపోవడం పూరి నేచర్. పూరి ఎలా ఉన్నా పూరీని లావణ్య గారు అంతే ఇష్టపడడం పూరి లక్!

ప్రభాస్ లాంటి పాన్ ఇండియన్ స్టార్ తనకు తానుగా వచ్చి, ఆకాష్ పూరి హీరోగా వచ్చిన రొమాంటిక్ సినిమా ప్రమోషన్లలో పాల్గొని, తను రావడానికి కారణం లావణ్య గారు, ఆవిడ నేచర్ అని చెప్పడం ఆవిడ మంచితనానికి నిదర్శనం! ఆవిడకి నా పుత్ర ప్రేమ.

పూరి - అలీ - అమ్మవారు

కొన్ని కాంబినేషన్స్‌కి తిరుగుండదు. హీరో - దర్శకుడు,దర్శకుడు - సంగీత దర్శకుడు, దర్శకుడు - కెమెరామెన్ ఇలా కొన్ని కాంబినేషన్లు విపరీతమైన సక్సెస్‌ని చూస్తాయి. వాళ్లకు కుదిరి వేవ్ లెంత్ ద్వారానే అది సాధ్యపడుతుంది. అలాంటి ఒక కాంబినేషన్ పూరి - అలీది. పూరి అలీ మీద డిజైన్ చేసినన్ని వెరైటీ కామెడీ రోల్స్ బహుశా తెలుగు ఇండస్ట్రీలో ఏ దర్శకుడు ఒక కమెడియన్ కి చేసి ఉండడేమో. పోకిరిలో బెగ్గరైనా, చిరుతలో నచ్చిమి అయినా, దేవుడు చేసిన మనుషుల్లో గోలీ అయినా, దేశముదురులో స్వామీజీ అయినా ఇలా చెప్పుకుంటూ పోతే పెద్ద లిస్టు అవుతుంది.

అలీ అంటే పూరికి ఎంత ఇష్టమంటే పదేళ్ల వయసులో అలీని చూడడానికి ఒక్కడే 50 కిలోమీటర్లు ట్రావెల్ చేసి వెళ్లి మరీ చూసొచ్చాడు. సినిమాల్లోకి రాక ముందు నుండే అలీ అంటే అంత ఇష్టం పూరికి.

ఒకానొక సందర్భంలో పూరి మాట్లాడుతూలో తను సక్సెస్‌లో ఉన్నా ఫెయిల్యూర్‌లో ఉన్నా తన దగ్గరికి వచ్చేది అలీ మాత్రమే అని చెప్పుకొచ్చాడు . తను హిట్ కొడితే అలీ బొకేతో వస్తాడని తనకి ఫ్లాప్ పడితే అలీ వచ్చి ఓ పెగ్గు పోసి భుజం తట్టి వెళ్తాడని చెప్పాడు.

తను అన్ని పోగొట్టుకున్నప్పుడు ఒక ఆఫీస్ మాత్రమే తన దగ్గర మిగిలి ఉన్నప్పుడు అలీ ఒక చిన్న బంగారపు అమ్మవారి లాంటి బొమ్మని తీసుకొచ్చి ఆ బొమ్మకి పూజలు చేసి పూరి చేతిలో పెట్టి అన్నీ మళ్ళీ నీకు తిరిగి వస్తాయి అని చెప్పాడట. అలీ అలా చెప్పిన రెండు మూడు సంవత్సరాలకి అన్ని తిరిగి వచ్చేసాయి పూరి దగ్గరికి. అందుకేనేమో ఓ ఇంటర్వ్యూలో పూరి మాట్లాడుతూ నేను దేవుడి కంటే మనుషులని, మనుషుల నమ్మకాలని నమ్ముతాను అన్నాడు.

లైగర్ సినిమా లో హీరో విదేశాలకి వెళ్లాల్సి వచ్చి తన దగ్గర డబ్బు లేక ఏం చేయాలో తోచని స్థితిలో ఉన్నప్పుడు అలీ దేవుడి లా వచ్చి హీరో విదేశాలకి వెళ్లడానికి హెల్ప్ చేస్తాడు. తన నిజ జీవితం లో అలీ తనకి అలాంటి సపోర్ట్ ఇచ్చాడు కాబట్టే అలాంటి క్యారెక్టర్ అలీ కి రాసాడేమో పూరి.

పూరి 30 కి మించి సినిమాలు చేస్తే అందులో పాతిక కంటే ఎక్కువ సినిమాల్లో అలీ ఉంటాడు.అలీ ని కొత్తగా ప్రజెంట్ చేస్తూ ఉంటాడు పూరి. ఇడియట్ సినిమాలో ఇసుక మోసుకెళ్లే క్యారెక్టర్ అవ్వచ్చు, చిరుతలో నచ్చిమి అవ్వచ్చు దేశముదురులో స్వామీజీ అవ్వచ్చు. పోకిరిలో బిచ్చగాడు అవ్వచ్చు. వేటికవే టూ స్పెషల్. పూరి అలీకోసం మరిన్ని క్యారెక్టర్స్ రాస్తాడు. అలీ యాక్ట్ చేస్తాడు. మనం చూద్దాం.

పూరి - చక్రి - కృష్ణ నగర్

టెంపర్ ఆడియో లాంచ్ జరుగుతుండగాపూరి జగన్నాథ్ మైక్ తీసుకొని " నా తమ్ముడు, చక్రి చనిపోయాడు.ఉంటాడనుకున్నాను. తన కోసం అందరం ఒక రెండు నిమిషాలు మౌనం పాటిద్దాం" అని అనడంతో టోటల్ ఆడిటోరియం లేచి నిలబడి చక్రి ఆత్మకు శాంతి కలగాలనిమౌనం పాటించారు.ఆ మాటలు అంటున్నప్పుడు పూరి స్వరంలో బాధ, ఒక సొంత తమ్ముడిని కోల్పోయినంత బాధ! తన చుట్టూ ఉన్న మనుషుల మీద పూరి ఎంత ప్రేమ పెంచుకుంటాడు అన్నదానికి ఇదొక నిదర్శనం. పూరి - చక్రిది కొన్ని దశాబ్దాల అనుబంధం. డబ్బులు పోతే దాన్ని పెద్ద పర్సనల్ లాస్‌గా ఫీల్ అవ్వని పూరి తన చుట్టూ ఉన్న మనుషులు పోతే మాత్రం దాన్ని చాలా పర్సనల్ గా ఫీల్ అవుతాడు.

"చక్రి.. నువ్వెక్కడున్నావో నాకు తెలీదు. నా మాటలు వింటున్నావో లేదో కూడా నాకు తెలియదు కానీ నన్ను ఎంత ప్రేమించావో నాకు తెలుసు.అన్నయ్య అనే పిలుపు వినబడిన ప్రతిసారి నాకు గుర్తొచ్చేది నువ్వే. లవ్ యు."

చక్రి చనిపోయినప్పుడు పూరి రియాక్షన్ ఇది.

ఆల్మోస్ట్ ఇద్దరు ఒకేసారి స్టార్ట్ అయ్యారు. బద్రి లాంటి మ్యూజికల్ హిట్ తర్వాత తన తర్వాతి సినిమాకి మ్యూజిక్ డైరెక్టర్ గా చక్రి లాంటి కొత్త కుర్రాడిని తీసుకున్నాడు పూరి.(అప్పటికే చక్రి రెండు చిన్న సినిమాలు చేసి ఉన్నారు కానీ అవి రిలీజ్ అవ్వలేదు) అందుకేనేమో చక్రికి పూరి అంటే పిచ్చి. ఇద్దరూ 10 సినిమాలు చేశారు. బాచి, ఇట్లు శ్రావణి సుబ్రమణ్యం, ఇడియట్ ,అమ్మ నాన్న ఓ తమిళమ్మాయి, శివమణి, ఆంధ్రావాలా, 143,

దేశముదురు ,గోలీమార్ ,నేనింతే. అన్ని మ్యూజికల్ హిట్స్. నాకు తెలిసి వంశీ - ఇళయరాజా , కే రాఘవేంద్రరావు - కీరవాణిల తర్వాత ఆ రేంజ్ డైరెక్టర్ - మ్యూజిక్ డైరెక్టర్ కాంబినేషన్ ఇదే.

నీవే నీవే... నీవే నేనంటా.. లాంటి మదర్ సెంటిమెంట్ సాంగ్ అయినా, లచ్చిమి లచ్చిమి లచ్చిమి ఇటు రావే వెంకటలక్ష్మి , నిన్నే నిన్నే నిన్నే ... నిన్నే నిన్నే లాంటి టీజింగ్ సాంగ్స్ అయినా, నైరే నైరే లాంటి intro సాంగ్ అయినా, గుండెల్లో ఏదో సడి లాంటి మెలోడీ అయినా, మగాళ్లు ఉట్టి మాయగాళ్లే లాంటి సెటైరికల్ సాంగ్ అయినా, కృష్ణానగరే మామ లాంటి కష్టాలు చెప్పుకునే పాటైనా, దాదాపు అన్ని రకాల సాంగ్స్ పూరి-చక్రి కాంబోలో ఉంటాయి. చూపులతో గుచ్చి గుచ్చి చంపకే మేరే హాయ్ సాంగ్ ఎంత పెద్ద సెన్సేషన్ క్రియేట్ చేసిందో మనకి తెలుసు.

ఈ కాంబినేషన్ లో మళ్లీ మనం పాటలు వినలేం అన్నది ఎంత చేదు నిజమో, ఈ కాంబినేషన్ ఇచ్చిన మ్యూజికల్ హిట్స్ ఎప్పటికీ పాత పడిపోవు అనేది అంతే పచ్చి నిజం.

పూరి - భాస్కరభట్ల ...
పవిత్ర బంధం

శివమణి సినిమాలో"ఏనాటికి మనం ఒకటేనని"అంటూ సాగే ఒక పాట ఉంటుంది. పూరి భాస్కరభట్ల బంధం కూడా అలాంటిదే. చెప్పడానికి కొంచెం అతిశయోక్తిగా అనిపించినా కూడా వాళ్లు వర్క్ చేసిన సినిమాలు చూస్తే అది మనకు అర్థం అవుతుంది. పూరి తన కెరీర్లో 32 తెలుగు సినిమాలు చేస్తే 27 సినిమాల్లో భాస్కరభట్ల పాటలు రాశాడు. కొన్ని సింగిల్ కార్డ్ సినిమాలు కూడా ఉన్నాయి అంటే ఆ సినిమాలోని మొత్తం పాటలు భాస్కరభట్ల గారే రాశారు అన్నమాట. ఒక మనిషికీ, ఇంకో మనిషికీ ఏ రేంజ్ లో సింక్ కుదిరితే వాళ్లు ఇన్నేళ్ళు, ఇన్ని సినిమాలు కలిసి పనిచేస్తారు మరి!

పూరి పటాయాలోని బీచ్ లో కూర్చొని స్క్రిప్ట్ రాస్తుండగా దూరంగా ఉన్న కాఫీ షాప్ లో దూరి భాస్కరభట్ల పాటలు రాయడం మొదలు పెడతాడు. ఆయన సినిమా రాసేసరికి ఈయన పాటలు రాసేస్తాడు. ఇద్దరికీ స్పీడ్ ఎక్కువే. అందుకేనేమో అలా కుదిరేసింది ఇద్దరికీ.

"లే లేత నవ్వులా " లాంటి మెలోడీ అయిన, "ఇప్పటికింకా నా వయసు నిండా పదహారె" లాంటి ఐటమ్ సాంగ్ అయినా, "నైరే నైరే నై నై రే బాబా" లాంటి ఇంట్రో సాంగ్ అయినా, "సత్తె యె గొడవ లేదు" లాంటి ఫిలాసఫికల్ సాంగ్ అయినా, "ఏనాటికి మనం ఒకటేనని" లాంటి హై ఆన్ ఎమోషనల్ సాంగ్ అయినా ,ఒకటి రెండు కాదు యీ కాంబినేషన్లో వచ్చిన మ్యూజికల్ హిట్స్ చాలా ఉన్నాయి. అన్ని వేటికవే స్పెషల్. పూరి పెన్నుకి, భాస్కరభట్ల పెన్నుకి ఒక కామన్ పాయింట్ ఉంది. అదే వేగం. వారిద్దరి బంధం విడిపోనిది . వాళ్ళిద్దరూ మనకు ఇంకా చాలా బ్లాక్ బస్టర్ సాంగ్స్ ఇస్తారు.

భాస్కరభట్ల ఏ పాట రాసిన కూడా పూరి ఇంకో వర్షన్ అడగరు. అది గమనించిన భాస్కరభట్ల ఒకరోజు పూరిని అడిగారట. అన్నయ్య మీరు ఎందుకు నన్ను ఇంకో వర్షన్ అడిగారు మీకు ఇంకా బెటర్ గా కావాలంటే నేను రాసిస్తాను కదా అని. అప్పుడు పూరి " నాకేం కావాలో నీకు తెలుసు తమ్ముడు.. నువ్వు కరెక్ట్ మీటర్ లోనే ఉన్నావ్. అందుకే నిన్ను ఎప్పుడూ రెండో వర్షన్ అడిగా అవసరం రాదు" అని బదులిచ్చారట.

నేను గమనించిన విషయం ఏంటంటే పూరితో కలిసి పని చేసే అందరూ ఆయనని బాస్ అనీ, డైరెక్టర్ గారు అనీ, సార్ అనీ పిలుస్తారు. కానీ అదేం బంధమో మరి భాస్కరబట్ల మాత్రం ఆయనని ప్రేమగా "అన్నయ్య" అని పిలుస్తారు. భాస్కరభట్ల, పూరీకి 75 కి పైగా పాటలు రాశారు. ఆయనకు పూరి ఒక్కరి దగ్గరే కాదు ఏ దర్శకుడి దగ్గరైనా స్పీడ్ ఎక్కువే. దానికి ఉదాహరణ నా మొదటి సినిమా "ఏం చేస్తున్నావు?" లోని "వెళ్ళిపో" అనే పాటని కేవలం ఒక వారం రోజుల్లో పూర్తి చేసి ఇవ్వడం. ఆయన ప్రొఫెషనలిజం కి మా డైరెక్టర్ ముచ్చట పడిపోవడం, నాకు ఇంకా గుర్తు. నా మొదటి సినిమాకే ఆయన పని చేయడం నాకు చాలా ఆనందాన్నిచ్చింది. ఆయనకి నా ప్రేమ !

పూరి... ద పాటగాడు!

సంగీతం అంటే నచ్చని మనుషులు ఉంటారా? ఉండరు కద! పూరి అందుకు మినహాయింపు ఏం కాదు. పూరికి సంగీతం అంటే విపరీతమైన ఇష్టం. పార్టీలో ఉంటే కచ్చితంగా అక్కడ ఓ పాట గాడు ఉండాల్సిందే. ఓ విద్వాంసుడు వాయించాల్సిందే.బ్యాచ్ బ్యాచ్ అంతా బాటిల్లు పెట్టుకొని సంగీతాన్ని ఆస్వాదిస్తుంటారు.

సంగీతం మీద ఉన్న ఇష్టం వలనో, ప్రపంచానికి ఏదో చెప్పాలనే తపన వలనో తెలియదు కానీ పూరి అప్పుడప్పుడు సింగర్,లిరిసిస్ట్ అవతారాలు కూడా ఎత్తుతాడు. జర్నలిజం అంటే ఒక స్పెషల్ ఎఫెక్షన్ ఉన్న పూరి, జర్నలిజం ఇతివృత్తంగా తను తీసిన ఇజం సినిమాలో "జర్నలిజం.. థిస్ ఇస్ పాట్రియాటిజం" అనే పాట రాశాడు.జర్నలిజం అనేది ఒక నేషనల్ డ్యూటీ అని చెప్పకనే చెప్పాడు ఈ పాటతో!

ఒకళ్ళని మించినోళ్ ఒకళ్ళు... సాలెగాళ్లు!! BLACKలో కొందామన్నా మంచోళ్ళు దొరకట్ల! సొసైటీ HOUSEFULL విత్ లుచ్చాస్ అండ్ లఫంగాస్ అంటూ మొదలయ్యే ఆ పాటలో సొసైటీ మొత్తాన్ని ఒక రౌండ్ వేసేసాడు. జర్నలిజం అనేది పాట్రియాటిజమని సందు దొరికినప్పుడల్లా జర్నలిస్టులు తప్పు చేసినోడి గుడ్డలిప్పి నడిరోడ్డు మీద నిలబెట్టాలని అదే నికార్సైన జర్నలిజమని ఈ పాటలో రాశాడు పూరి.

పుట్టుక నీది , చావు నీది బతుకంతా దేశానిది అని అప్పుడెప్పుడో పెద్దాయన అంటే చావండ్రా దేశం కోసం అంతకంటే గొప్ప పనేముంది అని ఈ పాటలో పూరి అంటాడు. పేపర్, మ్యాగజైన్ ,రేడియో, టీవీ, వెబ్సైట్, నెట్వర్క్ ఇవన్నీ మన బలాలు అని ఈ పాటలో గర్వంగా చెప్తాడు పూరి. రాయడమే కాదు ఈ పాటను స్వయంగా తనే ఆలపించాడు కూడా!

ఇక బిజినెస్ మాన్ సినిమాలో థీమ్ సాంగ్ ని రాసి తను పాడడమే కాకుండా మహేష్ బాబు కూడా గొంతు సవరించుకునేలా చేశాడు పూరి. భాగ్ సాలె అంటూ సాగే ఆ పాట జీవితంలో మనం ఏదైనా సాధించాలి అనుకుంటే మన పరుగు ఎప్పటికీ ఆపకూడదు అని,మన పయనం కంటిన్యూ అవుతూనే ఉండాలని చెప్తుంది.

ఆ పాటని పూరి చాలా ఎనర్జిటిక్ గా పాడాడు. " హెూయ్ " అంటూ తన మార్క్ సౌండ్స్ చేస్తూ,ఇది నా ఇలాక....నాతోటియెట్టుకోక..నా జోలికొచ్చి గెలుకుతే రేగుతాది కాక..అంటూ ప్యూర్ పూరి మార్క్ తో నడుస్తుంది ఆ సాంగ్.ఈ పాటని పూర్తిగా మహేష్ బాబు తోనే పాడించాలి అనుకున్న కూడా మహేష్ బాబు ఒప్పుకోకపోవడంతో కేవలం తన వాయిస్ఓవర్ లోడైలాగ్స్ తీసుకొని పూరీ తానే ఈ పాటని పాడాడు.పూరి ఈ పాట పాడిన వీడియోని చూస్తే సింగింగ్ని పూరి ఎంతగా ఎంజాయ్ చేస్తాడో మనకు తెలుస్తుంది.

ఇక పాట చివరలో వచ్చే "గుర్తు పెట్టుకో నీ కంటే తోపెవరు లేడు ఇక్కడ నీకు ఏది అనిపిస్తే అది చెయ్ ఎవడి మాట వినొద్దు మనిషి మాట అసలు వినొద్దు. నీ టార్గెట్ టెన్త్ మైల్ అయితే ఏయిం ఫర్ ద లెవెన్త్ మైల్ కొడితే దిమ్మ తిరిగిపోవాలి... చల్! "డైలాగ్స్ అప్పట్లో మామూలుగా రచ్చ చేయలేదు. సినిమాలో కూడా మహేష్ బాబు ఆ డైలాగ్స్ చెప్తుండగా అతనిలోని ఇంటెన్సిటీ వేరే లెవెల్ లో ఉంటుంది. అలా అప్పుడప్పుడు వినాయకుడు పాలు తాగినట్టు అప్పుడప్పుడు పూరి లిరిసిస్ట్ మరియు సింగర్ గా అవతారాలు ఎత్తుతుంటాడు. భగవద్గీతలో కృష్ణుడు అర్జునుడికి ఉపదేశించినట్లు మనకు కొన్ని నీతులు,నిజాలు ఉపదేశిస్తాడు.

పూరి - "పిచ్చి"
(పచ్చ) బొట్లు

బీచ్లు, బికినీలు, ఐ ఫోన్లు, హిప్పీలు,టాటూలు. ఇవంటే పూరికి పరమ ఇష్టం. ఛాన్స్ దొరికినప్పుడల్లా సినిమాల్లో టాటూస్ ని స్క్రీన్ పై చూపించాలని ప్రయత్నం చేస్తుంటాడు. ఇద్దరమ్మాయిలతో సినిమాలు అయితే అల్లు అర్జున్ చేతినిండా టాటూలే. టాటూస్ పర్సనల్గా వేయించుకోవడానికి కూడా ఇష్టపడతాడు. ఎందుకో తెలియదు కానీ ఒక టాటూ వేయించుకున్న తర్వాత మళ్లీ ఇంకోటి వేయించుకోవాలనిపిస్తుందని అదొక వ్యసనంలా మారుతుందని చెప్పాడు పూరి.

టాటూస్ అనేవి ఇండియాలో చాలాకాలంగా వేసుకుంటున్నారు. ఒకప్పుడు అది ఒక సాంప్రదాయంగా ఫీల్ అయ్యేవారు. కానీ ఇప్పుడు అలాకాదు టాటూస్ అంటే స్టైల్ కి సింబల్. స్టైల్గా కనిపించడానికి నచ్చిన వారి పేర్లు అని రకరకాల ఫిలాసఫీ లనిటాటూస్లా వేయించుకుంటున్నారు అలా స్టైల్ని, ఫిలాసఫీని మిక్స్ చేసి పూరి తన ఒంటి మీద కొన్ని టాటూస్ వేయించుకున్నాడు..

పూరి ఒంటి మీద మూడు నాలుగు టాటూస్ ఉంటాయి ప్రతిదానికి ఒక అర్థం ఉంటుంది లవ్అని చైనీస్లో 11tg మైల్అనిస్పానిష్ లో, నాట్ పర్మినెంట్ అని తన కుడి చేతి మణికట్టు దగ్గర టాటూ వేయించుకున్నాడు పూరికే కాదు తను వేయించుకునే టాటూస్ వెనక కూడా ఒక ఫిలాసఫీ ఉంటుంది.

ఇక లవ్ అనే టాటూ కి అర్థం తనకిఎవరో వేరే వాళ్ళ మీద లవ్ ఉందని కాదు. లవ్ అనే టాటూ,తనమీద తనకున్న ప్రేమకు గుర్తుగా పూరి వేసుకున్నాడు అని నా ఫీలింగ్.ప్రేమ అంటే మనలో ఉండాలి అని,

వాళ్ల మీద వీళ్ళ మీద ప్రేమపేరుతో మనం రుద్దే టార్చర్ అసలు ప్రేమే కాదని,ముందు మనలో మనం ప్రేమని నింపుకోవాలని అప్పుడు మనతో ఉన్నవాళ్లు మనలోని ఆ ప్రేమను ఫీల్ అవ్వగలుగుతారని పూరి ఉద్దేశం. ఇది బహుశా అందరికీ అర్థం కాకపోవచ్చు. కొందరికి అర్థమైనా నచ్చకపోవచ్చు. ప్రపంచానికి ప్రేమను పంచే ముందు ముందు మీకు మీరు ప్రేమని పంచుకుంటే అంతా సవ్యంగా సాగుద్ది.ఈ విషయంలో నన్ను,పూరిని నమ్మండి

11th mile అనే టాటూ గురించి కొత్తగా చెప్పేదేముంది నీ టార్గెట్ టెన్త్ మెయిల్ అయితే ఏం ఫర్ ద 11th mile అనే బిజినెస్ మాన్ సినిమాలోని డైలాగ్ అందరికీ తెలుసు. మనం ఒక పని చేయడానికి పూనుకున్నప్పుడు, మనం ఏదైనా సాధించాలి అనుకున్నప్పుడు మన గురి ఒక అడుగు ఎక్కువే ఉండాలి కానీ తక్కువగా ఉండకూడదు అని, ఎప్పటికప్పుడు మన లక్ష్యాలని మనం అప్ గ్రేడ్ చేసుకోవాలని చెప్పడమే పూరి 11th mile ఫిలాసఫీ.

అన్ని పరిస్థితులు ఎప్పుడూ ఒకేలా ఉండవు అనే క్లారిటీ ఉంది పూరికి.అది సక్సెస్ అయిన ఫెయిల్యూర్ అయిన లో అయినా సక్సెస్ వచ్చినప్పుడు మనందరం ఎగిరెగిరి పడుతుంటాం. ఫెయిల్యూర్ వచ్చినప్పుడు బాధతో పాతాళానికి దారి వెతుక్కుంటాం కానీ అవి ఏవి శాశ్వతం కాదు ఈ భూమి మీద భూమి మాత్రమే శాశ్వతం ఇంకేది కాదు ఇదే విషయాన్ని బలంగా నమ్ముతాడు పూరి. అందుకే ఏ పరిస్థితిలోనైనా నాట్ పెర్మనెంట్ అనే ఆ టాటూ ని చూసుకొని ఒళ్ళు దగ్గర పెట్టుకొని నేల మీద ఉంటాను అంటాడు.అలా ఉండటానికి టాటూస్ తనకి హెల్ప్ అవుతాయని ఫీల్ అవుతాడు పూరి.

ఇక టాటూస్ గురించి రాస్తుండగా నాకు గుర్తొచ్చిన ఇంకొక విషయం పూరీ జగన్నాథ్ అనే పేరును తన అభిమానులు చాలా మంది తమ ఒంటిమీద టాటూలుగా వేసుకోవడం . పూరి అంటే వాళ్ళకి ఉన్న పిచ్చి ని వాళ్ళు అలా చూపించుకున్నారు. తెలుగు సినీ దర్శకులలో కేవలం పూరి కి మాత్రమే అలాంటి అభిమానులను సంపాదించుకోవడం సాధ్యమైంది. పూరి ఇజం,జగన్ భాయ్ ,పూరి జగన్ ఇలా రకరకాలుగా పూరి అభిమానులు పచ్చబొట్లు పొడిపించుకొని పూరీ మీద వాళ్లకున్న ప్రేమని బయట పెట్టుకున్నారు. ముఖ్యంగా దర్శకుడిగా మాస్ ప్రేక్షకుల్లో అలాంటి క్రేజ్ తెచ్చుకోగలిగింది పూరి మాత్రమే!

పూరి -
చిరంజీ"వి"చిత్రం

మనందరికీ ఒక అభిమాన హీరో ఉంటాడు. పూరికి కూడా ఉన్నాడు. ఆయనే మెగాస్టార్ చిరంజీవి. అలాంటి మెగాస్టార్ ని డైరెక్ట్ చేసే అవకాశం పూరికి చాలా సార్లు ఫాస్ట్ గా వచ్చి అంతే ఫాస్ట్ గా వెళ్ళిపోయింది. మెగాస్టార్ కం బ్యాక్ ఫిలిమ్ అయిన 150వ చిత్రం పూరిని డైరెక్ట్ చేయాల్సి ఉండింది . కానీ అనుకోని కారణాలవల్ల ఆయన వేరే చిత్రం వైపు మొగ్గు చూపారు.

పూరి లైఫ్‌లో వన్ ఆఫ్ ద బిగ్గెస్ట్ అచీవ్‌మెంట్ తన అభిమాన హీరో అయిన చిరు తన కొడుకును లాంచ్ చేయమని పూరిని అడగడం. అప్పటికి పూరి ఫామ్ మామూలుగా లేదు మరి. పోకిరి, దేశముదురు లాంటి బ్లాక్ బస్టర్‌లతో ఇండస్ట్రీలో రచ్చ రచ్చ చేస్తున్నాడు.ఆ బాధ్యతని పూరి సక్సెస్ ఫుల్ గా నిర్వర్తించాడు.

ఓ సారి చిరు బర్త్ డే సందర్భంగా పూరి చిరుతో తనకున్న ఒక స్వీట్ మెమోరీని షేర్ చేసుకుంటూ ఒక విషయాన్ని చెప్పుకొచ్చాడు. చిరు తను సొంతంగా కార్ డ్రైవ్ చేసుకుంటూ ఓ సాయంత్రం పూరి ఆఫీస్ కి వెళ్ళారట. "ఏంటి అన్నయ్య ఇలా వచ్చారు" అని అడిగితే, అలా సరదాగా బయటకి వెళ్ళొద్దాం రా అని తీసుకెళ్లి నిర్మానుష్య ప్రదేశంలో ఉన్న ఒక పాన్ షాప్ దగ్గర ఆపారంట. చిరుని చూడగానే ఆ పాన్ షాప్ వాడి ఎక్సైట్ మెంట్, చిరుకి కిల్లి కడుతున్నప్పుడు, అదంతా ఎవరైనా చూస్తే బావుండు అని ఆ పాన్ షాప్ వాడు పరితపించడం, ఇదంతా పూరి ఆ వీడియోలో explain చేస్తూ " అన్నయ్య.... వి లవ్ యు" అంటూ చిరుకి బర్త్డే విషెస్ చెప్పాడు.

పూరికి చిరు అంటే ఎంత పిచ్చి అంటే ఒకప్పుడు ఆయన సినిమాలకి బ్యానర్లు కట్టి థియేటర్ల దగ్గర హల్చల్ చేసేవాడు. ఇడియట్ సినిమాలో అవ్వచ్చు, ఇద్దరమ్మాయిలతో సినిమాలో అవ్వచ్చు ఇలా పూరి చాలా సినిమాల్లో చిరంజీవి రిఫరెన్సు ఉంటాయి. ఇడియట్లో రవితేజని హార్డ్ కోర్ చిరు ఫ్యాన్ గా ప్రెసెంట్ చేశాడు పూరి. అంత పిచ్చి ఉన్నప్పుడు వీళ్లిద్దరి మధ్య ప్రాజెక్ట్ ఎందుకు సెట్ అవ్వలేదు అనే ప్రశ్న వస్తే దానికి సమాధానం CREATIVE DIFFERENCES. పూరి ఒక మీటర్లో ఉంటే చిరు ఇంకో మీటర్ లో ఉంటారు. చిరుని అల్లరి అల్లరిగా చూపించాలి అనేది పూరి ఫాంటసీ. ఒక బాధ్యతాయుతమైన సినిమా చేయాలి అనేది చిరు ఇంటెన్షన్. ఈ రెండిటికీ పోసగక పోవడం వల్లే వాళ్ళ ప్రాజెక్ట్ డిలే అవుతూ వచ్చింది.

పూరి దర్శకత్వం వహించక పోయిన చిరుతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకున్నాడు. అదే "గాడ్ ఫాదర్". గాడ్ ఫాదర్ లో ఒక నిఖార్పైన యూట్యూబ్ జర్నలిస్ట్ పాత్ర పోషించడానికి చిరుకి తట్టిన పేరు పూరి జగన్నాథ్. గాడ్ ఫాదర్ రిలీజ్ సమయానికి పూరీ లైగర్ లాంటి డిజాస్టర్ ఇచ్చి ఉన్నాడు. గాడ్ ఫాదర్ రిలీజ్ అయిన తర్వాత పూరి చిరు కలిసి చేసిన ఒక ప్రమోషనల్ చిట్ చాట్ సెక్షన్ లో చిరు తనకు తానుగా పూరిని ఒక కథ చేసుకు రమ్మని అడిగాడు. ఇక వాళ్ల కాంబినేషన్లో సినిమా మొదలవ్వడమే తరువాయి అనుకున్నారంతా. కానీ మళ్లీ బ్రేక్ పడింది. పూరి రామ్ తో DOUBLE ISMART స్టార్ట్ చేశాడు. వీళ్ళిద్దరి కాంబినేషన్లో సినిమా మొదలవ్వబోతుంది అని అనుకొని ఎక్సైట్ అయిన నాలాంటోళ్ల ఎదురుచూపు కంటిన్యూ అయింది.

తన అభిమాన హీరో కోసం పూరి ఆమాత్రం తగ్గలేడా, చిరు అన్న ప్రతిదానికి తానా తందానా అంటే ప్రాజెక్టు సెట్ అవుతుందిగా, అసలే

వీర ఫ్లాపుల్లో ఉన్నాడు అని చాలామంది కి అనిపించొచ్చు. తగ్గితే తను పూరి ఎందుకు అవుతాడు. పూరి తగ్గాలి అని మనం అనుకోకూడదు. చిరుని తగ్గమనే స్థాయి మనకు లేదు. ఏదో ఒక రోజు ఇద్దరికీ సింక్ అయి మనకు మంచి సినిమా ఇస్తారేమో చూద్దాం. పూరి చిరంజీవితో ఒక సినిమా, రజినీకాంత్ తో ఒక సినిమా చేస్తే చూడాలి అనేది నా ఆశ!

పూరి - RGV -
పరుచూరి కొప్పుర

పూరి - RGV - పండంటికాపురం

రాంగోపాల్ వర్మ! తెలుగు సినిమా దశ దిశ మార్చిన దర్శకుడు. ప్రశాంతంగా ఉన్న తెలుగు సినిమా చెరువులో పడ్డ బండరాయి. శివ అనే సినిమా చూసి దర్శకులు అవ్వాలి అనుకున్న వాళ్ళందరూ తాము రాసుకున్న స్క్రిప్ట్ చింపి అవతలపడేసారంటే తెలుగు సినీ జనానికి ఆయన ఇచ్చిన కిక్ అలాంటిది . వర్మ ఒక యోగి. తన బతుకేదో తన బతుకుతుంటాడు. ఎవరితోనూ ఎక్కువ టైం స్పెండ్ చేయడానికి ఇష్టపడని వర్మ పూరి కంపెనీని మాత్రం విపరీతంగా ఎంజాయ్ చేస్తాను అని చాలా సార్లు బాహటంగానే చెప్పాడు. అదే పూరి మ్యాజిక్. గురు శిష్యులు కూర్చుంటే కిటికీలు తెల్లారి బాటిల్లు బోల్తా పడతాయి.

ఓసారి ఎవరో ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్ పూరితో అన్నాడట వర్మ టాక్స్ ఎగ్గొడుతున్నాడు, వర్మతో మాట్లాడాలి అని. అప్పుడు పూరి ఆ ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్ తో "సర్ ఆయన వల్ల ఒక 50 మంది దర్శకులు అయ్యాం. మేమందరం కొన్ని వందల కోట్ల టాక్సు కడుతున్నాము కదా, మమ్మల్ని చూసి ఆయన్ని వదిలేయండి" అని సరదాగా అన్నాడంట.

రాముకి పూరి అంటే ఎంత ఇష్టం అంటే చాలా గ్యాప్ తర్వాత పూరి ఇస్మార్ట్ శంకర్ తో సక్సెస్ కొడితే పూరీ కంటే ఎక్కువ దాన్ని రాము సెలబ్రేట్ చేసుకున్నాడు .రోడ్లమీదకి ఎక్కి రచ్చ రచ్చ చేశాడు. ఓ రోజు రాము ఫోన్ చేసి " ముంబైలో ఇప్పుడు డాన్ ఎవరూ లేరు.ఎవరైనా డాన్ అవ్వాలి అనుకుంటే వచ్చి అవ్వచ్చు దీని మీద ఒక కథ రాయి" అని చెప్పాడు. అలా పూరి పెన్నుంచి ఊడి పడిందే బిజినెస్ మాన్. మణిరత్నం హీరో -

హీరోయిన్ల కెమిస్ట్రీ కంటే వీళ్ళిద్దరి కెమిస్ట్రీ ఎక్కువ. ఆర్జీవితో పాతికేళ్ల నుండి కాపురం చేస్తున్నాను అని సరదాగా అంటుంటాడు పూరి.

పూరి - వర్మ ఒకే రకం మనుషులు అనుకుంటారు అంతా. "వర్మ అంత సెన్సేషనల్ డైరెక్టర్ కదా మరి ఆయన అన్ని ఫ్లాప్స్ ఎందుకు తీశారు? "అని ఒక ఇంటర్వ్యూలో పూరిని అడిగితే "జీనియస్ లు ఎప్పుడు ప్లాపులే తీస్తారు. వర్మ తలుచుకుంటే ఒక కమర్షియల్ సినిమా తీసి హిట్టు కొట్టగలడు కానీ తను కమర్షియల్ సినిమా తీయాలి అనుకోడు. ఏదో ఒక ఎక్స్పరిమెంట్ చేస్తూ ఉంటాడు."అని పూరి చెప్పుకొచ్చాడు. ఓ రోజు రాత్రి మూడింటికి వర్మ పూరిని తన ఇంటి దగ్గర డ్రాప్ చేస్తున్నప్పుడు ఇంత లేటుగా వెళుతున్నావు కదా మీ ఆవిడ ఏమీ అనదా? అని వర్మ పూరిని అడిగితే పూరి నేను మేనేజ్ చేస్తాను సార్ అన్నాడట. వర్మ "అలా మేనేజ్ చేయలేకే నా బతుకిలా తయారయింది"అన్నాడట.

పూరి అంటే వర్మకి ఎంత ఇష్టమో ఒక ఎగ్జాంపుల్ చెప్తాను. కొన్ని సెన్సిటివ్ పరిస్థితుల్లో పూరి మీద ఏవేవో ఆరోపణలు వచ్చినప్పుడు వర్మ బైటికి వచ్చి పూరికి మద్దతుగా నిలబడ్డాడు. ఆ సమయంలో పూరీకి మద్దతుగా మాట్లాడే ధైర్యం ఇండస్ట్రీ నుండి కానీ పూరి సర్కిల్ నుండి కానీ ఎవరు చేయలేకపోయారు.

అలా అని వర్మ ఏం చేసినా పూరి తానా అంటే తందానా అనడు. ఒక పెద్ద హీరోని ఎవరితోనో బూతులు తిట్టించినప్పుడు పూరి " నేను ఈ విషయంలో వర్మని సపోర్ట్ చేయట్లేదు. వర్మ అలా చేయకుండా ఉండాల్సింది. వర్మ చేసిన పని నాకు నచ్చలేదు" అని బహిరంగంగా చెప్పాడు. పూరి బ్లైండ్ గా ఎవరిని సపోర్ట్ చేసేయడు అనేదానికి ఇదొక ఉదాహరణ.

పూరి కి కూడా ఆర్జీవి అంటే విపరీతమైన ప్రేమ. వర్మ ఒక జీనియస్ అని నమ్ముతాడు. నేను ఎక్కడో చదివినట్టు నాకు గుర్తు. వర్మ ఒప్పుకుంటే, వర్మ ముసలివాడయ్యాక తనని తెచ్చుకొని తన పిల్లలతో కలిపి పెంచుకోవాలని ఉంది అని పూరి చెప్పడం వర్మ మీద పూరీకి ఉన్న విపరీతమైన ఇష్టానికి నిదర్శనం.పూరి అంటే అర్జీవికి కూడా ఇష్టమే కదా ఏమో తను పెంచుకునే ఛాన్స్ ఇస్తాడేమో చూద్దాం. పూరి – ఆర్జీవి ఇద్దరూ ఒక పాతికేళ్ల నుంచి కాపురం చేస్తున్నారు. వదిలితే ఇంకో పాతికేళ్లు కూడా హ్యాపీగా కాపురం చేసేస్తారు. వదిలేద్దాం!

పూరి - రమాప్రభ - ఐదో తారీకు

బి.గోపాల్ దర్శకత్వంలో గోపీచంద్ హీరోగా ఆరడుగుల బుల్లెట్ అనే సినిమా చిత్రీకరణ జరుపుకుంటుంది. ఏదో పని ఉండి ఆ షూటింగ్ స్పాట్ వెళ్ళాడు పూరి. అక్కడే చాలా రోజుల తర్వాత రమాప్రభ గారిని చూశాడు. అలా వచ్చిన పూరీని చూసిన రమప్రభ "నేను ఒక దాన్ని ఉన్నానని అసలు గుర్తుందా నీకు? "అని అడిగింది పూరీని. "సర్లే.. ఎలా ఉన్నావ్?" అని పూరి అడగగా "ఏదో బతుకుతున్నాను అలా.." అంటూ బదులిచ్చారు రమ ప్రభ. "సర్లే నీ ఫోన్ నెంబర్ ఇవ్వు, ఎన్నో తారీకు పుట్టావు?" అని అడిగాడు పూరి "ఐదో తారీకు" అని బదులిచ్చారు రమాప్రభ. అదే పూరికి రమాప్రభకి చివరి ఇంటరాక్షన్. ఆ తర్వాత ఆవిడ ఎప్పుడు పూరి జగన్నాథ్ ని కలవలేదు.

కానీ వాళ్లు అలా కలుసుకున్న తరువాతి నెల నుండి ప్రతి నెల 5వ తారీకు రమాప్రభ కి పూరి జగన్నాథ్ దగ్గర నుండి ఒక అమౌంట్ వెళ్తుంది. ఈ విషయాన్ని ఒక ఇంటర్వ్యూలో రమాప్రభ ప్రస్తావిస్తూ "పూరి ది నాది ఏ జన్మ బంధమో నాకు తెలియదు. కానీ కచ్చితంగా ఏదో ఒక జన్మలో మేము చాలా దగ్గర వాళ్ళమై ఉంటాం. నాతో పూరి చేసింది జస్ట్ రెండు మూడు సినిమాలే. పెద్దగా క్లోజ్ ఇంట్రాక్షన్ కూడా లేదు. అయినా పూరిని చూడగానే సొంత మనిషిని అడిగినట్టు నేను అసలు గుర్తున్నానా అని అడిగేసాను. తను కూడా ఒక సొంత మనిషిని చూసుకున్నట్టు ప్రతి నెల నాకు కొంత అమౌంట్ పంపిస్తు చూసుకుంటున్నాడు" అంటూ చెప్పుకొచ్చింది

ఈ విషయం ఆ ఇంటర్వ్యూ చేసే అతను అడిగే వరకు, రమాప్రభ తనకు తానుగా బయట చెప్పేంతవరకు ఎవరికీ తెలీదు. గుప్త దానాలు అంటూ కొన్ని ఉంటాయి. కొందరు అనౌన్స్ చేసి దానధర్మాలు చేస్తుంటారు దానధర్మాలు చేసి కూడా మళ్ళీ వాటిని వెనక్కి తీసుకునే మనుషుల గురించి కూడా నాకు తెలుసు. కానీ ఏ సంబంధం లేకుండా ఈ సాయానికి ఏ పేరు పెట్టాలో నాకు తెలియట్లేదు పూరి చేసేది నేను సాయం అనుకోను అది తన బాధ్యత అని నేను ఫీల్ అవుతాను .నాది పూరీది జన్మజన్మల బంధం అని ఫీల్ అవుతాను." అంటూ రమాప్రభ భావోద్వేగానికి లోనయ్యారు.

అయితే తనకు డబ్బులు వచ్చిన మొదటి రెండు మూడు నెలల వరకు అవి పూరి ఏ పంపుతున్నాడని తనకు తెలియదని, ఆ తరువాత అసలు ఈ డబ్బు ఎక్కడి నుండి వస్తుంది అని వాకబు చేస్తే అప్పుడు తనకి తెలిసిందని, తను ఇలా డబ్బు పంపిస్తున్నాను అని పూరి తనకో మాట కూడా చెప్పలేదని ఆవిడ చెప్పారు. పూరి మొదటి చిత్రమైన బద్రీలో రమప్రభ గారు ఒక క్యారెక్టర్ పోషించారు. ఆ తర్వాత దేశముదురు, నేనింతే లాంటి సినిమాల్లో ఆవిడ పూరితో కలిసి పని చేశారు.

ఒకటి రెండు సినిమాల్లో పనిచేసిన ఒక సీనియర్ ఆర్టిస్ట్ కిఇలా గుర్తు పెట్టుకొని మరీ సహాయం చేయాల్సిన అవసరం పూరీకి లేదు. ఈ విషయాన్ని ఎప్పుడు బయటికి చెప్పుకోలేదు కూడా.రమ ప్రభపూరి గురించి చెబుతూ "ఆయనది అంత మంచి మనసు కాబట్టి నేమో ఎన్నిసార్లు ఆయన కింద పడ్డ మళ్లీ లేస్తూనే ఉన్నాడు, లేచి నిలబడుతూనే ఉన్నాడు" అని అన్నారు. అది కూడా నిజమేనేమో!పూరి ప్యూర్ సోల్ అనడానికి ఇంతకంటే ఉదాహరణ ఏం కావాలి.

ఒక అమ్మాయి మనల్ని మోసం చేయగానే మొత్తం ఆడజాతిని తిట్టి దొబ్బుతాం మనలో చాలామంది. ఎవడైనా మనల్ని మోసం చేస్తే మనుషులు అందరినీ కుక్కల్లా చూడడం మొదలుపెడతాం. మనుషుల్ని నమ్మి మోసగింపబడి 70- 80 కోట్లుపోగొట్టుకున్న ఎవరికైనామనుషుల మీద విరక్తి పుడుతుంది. కానీ అంత పెద్ద లాస్‌ని చూసిన తర్వాత కూడా పూరి ఇంకా తన చుట్టూ ఉన్న మనుషుల్ని ప్రేమిస్తూనే ఉన్నాడు. ప్రేమిస్తూనే ఉంటాడేమో! ఈ యశోద కృష్ణులని ఇలాగే ఉండనిద్దాం. బాగుంటుంది.

పూరి - ప్రకాష్ రాజ్ - ఒకే గూటి పక్షులు

పూరి – ప్రకాష్ రాజ్ ఒకే గూటి పక్షులు.ఈ మాట నేను ఎందుకు అంటున్నానో మీకు చివర్లో చెప్తాను. పూరి తీసిన 14 సినిమాల్లో ప్రకాష్ రాజ్ యాక్ట్ చేశాడు. ఒకటి ,రెండు గెస్ట్ అపీరియన్స్ లు కూడా ఉన్నాయి అందులో. పూరి విలన్‌గా ప్రకాష్ రాజ్ చక్కగా సరిపోతాడు. ఇడియట్, పోకిరి, బిజినెస్ మాన్ సినిమాల్లో ప్రకాష్ రాజ్‌ని చూస్తే అది మనకు అర్థమవుతుంది. అమ్మ నాన్న ఓ తమిళమ్మాయి, బద్రి ఇలాంటి సినిమాల్లో విలన్ కాకపోయినా ప్రకాష్ రాజ్ తెలుగు సినిమాల్లో చేసిన రోల్స్ లో అవి చెప్పుకోదగ్గవిగా నిలిచిపోతాయి.

ఓ రోజు ప్రకాష్ రాజ్ పూరిని సిటీకి దూరంగా ఉన్న ఒక నిర్మానుష్య ప్రదేశానికి తీసుకుని వెళ్లి " ఇక్కడ ఒక పాతి ఎకరాలు కొన్నాను ఇక్కడ ఏదైనా చేయాలనుంది" అని అన్నాడట.అనడమే కాదు ఆ రోజు రాత్రి వెళ్లి అక్కడే కింద మట్టిలో పడుకున్నాడట.ఓ సినిమా ఫంక్షన్ లో పూరి ఈ విషయాన్ని చెబుతూ ప్రకాష్ కి నేచర్ అంటే పిచ్చి అనిదేశానికి ఏదోఒకటి చెయ్యాలి అని తహతహలాడుతుంటాడని , ఒక ఊరిని దత్తత తీసుకొనిచెక్ ఇచ్చి వదిలేయకుండా ఆ ఊరికి ఏం కావాలో చూస్తూ ఉంటాడని, ఆ ఊరికి ఏదైనా సమస్య వస్తే అవసరమైతే కలెక్టర్ లాంటి వాళ్ళని కూడా వెళ్లి కలిసి మాట్లాడతాడని అసలు ప్రకాష్ కి ఇంత టైం ఎక్కడి నుంచి వస్తుందో అని తనకు అర్థం కాదు అంటూ చెప్పుకొచ్చాడు పూరి.

ప్రకాష్‌రాజ్‌కి కోపం ఎక్కువ. ప్రకాష్‌రాజ్ షూట్‌కి టైంకి రాడు. ఇలా ప్రకాష్‌రాజ్ మీద బోలెడన్ని కంప్లైంట్స్ ఉన్నాయి. ఇవన్నీ పక్కన పెడితే ప్రకాష్‌రాజు వ్యక్తిత్వం చాలా గొప్పది. దేశానికి ఏదో చేయాలి

అనుకుంటాడు తప్పు జరిగితే ప్రశ్నించాలి అనుకుంటాడు. రాజా రవీంద్ర అని ఒక యాక్టర్ కమ్ మేనేజర్ ఉన్నారు. తెలుగు ఇండస్ట్రీలో చాలామంది హీరోల డేట్స్ ఆయన చూస్తూ ఉంటారు. కూతురి పెళ్లి పెట్టుకున్నప్పుడు ప్రకాష్‌రాజ్ రాజా రవీంద్రను పర్సనల్గా ఇంటికి పిలిచి "రేయ్ నిన్నెవరు అడిగి ఉండరు. పెళ్లికి సరిపోను డబ్బులు ఉన్నాయా నీ దగ్గర ఇంతకీ? " అని వాకబు చేసి రాజా రవీంద్ర పరిస్థితి బాలేదని తెలుసుకొని రాజా రవీంద్రకి అమౌంట్ ఇచ్చి పంపారు.ఆరోజు తీసుకున్న అమౌంట్‌లో రూపాయి కూడా నేను తిరిగి కట్టలేదని అసలు నేనెప్పుడూ ప్రకాష్‌రాజ్ డేట్స్ కూడా చూడలేదని అయినా ఆయన నన్ను పిలిచి అలా ఎందుకు అడిగాడో నాకు అంత సాయం ఎందుకు చేశాడో ఇప్పటికీ తెలియదని అది ప్రకాష్‌రాజ్ వ్యక్తిత్వం అని రాజా రవీంద్ర ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు

ఒక క్యారెక్టర్ ఆర్టిస్ట్ నిండా అప్పులు చేసి సూసైడ్ చేసుకునే పరిస్థితుల్లో ఉండగా రాజా రవీంద్ర ద్వారా అది తెలుసుకున్న ప్రకాష్ రాజ్‌ఆ యాక్టర్‌ని పిలిపించుకొని అసలు నీ అప్పులు ఎంత ఉన్నాయి అని అడిగాడంట.50 లక్షలు అని ఆ యాక్టర్ బదులు ఇవ్వగా ఇప్పుడే ఇక్కడే వాటి గురించి మర్చిపో. వాటి సంగతి నేను చూసుకుంటాను అని అన్నారట. దటీజ్ ప్రకాష్ రాజ్.

డబ్బులకి పెద్దగా విలువివ్వని ప్రకాష్‌రాజ్, అసలు తన దగ్గర డబ్బు ఎంత ఉందో కూడా తెలియని, దాన్ని పట్టించుకోని పూరి జగన్నాథ్ ఇన్నేళ్లుగా అంత క్లోజ్ అసోసియేషన్ మెయింటైన్ చేయడం పెద్ద వింతెం కాదు అందుకే అన్నాను వాళ్ళిద్దరూ ఒకే గూటి పక్షులు అని. జోగి జోగి రాసుకుంటారు కదా మరి!

పూరి - పవిత్రాకాశం

పూరికి ఇద్దరు పిల్లలు. ఆకాష్, పవిత్ర. బుజ్జిగాడు సినిమాలో వీళ్లిద్దరినీ చిన్నప్పటి హీరో హీరోయిన్లుగా యాక్ట్ చేయించాడు.ఆ తర్వాత పవిత్ర మళ్ళీ స్క్రీన్ మీద కనిపించకపోయినప్పటికీ ఆకాష్ కి మాత్రం సినిమాలంటే పిచ్చి. ఉదయాన్నే పూరి నిద్రలేచేసరికి ముందుకు వెళ్లి నిలబడి ఏదో ఒక డైలాగ్ చెప్పి సినిమాల్లో రోల్ ఇవ్వమని అడిగేవాడట. రేయ్ నువ్వు ఎదిగేసరికి నేను లైం లైట్‌లో ఉంటానో లేదో నాకు తెలీదు. అందుకే అందరూ డైరెక్టర్స్ తో మంచి సంబంధాలు మెయింటైన్ చెయ్ అని పూరి చెప్పడంతో ఇంటికి ఏ డైరెక్టర్ వచ్చినా కూడా ఆకాష్ ముందు కాళ్ల మీద పడిపోవడం అలవాటు చేసుకున్నాడు అని పూరి ఓ సందర్భంలో సరదాగా అన్నాడు.

పూరి తన పిల్లల్ని పెద్దగా గారాబం చేసి పెంచలేదు. పిల్లలకి కష్టాలంటే ఏంటో తెలియాలి అని అనుకుంటాడు. ఆకాష్ చిన్నప్పటి నుంచి సినిమా సెట్లలో తిరగడం వల్ల ఆకాష్ కి సెట్స్ లో ఏదో ఒక పని అప్పచెప్తుండేవాడు పూరి. అఫీషియల్ ఆఫీస్ పనులే కాకుండా సెట్లో అందరికీ ఆకాష్ చేత టీ కాఫీలు ఇప్పించడం దగ్గర్నుంచి మొదలుపెట్టి డైరెక్షన్ డిపార్ట్మెంట్లో పని చేసేంతవరకు అన్ని చేయించాడు పూరి.

పూరి డైరెక్షన్లో ఆకాష్ చైల్డ్ ఆర్టిస్ట్ గా చిరుత ,బుజ్జిగాడు, ఏక్ నిరంజన్, బిజినెస్ మాన్ వంటి సినిమాల్లో యాక్ట్ చేయగా,హరీష్ శంకర్ దర్శకత్వంలోని గబ్బర్ సింగ్ సినిమాలో చిన్నప్పటి పవన్ కళ్యాణ్ గా,ప్రకాష్ రాజ్ దర్శకత్వంలో వచ్చిన ధోని సినిమాలో మెయిన్ లీడ్‌గా చేశాడు.

పైసా వసూల్ సినిమా తర్వాత, ఆకాష్ ని మెహబూబా అనే సినిమాతో తనే లాంచ్ చేశాడు పూరి. సినిమా అంతగా ఆడకపోయినా ఆకాష్ మాత్రం ఇండస్ట్రీలో బిజీ అయ్యాడు. రొమాంటిక్ ,చోర్ బజార్ లాంటి సినిమాల్లో కూడా చేశాడు.ఫస్ట్ బ్రేక్ కోసం ప్రయత్నిస్తున్నాడు.

ఆకాష్ తో పనిచేసిన ఒక యాక్టర్ నాకు ఈ విషయం చెప్పినట్టు గుర్తు. ఆకాష్ కి అసలు ఆటిట్యూడ్ ఉండదని జూనియర్ ఆర్టిస్ట్ ,సీనియర్ యాక్టర్ అని తేడా లేకుండా ఎవరి దగ్గరైనా వెళ్లి కూర్చుంటాడని, కలిసి భోజనం చేస్తాడని అందరికీ రెస్పెక్ట్ ఇస్తాడని, తాను ఇండస్ట్రీలో ఒక టాప్ డైరెక్టర్ కొడుకుని అని ఏ రకమైన బలుపు చూపించడని పూరి ఆకాష్ ని పెంచిన విధానం గురించి ప్రస్తావిస్తూ అతను నా దగ్గర పూరిని చాలా సేపు పొగిడాడు.

చోర్ బజార్ ప్రీ రిలీజ్ ఈవెంట్లో ఆకాశ్" మా నాన్న నాకు అన్నీ ఇచ్చాడు .జూబ్లీహిల్స్ లో పెద్ద బంగ్లా ,బైకులు ,కార్లు, వరల్డ్ మ్యాప్ లో ఎక్కడ పాయింట్ చేస్తే అక్కడికి నేను వెళ్లే రేంజ్, అలా అన్ని ఇచ్చాడు.నన్ను చైల్డ్ ఆర్టిస్ట్ గా పరిచయం చేశాడు.నాతో డైరెక్షన్ డిపార్ట్మెంట్లో పని చేయించాడు. నేను హీరోగా ఒక సినిమా ప్రొడ్యూస్ చేసి డైరెక్ట్ చేశాడు.మా నాన్నతోనే సినిమా తీయాలి అనుకుంటే నేను మళ్ళీ అడిగితే నాతో ఎంత పెద్ద సినిమా అయినా తీస్తాడు.కానీ నాకు అదంతా వద్దు.మా నాన్న నాకోసం చాలా చేశాడు.ఇక చాలు.నేను నా స్వయంగా ఎదిగి మా నాన్న నన్ను డైరెక్ట్ చేసే స్థాయికి వచ్చిన తర్వాతే మళ్ళీ వెళ్లి మా నాన్నని నాతో సినిమా చేయమని అడుగుతా.దయచేసి నన్ను ఒక నెపో కిడ్‌లా చూడకండి. బ్యాక్ గ్రౌండ్ ఉంటేమొదటి ఛాన్స్ మాత్రమే దొరుకుతుంది.టాలెంట్ ఉంటేనే సక్సెస్ఫుల్ అవుతాం.మా నాన్న నాకు సపోర్ట్ చేసింది చాలు. దయచేసి మీరు నాకు సపోర్ట్ చేయండి. మీరందరూ అనుకోవచ్చు.మా నాన్న కార్లు బంగాళాలు ఆస్తులు చూసి నేను హీరో అవుదామనుకోలేదు మా నాన్నఒక చేతక్ స్కూటర్ మీద తిరిగేటప్పుడే నేను హీరో అవ్వాలి అని డిసైడ్ అయ్యాను దయచేసి నన్ను ఆశీర్వదించండి" అంటూ చాలా మెచ్యూర్డ్ గా మాట్లాడాడు. HOPE HE GETS THE SUCCESS HE DESERVE.

పూరి - రవితేజ - ముస్తఫా ముస్తఫా

రవితో ఐదు సినిమాలు చేశాను. రవితో 50 సినిమాలు చేయమన్నా చేస్తాను. రవి అంటే నాకు అంత రోకు, మోజు. ఇవి రవితేజ గురించి పూరి మాటలు. తెలుగు సినిమా ఇండస్ట్రీలో చిరంజీవి తర్వాత అంతలా కష్టపడి ఒక స్టార్ గా ఎదిగిన వాళ్ల గురించి చెప్పుకోవాల్సి వస్తే మొట్టమొదటిగా మనం చెప్పుకోవాల్సిన పేరు " రవితేజ". కానీ రవితేజ స్టార్ అవ్వడానికి ఒక ముఖ్య కారణం ఇట్లు శ్రావణి సుబ్రహ్మణ్యం, ఇడియట్, అమ్మానాన్న ఓ తమిళమ్మాయి చిత్రాల ద్వారా పూరి వేసిన ఫౌండేషన్. ఈ విషయాన్ని రవితేజ స్వయంగా ఒక సందర్భంలో చెబుతూ "పూరి నమ్మకమే నన్ను నిలబెట్టింది. నన్ను ఈరోజు ఇంత వాడిని చేసింది."అని అన్నాడు

వాళ్ళిద్దరికీ ఈ రేంజ్ కెమిస్ట్రీ కుదరడానికి కారణం వాళ్ళది హీరో డైరెక్టర్ బంధం కాదు. పూరి దర్శకుడు, రవితేజ హీరో అవ్వకముందే పూరి రవితేజతో నువ్వే నా హీరో అని అంటే అప్పుడు రవితేజ ముందు నువ్వు దర్శకుడు అవ్వు మరి అని అనేవాడట. మీరు ఇన్నాళ్లుగా కలిసి ఉన్నారు కదా ఇన్ని సినిమాలు చేశారు కదా అప్పటికి ఇప్పటికీ ఏం మారింది అని ఒక ఇంటర్వ్యూలో రవితేజని అడగగాపూరి అప్పుడు ఎలా ఉన్నాడోఇప్పుడు కూడా అలాగే ఉన్నాడు. మా మధ్య ఏమీ మారలేదు అప్పుడు బైక్‌ల మీద తిరిగా ఇప్పుడు కార్లలో తిరుగుతున్నాం. అప్పుడు 200 జీన్స్ వేసాం ఇప్పుడు 20,000 జీన్స్ వేస్తున్నాం అంతే తేడా అని రవితేజ అన్నారు.

వీళ్ళిద్దరి కాంబినేషన్లో ఇడియట్, అమ్మ నాన్న ఓ తమిళమ్మాయి, ఇట్లు శ్రావణి సుబ్రహ్మణ్యం, నేనింతే, దేవుడు చేసిన మనుషులు లాంటి సినిమాలు వచ్చాయి. ఇడియట్ సినిమాది ఏ రేంజ్ ఇంపాక్ట్ అంటే వీళ్ళిద్దరి

కాంబోలో సినిమాల లిస్టు రాయబోతుండగా నాకు ముందు వచ్చిన పేరు ఇడియట్. ఇడియట్ వీళ్ళ కాంబినేషన్లో రెండో సినిమా అయినప్పటికీ వీళ్ళ కాంబినేషన్ ని గుర్తు చేసుకోగానే నాకు ఇడియట్ అనే సినిమా ముందు మైండ్‌లోకి రావడం వల్లే ముందు ఇడియట్ ని మెన్షన్ చేశాను. ఆ రేంజ్ మ్యాజిక్ ఇడియట్ ది. రవితేజని స్టార్ని చేసిన సినిమా ఇడియట్.

అమ్మ నాన్న ఓ తమిళమ్మాయి , ఇట్లు శ్రావణి సుబ్రహ్మణ్యం సూపర్ హిట్స్ అవ్వగా నేనింతే ,దేవుడు చేసిన మనుషులు బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టాయి. మీరు చేసిన సినిమాల్లో ఏ సినిమా పోయినందుకు మీరు బాధపడ్డారు అని పూరిని అడగగా నేనింతే అనే సినిమాని నేను చాలా ఇష్టంగా చేశాను. సినిమా వాళ్ళ కష్టాలు, ఇబ్బందులు చూపిస్తూ ఇండస్ట్రీ మీద ప్రేమతో ఆ సినిమా తీశాను దానికి నేను కనెక్ట్ అయ్యాను రవి కనెక్ట్ అయ్యాడు. కానీ ఆడియన్స్ కనెక్ట్ అవ్వలేదు. ఆ సినిమా పోయినప్పుడు బాధేసింది అని అన్నారు పూరి

ఇక దేవుడు చేసిన మనుషులు ఒక దిక్కుమాలిన ఎక్స్పరిమెంటల్ 'తొక్క'లో సినిమా. ఆ సినిమా వల్ల ఏదైనా మంచి ఉంది అంటే నువ్వు ఎప్పటినుంచో ఛాన్స్ ఇద్దామనుకుంటున్న తన ఫ్రెండ్ రఘు కుంచెని ఆ సినిమాలో మ్యూజిక్ డైరెక్టర్ గా పెట్టుకున్నాడు పూరి.ఆ ఆల్బమ్‌లోని సాంగ్స్ కూడా బాగుంటాయి కానీ ఎందుకో తర్వాత రఘు కుంచె ఆ రేంజ్‌లో ఇంపాక్ట్ చూపించలేకపోయాడు.

వీళ్ళిద్దరి కాంబినేషన్లో వచ్చిన ఆఖరి సినిమా దేవుడు చేసిన మనుషులు. 2012లో ఆ సినిమా వచ్చింది. ఇద్దరి కాంబినేషన్ మళ్ళీ తెర మీదికి వచ్చి 11 -12 ఏళ్లు దాటిపోయింది. ఇన్నేళ్లు సినిమా చేయకపోయినా కూడా వాళ్ళ మధ్య ఉన్న ఈక్వేషన్ మారదు వాళ్ళ ఫ్రెండ్షిప్

మారదు. వీళ్ళిద్దరూ ఎప్పుడు కలిసినా కూడా చిన్న పిల్లలలాగా మారిపోయి కింద కూర్చొని, నేల మీద పడుకొని మాట్లాడేసుకుంటూ వాళ్ల లోకంలోకి వాళ్ళు వెళ్ళిపోతారు అని పూరి వైఫ్ లావణ్య ఒక సందర్భంలో చెప్పుకొచ్చారు. వీళ్ళ ముస్తఫా - ముస్తఫా ఫ్రెండ్షిప్ అలాగే కంటిన్యూ అవుతూ మనకి ఇంకో మూడు, నాలుగు మంచి సినిమాలు వస్తాయి ఏమో చూద్దాం.

WHO IS PURI?

WHO IS PURI ?

అసలు పూరి ఎవరు? ఏం చేశాడు? ఎందుకు పూరి అంత స్పెషల్? ఇండస్ట్రీలో వందల సినిమాలు తీసిన దర్శకులు కూడా ఉన్నారు. కానీ పూరికి మాత్రమే మాస్ లో ఎందుకు ఇంత ఫాలోయింగ్?

పూరితో వర్క్ చేసిన ప్రతి హీరో దాన్ని ఒక కిక్ లా ఫీల్ అవుతాడు. ఎన్టీఆర్, కళ్యాణ్ రామ్, రామ్ లాంటి హీరోల థింకింగ్ స్టైల్ మొత్తం మారిపోయింది పూరితో పని చేసిన తర్వాత.

ఇండస్ట్రీకి వచ్చిన కొత్తల్లో పూరి గోస్ట్ రైటింగ్, ఘోస్ట్ డైరెక్షన్ చేసేవాడు.అలా చేసినందుకు వాళ్ళు ఒక 500, 1000 ఇచ్చేవారు. పూరి బొమ్మలు వేయడంలో కూడా దిట్ట. న్యూస్ పేపర్లకి కార్టూన్లు వేసేవాడు. అలా చేసినందుకు ఒక 50-100 రూపాయలు ఇచ్చేవారు. అవతలి వాళ్ళు నీకు తక్కువ డబ్బులు ఇచ్చి నిన్ను వాడుకుంటున్నారు రా అని ఎవరైనా ఫ్రెండ్స్ అంటే, వాళ్లు వాడుకుంటున్నారు అంటే నేను పనికొస్తాననే కదా అర్థం అనేవాడు. కేవలం ఇంటర్ మాత్రమే పాస్ అయిన పూరికి పుస్తక పఠనం, జీవితం చాలా నేర్పాయి. చలం నవలలు అతని చాలా ప్రభావితం చేశాయి. సినిమాల్లో ఏది చేయలేకపోతే , ఎక్కడ వెనక్కి వెళ్లి ఏదో ఒక పని చేసుకోవాల్సి వస్తుందోనని తన చదువుకు సంబంధించిన సర్టిఫికెట్స్ అన్ని తగలబెట్టేసి చావైనా బతుకైనా ఇండస్ట్రీలోనే అని తనకు తాను అల్టిమేటం జారీ చేసుకున్న కరుడుగట్టిన సినిమావాది పూరి జగన్నాథ్.

పూరి ఇంట్లో రెండు బీరువాల నిండ పుస్తకాలు ఉండేవి. నాలుగో తరగతి నుంచి అవి చదవడం మొదలుపెట్టాడు పూరి. అంత చిన్న ఏజ్ నుండి పుస్తకాలు చదవడం వల్లనే నేమో ఫిలాసఫీ బాగా వంట పట్టింది.

అందులో విజయ చిత్ర మ్యాగజిన్ లాంటి సినిమా పుస్తకాలు కూడా ఉండేవి. పూరి తండ్రికి ఒక టూరింగ్ టాకీస్ ఉండేది. దాని పేరే పూరి జగన్నాథ్ టూరింగ్ టాకీస్. ఇవన్నీ కలగలిసి సినిమాల మీద కూడా మక్కువ పెంచుకున్నాడు పూరి. ఏ ఇంట్లోనైనా కొడుకులు సినిమాల్లోకి వెళ్తానంటే తల్లిదండ్రులు ఒప్పుకోరు. కానీ పూరి విషయం వేరు. పూరి రాసిన కొన్ని పిట్ట కథలు చూసి పూరి తండ్రి పూరి చేతిలో ఒక పది వేలు పెట్టి నువ్వు సినిమా ఇండస్ట్రీకి వెళ్ళిపో అన్నాడు. అలా ఇండస్ట్రీకి వచ్చి ఎన్నో కష్టాలు పడ్డ పూరి చివరికి తన సినిమాలు తనే తీసుకునే ప్రొడ్యూసర్ కూడా అయ్యాడు. తన తండ్రికి ఉన్న టూరింగ్ టాకీస్ కి గుర్తుగా, పూరి జగన్నాథ్ టూరింగ్ టాకీస్ అనే బ్యానర్ రిజిస్టర్ చేసి దాని మీద సినిమాలు రూపొందించాడు.

పర్సనాలిటీ డెవలప్మెంట్ క్లాసుల్లో భాగంగా బిజినెస్ మాన్, నేనింతే లాంటి సినిమాలు స్క్రీనింగ్ వేసి మరి స్టూడెంట్స్‌కి చూపించడం, డైరెక్టర్‌కి అలాంటి గౌరవం దక్కడం చాలా అరుదు. రవితేజ లాంటి హీరో పూరి జగన్నాథ్ గురించి మాట్లాడుతూ " జగన్ థాంక్స్ ఫర్ ఎవరీ థింగ్ నీ నమ్మకమే నన్ను ఈ రోజు ఇక్కడ నిలబెట్టింది అని చెప్పాడంటే రవితేజ కెరియర్లో పూరి పెన్నుకు ఎంత ఇంపార్టెన్స్ ఉందో మనకి అర్థమవుతుంది.

పూరి తనని తాను ఒక అడవిలో ఉన్న వాడిలా ఫీల్ అవుతాడు. తన చుట్టూ జంతువులు ఉన్నాయని వాటితో అనుక్షణం తన యుద్ధం చేయాలని అనుకుంటానని అంటాడు. మనం పర్ఫెక్ట్ గా ఉన్నట్టు ప్రూవ్ చేసుకోవాల్సిన అవసరం లేదని, పర్ఫెక్ట్ గా లేనందుకు సిగ్గుపడాల్సిన అవసరం కూడా లేదని చూసి సిగ్గుపడే క్యారెక్టర్ ఎవరు ఇక్కడ లేరని చెబుతాడు. ఏడుపు అనేది ఒక యూనివర్సల్ ఎమోషన్ అని ఆడవాళ్లే ఏడవాలి మగవాళ్ళు

ఏడవకూడదు అనే నాన్సెన్స్ ని తాను పట్టించుకోనని నొప్పి పుట్టే ప్రతి ఒక్కరికి ఏడ్చే హక్కు ఉందని చెబుతాడు.

ఇక్కడ మంచోళ్ళు ఎవరూ లేరని, ఉన్నదల్లా స్వార్థపరులేనని చెప్తూనే టైం దొరికినప్పుడు తనకు తోచిన మంచి తాను చేస్తుంటాడు పూరి. రమ ప్రభా లాంటి సీనియర్ ఆర్టిస్ట్ కి నిలకింత అని డబ్బులు పంపడమే ఆయన మంచితనానికి నిదర్శనం. పూరి ప్రకృతిని ప్రేమిస్తాడు, సముద్రాన్ని ప్రేమిస్తాడు బీచ్ ని ప్రేమిస్తాడు. తన దగ్గర పెరిగే కుక్కల్ని, పక్షుల్ని ప్రేమిస్తాడు. దేవుని శక్తి కంటే మనిషి ప్రార్థనకే బలం ఉందని నమ్ముతాడు. దేవుడిని నమ్మకపోయినా భార్య ఫీల్ అవుతుందని హారతి కి మొక్కుతాడు. ఎవ్వరిని నొప్పింపక,తానొవ్వక అన్నట్టుంటాడు. పూరి ఒక ప్యూర్ సోల్.

పూరి హీరో డిఫరెంట్ గా ఉంటాడు. పూరి హీరోకి ఒక స్టైల్ ఉంటుంది. పూరి డైలాగ్స్ డిఫరెంట్ గా ఉంటాయి ఇదంతా ఒక ఎత్తు. పూరి మనిషిగా ఇంకో ఎత్తు. 70-80 కోట్లు పోగొట్టుకొని కూడా ఛాతి మూడించులు ముందుకు అనుకొని, చేతిలో కరీం బీడీతో తీరిగ్గా నిలబడగలడు పూరి.

విజయేంద్ర ప్రసాద్ లాంటి రైటర్ కూడా మొబైల్ ఫోన్లో వాల్ పేపర్ గా పూరి ఫోటో పెట్టుకుంటాడు. వి.వి వినాయక్ లాంటి దర్శకుడు "దీనమ్మ బతికితే పూరి జగన్ లాగా బతకాలి"అని ఫీల్ అవుతాడు. రజనీకాంత్ లాంటి సూపర్ స్టార్ "నాకు కొడుకు ఉంటే పూరితో లాంచ్ చేయించే వాడిని" అంటాడు. రాజమౌళి లాంటి దిగ్దర్శకుడు "వేగంగా సినిమాలు తీయడం ఎలాగో నేర్పించమని" ఓపెన్ గా ఆడియో ఫంక్షన్ లో అడుగుతాడు. తింగరి నాయాల లా కనిపించే మేధావి రాంగోపాల్ వర్మ కూడా పూరి కంపెనీని తాను బాగా ఎంజాయ్ చేస్తాను అంటాడు.

రమాప్రభ లాంటి సీనియర్ ఆర్టిస్ట్ నాకు ప్రతి నెల పూరి నుండి సీల్డ్ కవర్లో డబ్బులు వస్తాయి అంటూ ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. కోట్లు పోతే ఏడుపు రానోడికి, కుక్కలకు అన్నం పెట్టలేని పరిస్థితి వస్తే మాత్రం ఏడుపు వచ్చేసింది. పూరి పడి లేచిన అల కాదు, సముద్రం! అందులో అలలు, వలలు పిచ్చ కామన్. లైగర్ లాంటి చెత్త సినిమా తర్వాత కూడా పూరి గురించి నేను ఇంత గొప్పగా రాయగలుగుతున్నానంటే అది నాకు పూరి మీదున్న ప్రేమ, కాన్ఫిడెన్స్ కాదు. పూరిలో ఉన్న కాలిబర్. పూరి లేస్తాడు. నిలబడతాడు. పూరి బాగుండాలి. బాగుంటాడు. బాగోకపోతే ఒప్పుకోను!

పూరి ది పవర్ హౌస్

విజయ్ రాజ్ కుమార్

అసలు మాట

తెలుగు సినీ ఇండస్ట్రీ మనకి కొన్ని వందల మంది దర్శకులను ఇచ్చింది. అప్పుడెప్పుడో వచ్చిన మాయాబజార్ కె.వి రెడ్డి గారి నుంచి మొన్న వచ్చిన సందీప్ రెడ్డి వంగ వరకు చాలా మంది ఇండస్ట్రీ మీద తమ మార్క్ చూపించారు. ఇండస్ట్రీలో ఎంతో మంది దర్శకులు ఉన్నా కూడా పూరి మార్క్ వేరు.తెలుగు హీరోకి పూరి ఇచ్చిన టచ్ వేరు. కొన్ని రాయాలన్నా పూరి నే. తీయాలన్నా పూరి నే. ఇండస్ట్రీ కి దొరికిన "ఐటమ్" కూడా పూరి నే!

There's no easy mantra to cinema
PURIJAGANNADH
Puri Jagannadh is one of Tollywood's most successful directors

PURI -THE POWER HOUSE
VIJAY RAJ KUMAR
A JHANSI PUBLICATION
ARTS | ₹220/-
JHANSI PUBLISHERS